RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :212 శనివారం , నవంబర్ 22, 2025, పేజీలు -20 వెల :5/-

## బేగంపేటకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీముర్ము..

### స్వాగతం పలికిన సీఎం రేవంత్‌రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.

## స్పోర్ట్స్ విజేతలతకు సిఎం రేవంత్ అభినందనలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ -మిగతా2లో

## నేడు ఓయూలో జాబ్‌మేళా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 న శనివారం ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ -2లో

## తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

**స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ పలు జల్లాలకు కొత్త ఎస్పీల నియామకం**




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది. పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. మిగతా2లో

## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

**ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు**
**జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును -2లో



## రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

**-నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమికి రెక్కలు**
**-భూములపై వాలిపోతున్న రేవంత్ ముఠా**
**-నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదు**
**-మీడియ సమావేశంలో కెటిఆర్ విమర్శలు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు.తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిందని ఆరోపించారు.బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల -మిగతా2లో

## అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

**-గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం**
**-ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట**
**-గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటయింపులు**
**-ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు**
**-కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో -మిగతా2లో

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి కేసు

### డ్రైవర్‌కు ఫోన్ చేసిన పరామర్శించిన పొన్నం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జిల్లాలో కారుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పెద్దాయనను కాలితో తన్నుతూ దాడి చేసిన కారు డ్రైవర్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ దాడిపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దాడికి గురైన ఆర్టీసీ డ్రైవర్ బాలరాజుతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా బాలరాజు కంటతడి పెట్టుకున్నారు. మంత్రితో ఫోన్లో మాట్లాడుతూనే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. -2లో

## దుబాయ్‌లో ఎయిర్ షోలో ప్రమాదం

**ప్రదర్శన సమయంలో కుప్పకూలిన తేజస్**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా.. విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా -మిగతా2లో

## గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

### అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి
### సుప్రీం తీర్పుపై తమిళనాడు సిఎం స్టాలన్ వ్యాఖ్య



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి,గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం.. ఏప్రిల్ 8 నాటి తీర్పును (తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్) ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే2లో

## స్పోర్ట్స్ విజేతలతకు సిఎం రేవంత్ అభినందనలు

**-మొదటి పేజీ తరువాయి:** ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది. నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.. దేశవ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో 22 రాష్ట్రాలలోని 499 సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు - 15, జట్టు ఈవెంట్లు 07, తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో 23 పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను తెలంగాణ విద్యార్థులు ప్రదర్శించారు.మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను తెలంగాణ కైవసం చేసుకున్నది

## నేడు ఓయూలో జాబ్‌మేళా

**-మొదటి పేజీ తరువాయి:** ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మిత్రా ఏరిన ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని ,(టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్ )25 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.15,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ టెక్నీషియన్ / సర్వీస్ అడ్వైజర్స్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు 7799884996, 7799464344 నంబర్లను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా నవంబర్ 22 ,2025 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

**-మొదటి పేజీ తరువాయి:** విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

## గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

**-మొదటి పేజీ తరువాయి:** బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్‌చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జె.బి.పార్డీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది. ఆ తీర్పు రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల్లో జోక్యం చేసుకున్నట్లుగా ఉండటంతో మే 13న ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము 14 ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. ఈ నేపథ్యంలోనే సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం కీలక తీర్పు వెలువరించింది. బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. అయితే తమ వద్దకు వచ్చిన బిల్లులను గవర్నర్లు అకారణంగా, నిరవధికంగా నిలిపివేయడం తగదని, సహేతుక సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అందుకు రాజ్యాంగ సవరణ అవసరమని ఇప్పుడు సిఎం స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి కేసు

**-మొదటి పేజీ తరువాయి:** ఈ సందర్భంగా బాలరాజు కంటతడి పెట్టుకున్నారు. మంత్రితో ఫోన్లో మాట్లాడుతూనే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.'ఇన్నేళ్లుగా ఎలాంటి రీమార్క్ లేకుండా పని చేశా. బెస్ట్ డ్రైవర్‌గా అవార్డు కూడా అందుకున్నా సార్. నా తప్పు లేకున్నా నన్ను కొట్టాడు. తాగి వచ్చి తలపై కొట్టాడు... కాళ్లతో తన్నాడు' అంటూ బాలరాజు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో ఆయనను ఫోన్లోనే ఓదార్చారు మంత్రి. ధైర్యంగా ఉండాలని.. దాడి చేసిన వ్యక్తిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డ్రైవర్‌కు మంత్రి పొన్నం భరోసా ఇచ్చారు. మరోవైపు ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలోని చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన శ్రీకాంత్ బుధవారం నాడు ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. అతడి ముందు ఆర్టీసీ బస్సు వెళ్తోంది. అయితే తన కారుకు సైడ్ ఇవ్వలేదన్న కోపంతో బస్సును చేజ్ చేసి ఆపి మరీ బస్సులోకి వచ్చి డ్రైవర్ బాలరాజుపై విరుచుకుపడ్డారు. డ్రైవర్‌పై ఇష్టం వచ్చినట్లు దాడి చేశాడు. కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. పక్కనే ఉన్న ప్రయాణికులు కారు డ్రైవర్‌ను ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ పట్టించుకోలేదు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడి దృశ్యాలను బస్సులోని కొందరు వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో వైరల్‌గా మారింది.

## దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

**-మొదటి పేజీ తరువాయి:** కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్ లిమిటెడ్ తయారు చేసింది.

# స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ

**-మొదటి పేజీ తరువాయి:** దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామందిని బదిలీ చేసింది. ఈ క్రమంలో మొత్తం 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితులయ్యారు. ఇక నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా బదిలి అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

**-మొదటి పేజీ తరువాయి:** బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములిచ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పు చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# అబద్ధాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

**-మొదటి పేజీ తరువాయి:** 'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా అబద్దాల ప్రచారం మానుకోవాలన్నారు. గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలు జరగడం లేదన్నారు. స్వలాభం అన్నదానికి వారు హయాంలో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు.

# రాయపూర్‌లో మూడ్రోజుల పాటు డిజిపిల సమావేశం

**హాజరవుతున్న ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఈ నెల 28 నుంచి 30 వరకు అన్ని రాష్ట్రాల డీజీపీల సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, సీనియర్ అధికారులు పాల్గొంటారు. ఈ వార్షిక సమావేశంలో ప్రధానంగా ఆపరేషన్ కగార్ పురోగతి, ఉగ్రవాద దాడుల నిరోధక వ్యూహాలు ప్రధాన అజెండాగా ఉండనున్నాయని తెలిసింది. మావోయిస్టుల లొంగుబాట్లు, వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని, కేంద్ర హోంమంత్రి హాజరవుతుండటంతో సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రత్యేక కమాండోలు, సీఆర్‌పీఎఫ్, ఎన్ఐఏ, ఐబీ బృందాలు రాయ్‌పూర్ చేరుకుని వ్యూహాత్మక భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నాయి. ఈ సమావేశానికి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్ సుమతి తదితరులు హాజరుకానున్నారు. శాటిలైట్ నిఘా, డ్రోన్ పెట్రోలింగ్, గ్రౌండ్ ఆపరేషన్స్ ను మరింత సమర్థవంతంగా మార్చడంపై కీలక నిర్ణయాలు తీసుకుంటారని అధికారవర్గాలు చెప్తున్నాయి. ఇటీవలి వరుస ఎన్‌కౌంటర్లు, హిడ్మా తదితరుల హతం తరవాత దీనికి ప్రత్యేకత ఏర్పడింది.

# ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

**23న భారత్ బంద్‌కు పిలుపు**

**అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదల**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేసింది. పోలీసుల క్రూర హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది.నవంబర్ 18వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి.. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. 2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించింది. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రాబల్యం అధికంగా ఉంది. భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. వరుస ఎన్‌కౌంటర్లతో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. ఇంకొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లింది. దేశంలో ఆ పార్టీ దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

## ఇంట్లోనే గంజాయి మొక్కల పెంపు

**-పోలీసులకు దొరికిన యువకుడు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

బహిరంగ ప్రదేశాల్లో నిషేధిత గంజాయి పండిస్తే పోలీసులకు దొరికిపోతామన్న భయంతో ఓ యువకుడు ఏకంగా ఇంట్లోనే గంజాయి సాగును మొదలు పెట్టాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఎట్టకేలకు పోలీసులకు దొరికి పోయాడు. పోలీసులు దాడి జరిపి ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని అచ్చంపేట మండలం పల్కపల్లి గ్రామంలో నాగనులు మధు అనే యువకుడు గంజాయికి బానిసగా మారి ఇంట్లోనే గంజాయి మొక్కలు పెంచుతున్నాడు. గంజాయి సాగు, అక్రమ రవాణాపై , విక్రయాలపై పోలీసులు గట్టి నిఘా వేయడంతో పాటు తనిఖీలు, దాడులు చేస్తూ గంజాయిని పట్టుకుంటున్నారు.ఈ క్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు గ్రామంలోని మధు ఇంటిపై దాడి జరిపి గంజాయి మొక్కను గుర్తించి యువకుడిని అదుపులోకి తీసుకున్న స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కవ్వాల్ అభయారణ్యం ఒడిలో ఇసుక మాఫియా సామ్రాజ్యం: తెరిచిన కళ్లతో చూస్తున్న అధికార యంత్రాంగం

**- కవ్వాల్ టైగర్ జోన్‌లో నిరాటంకంగా అక్రమ ఇసుక రవాణా అధికారుల మౌనం వెనుక మర్మమేంటి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 21:

మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని అరుదైన అటవీ సంపదకు, వన్యప్రాణులకు ఆలవాలమైన కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో అక్రమ ఇసుక మాఫియా నిస్సిగ్గుగా రాజ్యమేలుతోంది. అధికారుల కళ్లు గప్పి కాదు, ఏకంగా వారి తెరిచిన కళ్లెదుటే రోజుకు 20 నుంచి 50 ట్రాక్టర్లలో ఇసుక దర్జాగా తరలిపోతున్నా, స్థానిక అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వకంగా అనుసరిస్తున్న 'మౌనం' తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అభయారణ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ నిబంధనలను గాలికొదిలి, ఈ అక్రమ దందాకు అధికారిక అండదండలు ఉన్నాయనే వాదనకు బలం చేకూరుస్తోంది. 'ఇందిరమ్మ ఇళ్లు' సాకు వెనుక లక్షల దందా సాధారణంగా, కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో అటవీ సంపద, పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. కానీ, జన్నారం మండలంలోని నదీ పరీవాహక ప్రాంతాల నుంచి ఇసుక తవ్వకాలు, రవాణా నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఈ దందాపై నిఘా ఉంచాల్సిన అటవీ శాఖ, రెవెన్యూ, పోలీస్, ఎంపీడీవో అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లను ప్రశ్నించగా, వారు "మాకు ఎమ్మార్వో, ఫారెస్ట్ అధికారులు, ఎస్.ఐ. అనుమతి ఉంది" అంటూ చెప్పే సమాధానాలు, ఈ మాఫియాకు స్థానిక అధికారిక బలం ఉందనే అనుమానాలకు తావిస్తున్నాయి. కేవలం 'ఇందిరమ్మ ఇళ్లు' అనే సాకు వెనుక, లక్షలాది రూపాయల వాణిజ్య దందా నడుస్తోందని స్థానికులు తేల్చి చెబుతున్నారు. నంబర్ లేని ట్రాక్టర్లు: రోడ్డు భద్రతకు పెనుముప్పు ఈ అక్రమ రవాణాలో పాల్గొంటున్న అనేక ట్రాక్టర్లకు రిజిస్ట్రేషన్ నంబర్లు (నంబర్ ప్లేట్లు) లేకపోవడం మరింత తీవ్రమైన విషయం. చట్ట ప్రకారం రోడ్లపై తిరగడానికి అనర్హమైన ఈ వాహనాలను అధికారులు ఎందుకు అనుమతిస్తున్నారు. ప్రాణాలకు ముప్పు: లాభాపేక్షతో



ఇసుక నింపుకున్న ఈ ట్రాక్టర్లు, పట్టుబడతామనే భయంతో మితిమీరిన వేగంతో దూసుకు పోతున్నాయి. దీంతో రోడ్డు ప్రమాదాలకు, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నా అధికారులు ఉదాసీనంగా ఉన్నారు. గుర్తింపు శూన్యం: ఒకవేళ నంబర్ లేని ఈ ట్రాక్టర్లు ప్రమాదం సృష్టించి, ఎవరినైనా ఢీకొని పారిపోతే, ఆ వాహనాన్ని, యజమానిని గుర్తించేదెలా రోడ్డు భద్రతకు తీవ్ర ముప్పు కలిగిస్తున్న ఈ వ్యవహారంపై అధికారులు ఉదాసీనంగా ఉండటం దారుణం. ప్రజల ప్రశ్న: "మాఫియా నుంచి లంచాలు తీసుకుని, ఈ అక్రమార్కులకు అధికారులు లైసెన్స్ ఇచ్చారా?" అని జన్నారం ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. ఆధారాలు ఉన్నా.. చర్యలు శూన్యం: 'పొలిటికల్ ఫోర్స్' అనుమానం ఈ అక్రమ రవాణాకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, లాటిట్యూడ్ వివరాలు, వాహనాల వివరాలు (కొన్నింటికి నంబర్లు లేకున్నా) ప్రతి ఒక్క అధికారికి పంపినట్లు సమాచారం. ఇంత పక్కా ఆధారాలు సమర్పించినా, కనీసం ఒక్క ట్రాక్టర్‌ను కూడా సీజ్ చేయకపోవడం, ఒక్క అధికారిపైనా విచారణ మొదలు పెట్టకపోవడం వెనుక 'అదృశ్యశక్తి' ఏదో పని చేస్తుందనే అనుమానాలు బలపడుతున్నాయి. స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆరోపణల ప్రకారం, ఈ దందాలో పోలీసుల పాత్ర కూడా అనుమానాస్పదంగా ఉంది. వారికి 'పర్సంటేజ్' (మామూళ్లు) ఇచ్చేవారిని వదిలేసి, డబ్బులు ఇవ్వనివారిపై మాత్రమే ఫైన్లు వేసి, కేసులు పెడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**అధికారుల పరస్పర నిందలు:**

ఎమ్మార్వో : ఫారెస్ట్ పరిధిలో ఉన్నది, వారే చర్యలు



తీసుకోవాలి. ఫారెస్ట్ అధికారులు: ఎమ్మార్వో వారే చర్యలు తీసుకోవాలి. ఇలా బాధ్యతను ఒకరిపైకి మరొకరు నెడుతూ, కళ్ల ముందు జరుగుతున్న పర్యావరణ వినాశనానికి, ప్రభుత్వ ఆదాయ నష్టానికి స్థానిక అధికారులు బాధ్యత వహించడం లేదని స్పష్టమవుతోంది. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ "ఆధారాలు ఉంటే ప్రభుత్వ పరంగా ఎవరు కూడా తప్పించుకోరు" అని చెప్పినా, ఇన్ని ఆధారాలు సమర్పించినా చర్యలు లేకపోవడం స్థానిక ప్రజల ఆగ్రహానికి కారణమైంది. తక్షణమే ప్రత్యేక కార్యాచరణ అవసరం: ప్రజల డిమాండ్ జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, కేవలం మౌఖిక ఆదేశాలు కాకుండా, కింది చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, పర్యావరణ పరిరక్షకులు డిమాండ్ చేస్తున్నారు: కఠిన చర్యలు: నంబర్ ప్లేట్లు లేని, అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ప్రతి వాహనంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాధ్యుల పై విచారణ: ఈ అక్రమ దందా వెనుక అండగా నిలుస్తున్న స్థానిక ఎమ్మార్వో, ఫారెస్ట్ అధికారులు, ఎస్.ఐ. లపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, అవసరమైతే వారిపై చర్యలు తీసుకోవాలి. కౌన్సిలింగ్ / సీజ్: నంబర్ లేని వాహనాలను రోడ్లపై తిరగకుండా కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, వెంటనే వాటిని సీజ్ చేయాలి. అభయారణ్య సంపదను, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్న ఈ దందాకు అడ్డుకట్ట వేయడంలో స్థానిక అధికారులు విఫలమైతే, వారిపైనే చర్యలు తీసుకోవాలని జన్నారం ప్రజలు, పర్యావరణ పరిరక్షకులు డిమాండ్ చేస్తున్నారు.

# డిజిటల్ వలలో సమాజం తస్మాత్ జాగ్రత్త

**- కనిపించని నేరగాళ్లు ఇప్పుడు స్క్రీన్‌ల వెనుక నుంచే మన జీవితాల్లోకి చొరబడి మోసాలు..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 21,(తెలంగాణ పత్రిక)

సైబరాబాద్ డిజిటల్ ప్రపంచం మన జీవితాలను సుగమం చేసింది. అరచేతి వేళ్లలో ప్రపంచాన్ని మన ముందుకు తెచ్చింది. నిజమే, నాణ్యానికి మరోవైపు మానవాళి మునుపెన్నడు చూడని కొత్త సవాళ్లను చూస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్, డీప్‌ఫేక్ వీడియోలు, రొమాన్స్ స్కామ్‌లు, పిల్లలపై ప్రభావం చూపే గేమ్‌లు, వీడియోలు, ఇలా ఇవన్నీ కుటుంబాలపై ప్రభావం చూపుతున్నాయి. మరీ ముఖ్యంగా యువత, చిన్నారులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. కనిపించని నేరగాళ్లు ఇప్పుడు స్క్రీన్‌ల వెనుక నుంచే మన జీవితాల్లోకి చొరబడి మోసాలు, నయ, నయా వంచన, అలజడి సృష్టిస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల చాలామంది అప్పుల్లోకి కూరుకుపోతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. తద్వారా కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది. దేశ సమగ్రతకే ముప్పువాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. చిన్న మొత్తాలతో సరదాగా మొదలైన బెట్టింగ్ వ్యసనం. చాప కింద నీరులా మెల్లగా వేల్లూరుకొని మొత్తంగా బెట్టింగ్ లలో డబ్బులు పోగొట్టుకుని పరిస్థితి వస్తుంది. బెట్టింగ్ అనేది ఏ రూపంలో ఉన్న అది ఒక వ్యసనం. డబ్బు సంపాదించే సాధనం కాదని గుర్తుంచుకోవాలి. రాత్రిళ్లు ఫోన్లకు అతుక్కుపోయి నిద్ర ను కోల్పోవడం, తద్వారా ఆరోగ్యం దెబ్బతినడం, చదువులో ఏకాగ్రత లోపించడం, పని లో ఉత్పాదకత తగ్గడం పరిపాటిగా మారింది. మరోవైపు డీప్‌ఫేక్ వీడియోలు మనుషుల వ్యక్తిగత గౌరవాన్ని, జీవించే హక్కును ధ్వంసం చేసే స్థాయికి చేరింది. ఒక ఫోటో, లేదా ఒక వీడియో ఉపయోగించి నకిలీ వీడియోలు తయారు చేసి బ్లాక్‌మెయిల్ చేసే ఘటనలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా మహిళలు, యువత ఈ సమస్యతో తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. సోషల్ మీడియాలో హాయ్.హాలో. స్నేహాలతో మొదలై.. రొమాంటిక్ మోసాలతో ముగుస్తున్నాయి. మొదట స్నేహం,ఆపై విశ్వాసం,చివరికి మార్ఫింగ్ ఫోటోలు, వీడియోలతో బెదిరింపులకు దారితీస్తోంది. మీ ఐడెంటిటీ ఫలానా నేరంలో వాడబడింది అంటూ భయపెట్టి డబ్బులు దోచే మోసపూరిత కాల్స్



రోజురోజుకూ పెరుగుతుండడం ఆందోళన కలిగించే విషయం. మోసగాళ్లు పన్నిన వలలో చిక్కుకున్న ప్రజలు భయంతో డబ్బులు పంపించి నష్టపోతున్నారు. ఉద్యోగాల పేరుతో, విదేశాలలో ఉన్నత అవకాశాల పేరుతో నకిలీ ప్రకటనలు చూపించి డబ్బులు వసూలు చేసే వారు లేకపోలేదు. చదువు పూర్తిచేసిన వారే వారికి ఎక్కువగా లక్ష్యంగా మారుతున్నారు. గుర్తుంచుకోండి మీ ఆశ నే వారి పెట్టుబడి. చేప ఎరకు ఆశపడి గాలానికి చిక్కినట్లు.. మీరు ఆశతో మోసగాళ్ల వలకు చిక్కుతున్నారో. ఒక్కసారి వివేకంతో ఆలోచించండి. తస్మాత్ జాగ్రత్త పిల్లలకు ప్రమాదకర ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు బ్లూ వేల్ ఛాలెంజ్, పెద్ద సమస్య. స్వయం హాని, అదృశ్యం, ప్రమాదకర స్టంట్లకు పిల్లలను ప్రేరేపించే ఈ ఛాలెంజ్‌లు తల్లిదండ్రుల్లో ఆందోళన పెంచుతున్నాయి. కొన్ని సామాజిక మాధ్యమాల్లో సీక్రెట్ టాస్క్, డేర్ రౌండ్, లాస్ట్ లెవెల్ ఛాలెంజ్' వంటి పేర్లతో లింకులు షేర్ అవుతున్నాయి మొదట సాదాసీదా పనులు ఇవ్వడం, తర్వాత మెల్లగా ప్రమాదకర చర్యల వైపు పిల్లలను నెట్టడం ఈ మోడల్‌లో ప్రధాన లక్షణం. సైకాలజిస్టులు చెబుతున్నట్టు. ఒంటరితనం, స్నేహం కోసం తపన, గేమింగ్‌పై ఆసక్తి ఉన్న పిల్లలు ఈ వలలో పడే అవకాశం ఎక్కువ. కొందరికి ఇది గేమ్‌లా అనిపించినా, చివర్లో తీవ్రమైన మానసిక ఒత్తిడికి, స్వయం హాని ఆలోచనలకు దారి తీస్తున్నాయి. యువతలో కనిపిస్తున్న కొత్త ఆన్‌లైన్ వ్యసనాలు వారి ఆరోగ్యాన్ని, భవిష్యత్తుకూ ప్రశ్నార్థకం చేస్తున్నాయి. సోషల్ మీడియాలో స్టంట్లు, రీల్స్ కోసం రిస్క్ తీసుకోవడం వారి ప్రాణాలకే ముప్పు తెస్తోంది. తద్వారా వారి తల్లిదండ్రులకు శోకాన్ని మిగులు

చుతున్నారు. డెలివరీ సర్వీసెస్, సేవలను వాడి అక్రమ వస్తువులు పంపించే నేరాలు ఇటీవల వెలుగు చూస్తున్నాయి. ఇంటివద్దకే వచ్చే ప్యాకేజీలను నేరగాళు కొత్త మార్గంగా ఉపయోగిస్తున్నారు. సెక్స్టార్షన్ కేసులు అతి వేగంగా పెరుగుతున్నాయి. ఫోటోలు తీసి బెదిరించడం వల్ల చాలా మంది భయంతో బయటకు చెప్పుకోలేక తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. పెట్టుబడి మోసాలు, నకిలీ లింకులు, నమ్మదగినట్లుగా కనిపించే గ్రూపులు ఇవన్నీ ఆర్థికంగా, మానసికంగా ప్రజలను కుంగదీస్తున్నాయి. అలాగే లోన్ యాప్‌లు, మైక్రో ఫైనాన్స్ జోలికి వెళ్లకపోవడం ఉత్తమం. యువత అత్యవసర నిమిత్తం తీసుకున్న మొత్తాలకు వడ్డీ మీద వడ్డీ, చక్రవడ్డీ వేసి యువత నడ్డి విరుస్తున్నారు. నకిలీ గుర్తింపు అప్డేట్ కేంద్రాల ద్వారా వ్యక్తుల బయోమెట్రిక్ డేటాను దోచుకునే ఘటనలు పెరుగుతున్నాయి. ఈ డేటాను నేరస్తులు ఉపయోగించుకునే వీలుంది. గేమింగ్ వేదికల్లో బహుమతుల పేరుతో చిన్నారుల సమాచారాన్ని తస్కరించడం జరుగుతోంది. ఈ సమస్యలన్నీ డిజిటల్ ప్రపంచం తెచ్చిన కొత్త సవాళ్లు. వీటిని నివారించడానికి అప్రమత్తత, అవగాహన, జాగ్రత్త అనేవే నిజమైన రక్షణ. గుర్తుంచుకోండి. టెక్నాలజీ/ సాంకేతికత రెండు వైపులా పదునైన ఆయుధం. దాన్ని మీరు ఎలా వినియోగించుకుంటారో అది మీ విజ్ఞత.

**పోలీసుల సూచనలు..**

అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, కాల్స్‌ను ఓపెన్ చేయకపోవడం ఉత్తమం, అనుమానం కలిగితే బ్లాక్ చేయాలి.. ఆన్‌లైన్ బెట్టింగ్, ప్రమాదకర గేమ్‌ల జోలికి వెళ్లకూడదు.. తల్లిదండ్రులు, పిల్లల మొబైల్ వినియోగాన్ని పర్యవేక్షిస్తూ ఖచ్చితమైన సమయ, పరిమితులు విధించాలి.. తెలియని వ్యక్తులతో సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దు.. ఫోటోలు, వీడియోలు పబ్లిక్ ప్లాట్‌ఫారాలలో ఉంచకుండా జాగ్రత్తపడాలి.. ద్యోగ ప్రయత్నాలు, పెట్టుబడులు ధృవీకరించిన వనరుల ద్వారా మాత్రమే చేయాలి.. మీకు తెలిసిన వారు ఆన్లైన్ లో డబ్బులు అడిగినప్పుడు.. డబ్బులు పంపించే ముందు వారితో మాట్లాడి ధ్రువీకరించుకోవాలి.. అనుమానాస్పద ప్యాకేజీలను స్వీకరించకూడదు.. ఎవరైనా ఆన్లైన్లో మోసం చేస్తే, బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులను సంప్రదించాలి..

## గ్రామ గ్రామాన ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన మండల అధ్యక్షుడు శ్రీనివాస్



హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.21

ముదిరాజులే మత్స్యకారులు మత్స్యకారులే ముదిరాజులు అనే నినాదంతో 21 నవంబర్ 2014 న ముదిరాజ్ మహాసభ ఆవిర్భవించింది రేపు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11 వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా గ్రామ గ్రామాల్లో ముదిరాజ్ జెండా ఎగురవేయాలని ఈరోజు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి చొప్పరి శ్రీనివాస్ ముదిరాజు గారు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పెంద్యాల ఐలయ్యగారు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అధ్యక్షులు పొన్నం మల్లయ్య, అక్కన్నపేట సొసైటీ, మండల అధ్యక్షులు గంగాధర్ రాజయ్య, కాశబోయిన యాదగిరి పొట్లపల్లి అధ్యక్షులు బోడ శంకర్, హుస్నాబాద్ కార్యదర్శి రాగుల శీను, కూరగాయల రవి,రాగుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు. పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## మూగల రఘునందన్ రెడ్డి పరామర్శించిన గవ్వ వంశీధర్ రెడ్డి.



హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.21

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రెడ్డి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూగల రఘునందన్ రెడ్డి వారి తండ్రి మూగల ప్రతాప్ రెడ్డి గారు గత మూడు రోజుల క్రితం మరణించగా హైదరాబాద్‌లోని చందానగర్‌లో వారి నివాసంలో రెడ్డి జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి గారు పరామర్శించి, వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళు లర్పించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు, వారితో ఉన్న అనుబంధాన్ని నెమరవేసుకున్నారు. వారితోపాటు రెడ్డి జెఏసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంధి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వట్టిపల్లి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## హనుమకొండలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం

**- జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు.**



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 21

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై సరస్వతి విగ్రహానికి పూలమాల అర్పించారు. అనంతరం సభలో మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, టెక్నాలజీ ఎంత ముఖ్యమో పుస్తకాలూ అంతే ముఖ్యమని చెప్పారు. యువత, విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని, తల్లిదండ్రులు మరియు గురువుల పట్ల గౌరవం, అంకితభావం ఉండాలని సూచించారు. తాను ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. ప్రస్తుత చైర్మన్ అజీజ్ ఖాన్ గ్రంథపాఠకుల కోసం చేస్తున్న అభివృద్ధి చర్యలను అభినందించారు. నిరుద్యోగులు, విద్యార్థుల కోసం అవసరమైన వనరులు గ్రంథాలయంలో అందుబాటులోకి రావడానికి తన వంతు సహాయం కొనసాగిస్తానని తెలిపారు. గత వారం రోజులుగా జరిగిన పోటీల్లో విజయం సాధించిన పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు మరియు గ్రంథ పాఠకులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,కార్యదర్శి కే. శశిజా దేవి, కార్పొరేటర్లు తోట వెంకన్న, నెక్కొండ కవిత కిషన్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బి. విక్రమ్, కాంగ్రెస్ నాయకులు బిన్ని లక్ష్మణ్, కందుల సృజన్ కాంత్, RTO సభ్యుడు పలగొండ సతీష్, లైబ్రేరియన్ మలుసూరు పురుషోత్తం రాజు, సిబ్బంది, పాఠకులు, వివిధ కళాశాల లు మరియు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

సంగారెడ్డి నవంబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు / కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతా వరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని,ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ , జెడ్పీ సి ఈ ఓ జానకి రెడ్డి, డిపిఓ సాయిబాబా , ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై హరీష్ వర్ధంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక:(నవంబర్, 21)

ఎస్సై రుద్రారపు హరీష్ మొదటి వర్ధంతి కార్యక్రమం వారి స్వగృహం భూపాలపల్లి నియోజకవర్గం గోరి కొత్తపల్లి మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు హాజరై, హరీష్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళు లర్పించారు. ఎస్సై హరీష్ తన విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ మరియు బాధ్యతాయుతమైన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివి అని అన్నారు. ఎస్సై హరీష్ లాంటి నిజాయితీ కలిగిన పోలీస్ అధికారిని కోల్పోవడం వారి కుటుంబానికి, బంధుమిత్రులకు, ఈ గ్రామానికి, మండలానికి, జిల్లాకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నూలే నారాయణ**



వాంకిడి, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం సోనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గణేశ్‌పూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నూలే నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం మూడు విడతల్లో నిధులు జమ చేస్తుందని, అందుబాటులోకి వచ్చిన నిధులను సమర్థంగా వినియోగించి పనులు వేగవంతం చేయాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధిలో గృహనిర్మాణాల ప్రాధాన్యత ఎంతో ఉందని నారాయణ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. పనుల నాణ్యతను కాపాడుతూ వేగంగా పూర్తి చేస్తే ప్రభుత్వం నుంచి మరిన్ని ప్రయోజనాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మాజీ ఉప సర్పంచ్ పెంటు, యూత్ నాయకుడు శ్రీనివాస్, ఇతర కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు-పరిష్కారానికి పిలుపు

**- వై శాఖపూర్ మత్స్య సహకార సంఘం సభ్యులు**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 21:



పెబ్బేరు మండల పరిధిలోని వై శాఖాపూర్ గ్రామం: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా, సాంప్రదాయ వృత్తిగా మత్స్యకార పనిని చేపట్టి, సముద్రాలు, నదులు, జలాశయాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ముదిరాజ్ సమాజం గుర్తింపు, గౌరవం మరియు న్యాయమైన అవకాశాల కోసం సాగిస్తున్న పోరాటం మరింత బలపడాలి. సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ రంగాల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న ముదిరాజ్ కమ్యూనిటీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ఈ దినోత్సవ సందర్భంలో ముఖ్యమైంది. బీసీ రిజర్వేషన్‌ల వర్గీకరణ సమస్య ముదిరాజ్ కమ్యూనిటీని బీసీ -డి వర్గం నుండి బీసీ -ఎ కి మార్చాలని ఎన్నేళ్లుగా పోరాటం కొనసాగుతున్న విషయం తెలిసిందే. పెద్ద కమ్యూనిటీలతో పోటీ పడాల్సి రావడం వల్ల విద్య, ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదు. వర్గీకరణ మార్పుకు అనేక ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినప్పటికీ, న్యాయపరమైన వివాదాల కారణంగా అవి అమలులోకి రాలేదు. దీని వల్ల సమాజ అభివృద్ధి తీవ్రంగా నష్టపోతోంది.

**- సాంప్రదాయ వృత్తి హక్కుల వివాదం**

మత్స్యకారులుగా గుర్తింపు, ఫిషరీస్ కోఆపరేటివ్ సంఘాల్లో సభ్యత్వం, జలాశయాలపై హక్కులు ు ఇవన్నీ ఇంకా పూర్తిగా కల్పించబడకపోవడం బాధాకరం. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, ఆర్థిక సబ్సిడీలు, రిజర్వేషన్ ప్రయోజనాలు సక్రమంగా అందకపోవడంతో సమాజం ఆర్థికంగా మరింత వెనుకబడుతోంది.

**- రాజకీయ ప్రాతినిధ్యం లోపం**

జనాభా పరంగా పెద్దదిగా ఉన్నప్పటికీ, ముదిరాజ్ కమ్యూనిటీకి శాసనసభలు, పార్లమెంట్‌లో తగిన రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడం మరో కీలక సమస్య. ప్రజాప్రతినిధుల లేకపోవడం వల్ల ప్రభుత్వాల్లో నిర్ణయాధికారాల్లో భాగస్వామ్యం తగ్గి, సమాజ అవసరాలు పక్కనబడుతున్నాయి.

**- సంఘాల ఐక్యత లోపం - అభివృద్ధికి అడ్డంకి**

రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అనేక సంఘాలు వేర్వేరుగా పనిచేయడం వల్ల ఒకే ధ్వని వినిపించకుండా పోతుంది. ఐక్యత లేకపోవడం నిర్ణయాధికారులను ప్రభావితం చేయడంలో పెద్ద ఆటంకం. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో యువత ఉన్నత విద్యను పొందే అవకాశాలు తగ్గి, భవిష్యత్తు అభివృద్ధి మందగిస్తోంది. ముదిరాజ్ **సమాజ అభ్యున్నతి కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి**

బీసీ - ఎ తరగతిలో చేర్పు తక్షణమే అమలు చేయాలి ముదిరాజ్ వర్గానికి మత్స్యకారులుగా చట్టబద్ధ గుర్తింపు ఇవ్వాలి. ఫిషరీస్ కో - ఆపరేటివ్ సొసైటీస్ లో న్యాయమైన వాటా కల్పించాలి రాజకీయ ప్రాతినిధ్యం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి రాష్ట్రవ్యాప్తంగా ఏకైక ముదిరాజ్ మహాసభను ఏర్పాటు చేయాలి ముదిరాజ్ సమాజ ఆత్మగౌరవం, హక్కులు, అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వాలు సాంప్రదాయ వృత్తులను కాపాడడం మాత్రమే కాదు, భవిష్యత్ తరాలకు అవకాశాల మార్గాన్ని తెరవాలి అన్ని తెలంగాణ ప్రభుత్వాన్ని వై శాఖపూర్ మత్స్య సహకార సంఘం డిమాండ్ చేశారు.

## గత కొన్ని సంవత్సరాలుగా మంజీర పైప్ లైన్ రోడ్ పనులు అసంపూర్తిగా జరుగుతూనే ఉన్నాది

**- ఎన్నేళ్లకు పూర్తవుతుందో తెలియక ప్రజలు, వాహనదారులకు తప్పని ఇబ్బందులు..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 21, (తెలంగాణ పత్రిక)






కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన చందానగర్ రైల్వేస్టేషన్ వద్ద గల కూరగాయల మార్కెట్ శిథిలావస్థకు చేరుకుంది, పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అధికారులు మొద్దునిద్ర వీడి తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని అలాగే కూరగాయల మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి...బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.. గత కొన్ని సంవత్సరాలుగా మంజీర పైప్ లైన్ రోడ్ పనులు అసంపూర్తిగా నడుస్తూ ,ఎప్పుడూ పూర్తవుతాయో తెలియక ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు పడుతున్నారని, అలాగే కోట్ల రూపాయలతో కట్టిన కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుందనీ, అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవట్లేదని చుట్టూ ప్రక్కల కాలనీ ల ప్రజలు తెలియజేయగా హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు జితేందర్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఇతర బీజేపీ నాయకులు , కార్యకర్తలతో కలిసి బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ, ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని అధికారులు మొద్దునిద్ర వీడి తక్షణమే తగిన చర్యలు తీసుకుని రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి, కూరగాయల మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మంజీర పైప్ లైన్ రోడ్ పనులు అసంపూర్తిగా నడుస్తూనే ఉన్నాయని, జిహెచ్ఎంసి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వలన రోడ్డుపనలో జాప్యం జరిగి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు విస్తరణ చేయడానికి నిధులు మంజూరైనా రోడ్డు పనులు వేగంగా ఎందుకు జరుగుతున్నాయో అధికారులు తెలియపరచాలని డిమాండ్ చేశారు, గతంలో కూడా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ రోడ్డు పనుల విస్తరణ కోసం మేము పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి చందానగర్ డిప్యూటీ కమిషనర్ గారికి వినతి పత్రం అందించామనీ ,అయినా కూడా అభివృద్ధి పనులలో కమిషనర్‌గారు ,సంబంధిత అధికారులు అలసత్వం వహించడం వలనే నత్తనడకన సాగుతున్నాయన్నారు, హాఫీజ్ పేట్ డివిజన్ సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరి స్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు, కోట్ల రూపాయల వ్యహంతో నిర్మించిన కూరగాయల షెడ్లను లబ్ధిదారులకు కేటాయించకపోగా అక్కడ అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నారని గతంలో కుడా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజాధనం అన్న ప్రజా సమస్యలన్న లెక్కలేకుండా పోయిందని అన్నారు, శేరిలింగంపల్లి నియోజక వర్గంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యల తీర్చడంలో విఫలమై, పార్టీలు మారడంలో సఫలీకృతుడైతున్నాడని , ప్రజలు మా ఎమ్మెల్యే ఎక్కడా అని ప్రశ్నించే రోజులొచ్చాయని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుకుంటున్నానని, ఇప్పటికైనా అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను, డ్రైనేజ్, పారిశుధ్యం , అభివృద్ధి మౌలిక వసతులపై దృష్టి సారించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమణయ్య ,సత్యనారాయణ రాజు, కోటేశ్వరరావు, దేవాల్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్, పవన్, రాజు, రంగారెడ్డి, బాబు రెడ్డి, పద్మ ,సరోజ, శ్రీనివాస్, రాజు యాదవ్, మొదలగు వారు పాల్గొన్నారు..

## ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోండి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య





**- సోషల్ మీడియాకు దూరంగా ఉండండి, నిరంతరం శ్రమించండి విద్యార్థులకు కలెక్టర్ సూచనలు**

**- లక్ష్యసాధనకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది**

**- బాలల హక్కుల పరిరక్షణకు న్యాయ సేవాధికార సంస్థ కట్టుబడి ఉంది. సౌజన్య**

**- బాలసదనంలో ఘనంగా ప్రపంచ బాలల దినోత్సవం**

సంగారెడ్డి నవంబర్ 21 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి......

సంగారెడ్డి బాలసదనంలో ప్రపంచ బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సౌజన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ బాలసదనం విద్యార్థులు అనాధలమని అధైర్యపడకుండా, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి, నారాయణఖేడ్ పట్టణాల్లో బాలసదనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం మీకు అండగా ఉంటుంది. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించండి” అని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లల సురక్షిత జీవనం కోసం ప్రభుత్వం అన్ని విధాల రక్షణ కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియా నుండి దూరంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే ధైర్యంగా చెప్పాలని సూచించారు. ఇక్కడున్న పిల్లలందరూ అడాప్ట్ అయ్యి తమ తల్లిదండ్రుల వద్దకు వెళ్లే రోజు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుంది అని కలెక్టర్ అన్నారు. బాలసదనాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని, కస్తూరిబా స్కూళ్లు సహా జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల్లో చదివే అవకాశం బాలసదనం విద్యార్థులకు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ. బాలల హక్కుల పరిరక్షణ కోసం న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అతిథులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులు డా. చక్రపాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మూడు జిల్లాల నడుమ నలిగిపోతున్న 'జన్నారం' అభివృద్ధికి ఆమడ దూరం

- జిల్లా మంచిర్యాల.. జన్నారం నియోజకవర్గం ఖానాపూర్ జిల్లా నిర్మల్.. ఎంపీ స్థానం ఆదిలాబాద్
- దిక్కుతోచని స్థితిలో జన్నారం మండలం.. పట్టించుకోని అధికారులు
- డిగ్రీ కాలేజీ లేక ఆగిపోతున్న పేద విద్యార్థుల చదువులు
- ఉపాధి లేక పొట్ట చేతబట్టుకొని అన్య రాష్ట్రాలకు యువత వలసలు
- మా గోడు వినండి.. అభివృద్ధి చేయండి: 29 గ్రామాల ప్రజల వేడుకోలు







తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 21:

మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలం భౌగోళికంగా, రాజకీయంగా మూడు జిల్లాల పరిధిలో చిక్కుకొని, అభివృద్ధికి నోచుకోక దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు దట్టమైన అడవి, మరోవైపు గోదావరి నది ఉన్నప్పటికీ, పరిపాలన పరమైన గందరగోళం కారణంగా ఈ ప్రాంతం "అడవి కాచిన వెన్నెల"లా మారుతోందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మూడు ముక్కలాటలో జన్నారం భవితవ్యం**

జన్నారం మండలం అధికారికంగా మంచిర్యాల జిల్లా పరిధిలో ఉంది. కానీ, అసెంబ్లీ నియోజకవర్గం విషయానికి వస్తే నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గం కిందికి వస్తుంది. ఇక పార్లమెంట్ విషయానికి వస్తే ఆదిలాబాద్ ఎంపీ పరిధిలోకి వెళుతుంది. ఇలా మూడు జిల్లాల పరిపాలనలో జన్నారం చిక్కుకుపోవడంతో.. "మా మండలం ఎవరికి చెందుతుంది? మా అభివృద్ధి బాధ్యత ఎవరిది?" అన్న ప్రశ్న ప్రజల్లో మెదులుతోంది. ఈ గందరగోళం కారణంగానే జిల్లా అధికారులు గానీ, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు గానీ జన్నారంపై పూర్తిస్థాయి దృష్టి సారించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఉన్నత చదువులకు దూరం.. అర్ధాంతరంగా ఆగుతున్న చదువులు**

జన్నారం మండలంలో నేటికీ ఒక్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం విచారకరం. ఇక్కడి విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసిన తర్వాత డిగ్రీ చదవాలంటే సుదూరంలో ఉన్న జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఇక్కడ ఉన్నవారంతా రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు, రైతులు. తమ పిల్లలను వేరే ప్రాంతాలకు పంపి, హాస్టల్ ఫీజులు కట్టి చదివించే ఆర్థిక స్తోమత లేక, తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు.దీంతో ఎంతోమంది విద్యార్థులు, ముఖ్యంగా ఆడపిల్లలు చదువుకు స్వస్తి చెప్పి ఇంటికే పరిమితమవుతున్నారు. "మా ఊర్లోనే డిగ్రీ కాలేజీ ఉంటే మా పిల్లలు ఈరోజు గొప్ప చదువులు చదివేవారు కదా" అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఫ్యాక్టరీలు లేవు.. వలసలే దిక్కు**

మండలంలో యువతకు ఉపాధి కల్పించే ఒక్క ఫ్యాక్టరీ గానీ, పరిశ్రమ గానీ లేదు. చదువుకున్న యువతకు స్థానికంగా ఉద్యోగాలు లేక, బతుకు తెరువు కోసం పొట్ట చేతబట్టుకొని ముంబై, హైదరాబాద్ వంటి నగరాలకే కాకుండా.. గల్ఫ్ దేశాలకు, ఇతర విదేశాలకు వలస వెళ్తున్నారు. అక్కడ చాలీచాలని జీతాలతో, కుటుంబానికి దూరంగా ఉంటూ నానా ఇబ్బందులు పడుతున్నారు. సొంత ఊర్లో ఉపాధి అవకాశాలు ఉంటే మాకీ దుస్థితి తప్పేదని యువత వాపోతున్నారు.

**కలెక్టర్, ఎమ్మెల్యే, మంత్రి గారికి విజ్ఞప్తి**

"జన్నారం కూడా మాదే" అనే భావనతో అధికారులు, ప్రజాప్రతినిధులు పని చేయాలని మండలంలోని 29 గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకొని: జన్నారం మండలంలో వెంటనే ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలి. స్థానికంగా పరిశ్రమలు స్థాపించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. మూడు జిల్లాల గందరగోళాన్ని పక్కనపెట్టి, నిధులు కేటాయించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి. జన్నారం మండలం వెనుకబాటును రూపుమాపేందుకు ప్రభుత్వం తక్షణం స్పందించాలని రైతులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు వేడుకుంటున్నాయి.

# కొడిమ్యాలలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

కొడిమ్యాల నవంబర్ 21 తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగడి గాంధీ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముచ్చకార పనిని చేపట్టి సముద్రాలు నదులు జలాశయాలు అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ముదిరాజ్ సమాజం గుర్తింపు గౌరవం న్యాయమైన అవకాశాల కోసం సాగిస్తున్న పోరాటం మరింత బలపడాలి సామాజిక ఆర్థిక విద్య రాజకీయ రంగంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న ముదిరాజ్ కమ్యూనిటీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ఈ దినోత్సవ సందర్భంగా ముఖ్యమైనది. బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ సమస్య ముదిరాజ్ కమ్యూనిటీని బి సి డి వర్గం నుండి బీసీ ఏ.కి మార్చాలని ఎన్నేళ్లుగా పోరాటం కొనసాగుతున్న విషయం తెలిసిందే పెద్ద కమ్యూనిటీలతో పోటీ పడాల్సి రావడం వల్ల విద్య ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదు వర్గీకరణ మార్పుకు ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినప్పటికీ న్యాయపరమైన వివాదాల కారణంగా అవి అమల్లోకి రాలేదు దీనివల్ల సమాజాభివృద్ధి తీవ్రంగా నష్టపోతుంది.దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు వెన్నెముకలుగా నిలుస్తున్న మత్స్యకారుల సేవలు అపారమని కొనియాడారు. తరువాత కేక్ కట్ చేసి,పాల్గొన్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ కోశాధికారి వెంకాసుల నారాయణ వివిధ శాఖల సభ్యులు, అధ్యక్షులు.ముదిరాజ్, బల్ల చిన్న అంజయ్య ముదిరాజ్, గుడిపల్లి చిన్న మల్లయ్య ముదిరాజ్, బల్ల అంకుష్ ముదిరాజ్, గుడిపల్లి మల్లేశం ముదిరాజ్, చోక్కాల నాగార్జున, మోత్కుల గంగమల్లు, గుడిపల్లి గంగాధర్,మారుపాక రామస్వామి, తూడి లక్ష్మి, నరసయ్య, ఆకుల గంగారెడ్డి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.విభిన్న గ్రామాలకు చెందిన ముదిరాజ్ మత్స్యకారులు, కుల సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో హర్షంగా పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌కి స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ప్రశంస

తెలంగాణ పత్రిక ధర్మారం నవంబర్ 21



స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి గారిని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్ ప్రత్యేకంగా పిలుచుకొని సన్మానించటం జరిగింది. ధర్మారం ఆదర్శ పాఠశాలలో సెప్టెంబర్ నెల 2024 వ తేదీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నూతన ఆలోచనలతో విద్యార్థులకు అన్ని రకాల వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించడానికి అనునిత్యం కృషిచేస్తున్నారు. ప్రిన్సిపాల్ గా 12 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంలో సాధించిన విజయాలతో , స్వంత ఊరిలో ఉన్న ధర్మారం ఆదర్శ పాఠశాల సార్థోతోముకాభివృదికి అడుగులు వేశారు. విద్యార్థులు సాధించిన విజయాలతో ప్రతినెల మంత్లీ మ్యాగజైన్ (మాస పత్రిక) విడుదల. విద్యార్థులలో సామాజిక,క్రమశిక్షణ,సేవ భావం ఏర్పాటు కోసం ఎస్ పి సి స్టూడెంట్ పోలీస్ క్రెడిట్‌లి ఏర్పాటు విద్యార్థులు మద్యాన బోజన సమయాన్ని కూడా వివిధ విషయాల పట్ల పూర్తి్జ్ఞానాన్ని పొందటానికి పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించే రేడియో ఎఫ్ ఎం 674.26 ఏర్పాటు. పాఠశాలలో వండే మధ్యాన భోజనాన్ని విద్యార్థులందరూ తినేలా విద్యార్థులతో కలిసి మీల్స్ విత్ స్టూడెంట్స్ అనే కార్యక్రమంతో విద్యార్థులతో కలిసి ప్రతీరోజు భోజనం. పాఠశాలలో ప్లాస్టిక్ నియంత్రించేలా ప్లాస్టిక్ రహిత పాఠశాల కార్యక్రమాలు నిర్వహణ. పాఠశాలలో విద్యార్థుల ందరూ సమాన అవకాశాలతో అన్ని క్రీడలలో పాల్గొనే విధంగా ప్లే ఫర్ ఆల్ కార్యక్రమం మరియు పాఠశాల క్రీడా విజయలను మరింత ప్రోత్సహించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారితో పలు మార్లు చర్చలు జరిపి పాఠశాల కు అనుకొని ఉన్న గుట్టలతో నిండిన స్థలాన్ని క్రీడా మైదానం గా ప్రక్షాళన చేయటం జరుగుతుంది. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ కి పేరెంట్స్ చాలా మంది హాజరుకావటం లేదు కావున విద్యార్థి యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యార్థి ఇంటికే ఉపాధ్యాయులు అని ఆదర్శ ఇంటి బాట కార్యక్రమంతో పలు గ్రామాలలో హోమ్ విసిట్ చేయటం. ఇలా పలు వినూత్నమైన ఆలోచనలతో, కార్యక్రమాలతో పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరును తెలుసుకున్న డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్ (IAS) గారు నిన్న గురువారం హైదరాబాద్ కి ప్రత్యేకంగా పిలుచుకొని కార్యక్రమాల గురించి స్వయంగా తెలుసుకొని అభినందించి సత్కరించటం జరిగింది. ఇలా ఉన్నత అధికారుల, పలువురు ప్రశంసలు అందుకున్న ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఈరవేణి గారు విద్యార్థుల ,పాఠశాల అభివృధి కోసం మరింత బాధ్యత పెరిగిందని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లీ తండ్రులు ప్రిన్సిపల్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెంట్ విద్యార్థుల ప్రభంజనం..

సదాశివపేట, నవంబర్21, తెలంగాణ పత్రిక



సదాశివపేట మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ స్థానిక తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ నందు శుక్రవారం జరిగింది. సదాశివపేట పట్టణ మరియు మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్న ఈ చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్స్లెంట్ విద్యార్థులు రోహన్ రెడ్డి, తహేర యూసుఫ్, ఖాజా మొయినుద్దీన్ లు మండల ప్రథమ స్థానంలో నిలిచారు. మండల ప్రథమ స్థాయి విజేతలకు సదాశివపేట మండల విద్యాధికారి శ్రీ ఎన్.శంకర్ ప్రశంస పత్రం మరియు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రీతి మాట్లాడుతూ. మూఢనమ్మకాల పై జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థాయి విజేతలుగా గెలుపొందడం సంతోషకరమని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బాలయ్య ,స్కూల్ ప్రిన్సిపాల్ ప్రీతి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రామారావు పటేల్




ముధోల్ 21 నవంబర్ (తెలంగాణ పత్రిక)

రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం ముధోల్ మండలం లోని తరోడ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అందు బాటులో ఉండేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. క్వింటాల్ ఏ గ్రేడ్ వరి రకం ధాన్యానికి రూ.2389, బి గ్రేడ్ క్వింటాల్ వరి రకం ధాన్యానికి రూ.2363ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని చెప్పారు.28 ప్యాకేజీ పనులు కొనసాగేందుకు తనవంతుగా కృషి చేస్తున్నామని దీనివల్ల 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్,పీఏసీ ఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,ఏపి ఎం గురు చరణ్, ఏవో రచన, మాజీ ఎంపీటీసీ బండారి గంగాధర్, నాయకులు నర్సగౌడ్, విశ్వనాథ్ పటేల్, రవికిరణ్ గౌడ్, సతీష్ రెడ్డి,తాటివార్ రమేష్,రాము ,సాయి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి దీపోత్సవం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



భిక్కనూరు, నవంబర్ 21,( తెలంగాణ పత్రిక)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలోనిసిద్ధి రామేశ్వర దేవాలయం లో కోటి దీపోత్సవం సందర్భంగా గురువారం రాత్రి జరిగిన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాలతో కలెక్టర్ గారికి ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి దీపోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ పరిసరాలు, భక్తుల సౌకర్యాలు, నిర్వహణ అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. కోటీ దీపోత్సవం సందర్భంగా ఆలయంలో దీపాల వెలుగులతో విశేషమైన వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆలయ ఇవ్వ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు వేద పండితులు పాల్గొన్నారు.

## మత్స్యకార సంఘ పెద్దపల్లి యువత అధ్యక్షులు మెయిన్ కమిటీ ఉపాధ్యక్షులు ముదిరాజ్ నియామకం



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 21 ( తెలంగాణ పత్రిక

తెలంగాణా తెనుగు (ముదిరాజ్) మత్స్యకార సంఘం పెద్దపల్లి యువత అధ్యక్షుడిగా పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన తలారి సాగర్ ముదిరాజ్ మెయిన్ కమిటీ ఉపాధ్యక్షులుగా దామ సదయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఊస్తేం శ్రీనివాస్ వ్యవస్థపాక అధ్యక్షులు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తలారి సాగర్ దామ సదయ్య మాట్లాడుతూ. మత్స్యకారుల అభివృద్ధికోసం అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## భవాని పేటలోషార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కామారెడ్డి ,నవంబర్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన ఘటన కామారెడ్డి జిల్లాపల్వంచ మండలం భవానిపేట గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది.ప్రమాదం సమయం లో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామానికి చెందిన కర్రోళ్ల రేణుక ఇంట్లోని కరెంట్ మీటర్ లో నిప్పు రవ్వలు చెలరేగి ఇల్లు అంటుకుంది.సమయానికి స్థానికులు, అధికారులు అప్రమత్తం కావడంతో పాక్షికంగా ఇల్లు దెబ్బ తింది. దూలాలు, వాసాలు దగ్ధం కావడంతో ఆ భాగంలో కూలి పోయింది. ఇంట్లోని కొంత హోమ్ మెటీరియల్ ఫ్రిడ్జ్, టీవీ, బట్టలు కాలిపోయాయి.ఇంట్లో నుంచి పొగలు రావడం గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేయడంతో ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. స్థానిక నాయకులు ఆమెను పరామర్శించారు.

## పోలీస్ శాఖ పై భరోసా కోసమే ఓపెన్ హౌస్



ముధోల్: 21 నవంబర్ (తెలంగాణ పత్రిక)

పోలీస్ శాఖ పై భరోసా, అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సీస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ ద్వారా బాలికలు, మహిళల రక్షణకై ఫోక్స్ చట్టం, షీ టీం, నారిశక్తి పోలీసుల గురించి తెలియజేశారు. పోలీసులు అంటే ప్రజల్లో భయాన్ని పోగొట్టి రక్షణయే నమ్మకం కల్పించడమే ముఖ్య ఉద్దేశమని విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్ లో కేసులు, ఎఫ్ఐఆర్ ఎలా నమోదు చేస్తారో వాటి గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రమోట్ చేయాలి.

- ఉపాధి హామీని సక్రమంగా నిర్వహించి కూలీల కనీస సౌకర్యాలు పరిష్కరించాలి.



తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం( నవంబర్ 21)

వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మునిపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం సమస్యలతో కూడిన కరపత్రాన్ని ఎంపీఓ ఆండాలమ్మకు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు మాట్లాడుతూ మునిపల్లి మండల పరిధిలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ల పాలన ఉండడం వలన కనీస సౌకర్యాలు అయిన టువంటి మంచినీటి సమస్య కూడా పరిష్కరించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు,మూడు సంవత్సరాల నుండి పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని,ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు ప్రతి నెల మొదటి వారంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు.కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని,ఉపాధి హామీని సక్రమంగా నడిపించాలని అన్నారు. ఈ కేవైసీ పేరుతో అనేకమంది కూలీలను ఉపాధి హామీ నుండి దూరం చేయడం సరైనది కాదని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాగేష్, కుమార్, రవి, నరేష్, నర్సింలు, మహిపాల్, నర్సింలు, సునీత, అంజయ్య, కీర్తి, కృష్ణ, గంగారాం, హరి, వీరయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు శ్రీ ఆదర్శవాణి విద్యార్థులు



నర్సంపేట /దుగ్గొండి నవంబర్ 21 తెలంగాణ పత్రిక

20వ తేదీన ములుగు జిల్లాలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలలో శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ దుగ్గొండికి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం జరిగింది. జిల్లా స్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు కట్కూరి ప్రణీత్ వారణాసి క్రాంతి. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని క్రీడలు ఆడడం వలన మానసిక ఉల్లాసం ఉత్సాహం శారీరత్వం దృఢత్వం కలిగి ఉంటారని తెలియ జేయడం జరిగింది. చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని క్రీడల వలన కూడా గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగాలు చేస్తున్నారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ స్రవంతి రెజ్లింగ్ కోచ్ దేవేందర్ పి ఈ టి లు మరియు క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్

ఆత్మకూరు: నవంబర్ 21, (తెలంగాణ పత్రిక):

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎం. విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలోని ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు మండల కన్వీనర్ బొమ్మెర సోమయ్య ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు పి. నిర్మల కుమారి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చు కోవడం ద్వారా శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహద పడుతుందన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్రపతి అవార్డు గ్రహీత, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు



పరికిపండ్ల వేణు మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ నిర్మాణానికి, మూఢనమ్మకాలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల పై జన విజ్ఞాన వేదిక ప్రజలను చైతన్యం చేయడానికి అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటుంది దానిలో భాగంగా విద్యార్థుల లో శాస్త్ర దృక్పథాన్ని పెంపొందించడానికి ఈ చెకు ముకి టాలెంట్ టెస్టులను గత 30 సంవత్సరాలుగా నిర్వహిస్తుంది అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి మాట్లాడుతూ విద్యా సామాజిక రంగాల్లో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.

**జిల్లాకు ఎంపికైన పాఠశాల విద్యార్థులు**

ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్ఎస్ అక్కంపేట విద్యార్థులు, వి మహేష్, ఎం ధర్మ తేజ, వి చక్రవర్తి, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో ఎం జె పి పెద్దాపూర్ పాఠశాల విద్యార్థులు బి వర్షిత, జి సావిక, ఏ హాసిని. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో స్పెక్ట్రా పాఠశాల విద్యార్థులు టి లక్ష్మి, జె కృతి,ఎండి ఫౌజియా లు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని మండల చెకుముకి కన్వీనర్ బి సోమయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యులు రామచంద్రరావు, భుజంగరావు, రవి, పుష్ప, శృతి, చైతన్య, సురేష్, సతీష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల పల్లి క్లస్టర్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూణేం సందీప్ డిమాండ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం బత్తుల పల్లి క్లస్టర్ లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూణేం సందీప్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా "తుడుం దెబ్బ" మండల అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్ మాట్లాడుతూ బత్తులపల్లి క్లస్టర్ పరిధిలో ఉన్నటు వంటి ఈశ్వర గూడెం, బత్తులపల్లి, కార్లయి, గోపాల పురం, తాటి వారి వేంపల్లి, మాసం పల్లి, బక్కచింతల



పల్లి, వెలుబెల్లి, దొరవారి వేంపల్లి గ్రామాల ఆదివాసీ రైతులు ఎక్కువగా మొక్క జొన్న పంట పై ఆధారపడి జీవనం కొనసాగిస్తారు. మొక్క జొన్న పంట చేతికి వచ్చాక దళారులు ఆదివాసీ గూడలాలోకి చేరి, ప్రభుత్వం అందించే ధర కాకుండా తక్కువదరతో కొనుగోలుచేస్తూ అమాయకులు అయిన ఆదివాసీ రైతులను మోసం చేసి వారి కష్టాన్ని దోచుకుంటు న్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి బత్తుల పల్లి క్లస్టర్ పరిధిలో ఉన్న ఆదివాసీ రైతంగాన్ని దృష్టిలో పెట్టుకొని, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆదివాసీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేయాల నీ ప్రభుత్వ న్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో "తుడుం దెబ్బ" మండల అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్, తుడుం దెబ్బ మండల నాయకుడు ఈసం వెంకన్న, రైతులు ఈసం వెంకటయ్య బత్తుల పల్లి గ్రామ పటేల్, ఇర్ప వెంకన్న, కల్తీ వీర స్వామి (బొట్టు), మొగిలి పెల్లి కొమ్మయ్య, తుర్సక్రిష్ణ, తుర్స రాంబాబు, వట్టం సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న కామారెడ్డి లోముదిరాజుల భారీ నిరసన

- బిజాతీయ రహదారుల దిగ్బంధం
- బిబీసీ ఏ గ్రూప్ లో చేర్చకుంటే ఆందోళన ఉధృతం

కామారెడ్డి , నవంబర్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

డిసెంబర్ 1న కామారెడ్డి జిల్లాలోని రెండు జాతీయ రహదారులను ముదిరాజులు దిగ్బంధం చేస్తున్నారని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, ప్రధాన కార్యదర్శి బొక్కల వేణు, కోశాధికారి లీగల్ అడ్వైజర్ ఎం రవీందర్, ఉపాధ్యక్షులు గోపాల్ తెలిపారు. కామారెడ్డి లో వారు విలేకరులతో మాట్లాడారు. ముదిరాజు లను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూపులో చేర్చుతామని ఎన్నికల హామీ ఇచ్చిందని ఇప్పటివరకు రెండేళ్లు గడుస్తున్న ఎలాంటి చర్యలు



తీసుకోలేదని బీసీ ఏ గ్రూపులో చేర్చాలని కోరుతూ డిసెంబర్ ఒకటిన కామారెడ్డి జిల్లాలోని రెండు జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు పేర్కొన్నారు. ముదిరాజులను బీసీ ఏ గ్రూపులో చేర్చకుంటే రిజర్వేషన్లు కల్పించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లాలో రెండు జాతీయ రహదారులను డిసెంబర్ ఒకటిన ముట్టడించి చేసి రవాణా వ్యవస్థను దేశ వ్యాప్తంగా రవాణా వ్యవస్థ స్తంభిస్తామని తెలిపారు. 50 లక్షల మంది ముదిరాజులు జాతీయ రహదారుల పై నిలిచి నిరసన తెలుపుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీఏ గ్రూపులో చేర్చే హామీ అమలు చేయకుంటె దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా రవాణా రాకపోకలను స్తంభింప చేస్తామని ముదిరాజులు నిరసన వ్యక్తం చేస్తారని వారు తెలిపారు. ముదిరాజు లను బీసీఏ గ్రూపులో చేర్చుకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని వివిధ రూపాల్లో ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా కొనసాగి స్తామని కామారెడ్డి జిల్లా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు విజయా నంద్ వేణు రవీందర్ గోపాల్ తెలిపారు.

# వయవృద్ధుల ఆరోగ్య బాధ్యత మనందరిదీ కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , నవంబర్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం, విలువలు సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాముఖ్యమని, వారికి గౌరవం, ఆరోగ్యం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధులు దినోత్సవం సందర్భం గా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. మహిళలు, పిల్లలు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం - 2025 థీమ్: మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" అనే దీమ్ తో జిల్లా కేంద్రం లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య



అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం, విలువలు సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాముఖ్యమని, వారికి గౌరవం, ఆరోగ్యం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వము అమలు చేస్తున్న వివిధ పథకాల పై ఆయన వివరించారు. సమాజానికి అనుభవం, ధర్మం, విలువల ప్రతి రూపమని, వారి ఆరోగ్యం, భద్రత, గౌరవం ప్రభుత్వం సమాజం ఉమ్మడిగా కాపాడాల్సిన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం థీమ్ "మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" వయోవృద్ధుల పాత్రను ప్రపంచవ్యాప్తంగా ఉన్నతంగా ప్రతిబింబిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులకు వివిధ రకాల క్రీడలలో గెలుపొందిన వారికి మెమోంటోలు అందించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, రెడ్ క్రాస్ సొసైటీ రాజన్న, తహసిల్దార్ జనార్ధన్, మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ రాజేశ్వర రావ్, విఠల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ , వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే నా ధ్యేయం. బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 21:

జగద్గిరిగుట్ట డివిజన్ షిర్డీ హిల్స్ కాలనీలో సుమారు 42.00 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య అభివృద్ధి, ప్రజా సంక్షేమం...అభివృద్ధికి తారకమంత్రమని, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ సాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ షిర్డీ హిల్స్ అధ్యక్షులు బండ మహేందర్, జనరల్ సెక్రటరీ దినేష్ , కోశాధికారి కె.వినోద్ యాదవ్, శోభా నాయక్ , శైలజ ,సురేందర్ రావు, నగేష్, మేకల రమేష్ , రవి, అనిల్, రాజు,ప్రభాకర్ ,విష్ణు, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపులు గౌడ్, శశిధర్ ముదిరాజ్, బ్రహ్మానంద చారి, పాపిరెడ్డి, ఆజం, బ్రహ్మానంద చారి, బీఎస్ఆర్ నాని, మెట్ల శ్రీను, విఠల్ , నాగరాజు,



ముంతాజ్, గిరి, మనోజ్, కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, హనుమంతు, సాయిలు యాదవ్, బీరప్ప యాదవ్, పండరి, సంతోష్ యాదవ్, బీరప్ప యాదవ్, పండరి యాదవ్, హనుమంత్ యాదవ్, క్రిష్ణ, శ్రవణ్, నాగేందర్ యాదవ్, మహిళా నాయకురాలు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకుల పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**- గిరిజన నాయకుల డిమాండ్**

కామారెడ్డి, నవంబర్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పర్వతారోహకురాలు మాలత్ పూర్ణను పరామర్శిం చడానికి వెళ్తున్న మంత్రి సీతక్కను అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజన నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని రోడ్డు భవనాల అతిథి గృహం లో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. జిల్లా పర్యటనకు గురువారం వచ్చిన గిరిజన మంత్రి పర్వతారోహకులు మలావత్ పూర్ణను పరామర్శిం చడానికి వెళ్తున్న క్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, మరో ఇద్దరు బీఆర్ఎస్ నాయకులు



అడ్డుకోవడం సరికాదన్నారు. పక్కనే ఉన్న వైన్స్లో మద్యం సేవించి అక్కడున్న వారిని ఉసిగొల్పి కాన్వాయికి అడ్డుగా వచ్చారని ఆరోపించారు. కారు డ్రైవర్ అప్రమత్తతతో మంత్రికి ప్రమాదం తప్పింద న్నారు. గిరిజన మంత్రిని అడ్డుకున్న మాజీ ఎంపీపీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, దానికి ఇది సమయం కాదన్నారు. కాన్వాయిని అడ్డుకునే క్రమంలో ఏదైనా జరిగితే మంత్రిపై నింద వేసి ఆమెను బద్నాం చేసే కుట్ర చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ను బద్నాం చేస్తే బీఆర్ఎస్లో మరింత ప్రోత్సాహం ఉంటుందనే ఇలా చేసి ఉంటారన్నారు. ఈ ఘటన వెనక మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యేపై కూడా కేసు నమోదు చేయాలన్నారు. కాన్వాయిని అడ్డుకున్న నాయకులు రెండు మూడు రోజుల్లోగా మంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

# గీసుగొండ మండలం లోని ప్రతీ గ్రామ అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యం

**- బీజేపీ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్**

పరకాల నవంబర్ 21 తెలంగాణ పత్రిక

ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల – సర్పంచ్ ఎన్నికలు గ్రామాల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఎన్నికలు. ఓటు వేయడం అంటే కేవలం ఒక నాయకుడిని ఎన్నుకోవడం కాదుమన గ్రామం వచ్చే సంవత్సరాల్లో 5 సంవత్సరాల్లో ఏ దిశగా అభివృద్ధి చెందాలో నిర్ణయించే బాధ్యత.గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను పక్కదారి పట్టించి, అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్లకు బిల్లులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టింది. నేటికీ ఎన్ని గ్రామాల్లో బిల్లులు సమస్యగా నిలిచాయో అందరికీ తెలుసు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొన సాగించే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది ఎందు కంటే అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు అవుతుంది మనకు ఇచ్చిన హామీలు ఏం చేసారో ,ఒక్కసారి ఆలోచించండి. గ్రామాల్లో చిన్నా-పెద్దా అభివృద్ధి పనులన్నీ కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోదీ



ప్రభుత్వం ఇచ్చే నిధులపైనే ఆధారపడి ఉన్నాయి. రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజి, ఉపాధి హామీ 100 రోజుల పనీ, రేషన్ బియ్యం, లాంటి అనేక అభివృద్ధి పథకాల అమలు ప్రతి పని కేంద్ర నిధులతోనే సాధ్యమవుతుంది.అందుకే ఈసారి గ్రామాల్లో అభివృద్ధి వేగం పెరగాలి,మరిన్ని నిధులు గ్రామాలకి రావాలి, గీసుగొండ మండలంలోని ప్రతి ఊరు, ప్రతి గల్లీ అభివృద్ధి చెందాలి.కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం పంపించే ప్రతి రూపాయి కాంగ్రెస్ నాయకుల ఖజానాలో పడి దుర్వినియోగం కాకుండా గ్రామ ప్రజలకు ఉపయోగ పడాలి, అంటే ఒక్కటే మార్గం బీజేపీని గెలిపించడం. మీ ఒక్కో ఓటుకి గ్రామ భవిష్యత్తును మార్చగల శక్తి ఉంది. దాన్ని సరైన దిశగా ఉపయోగించాలి. మన గ్రామాలు ముందుకు సాగాలంటే, పారదర్శక పాలన రావాలంటే, అభివృద్ధి నిరంతరం సాగాలంటే బీజేపీకి ఓటేయడం మాత్రమే సరైన నిర్ణయం. ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు కాకుండా మరో పార్టీ అభ్యర్థికి ఓటేస్తే, గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం కాలంలో గ్రామాలు అనుభవించిన కష్టాలు, నష్టాలు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పక పునరావృతమవుతాయి. అందుకే ప్రజలందరూ ఆలోచించి, గ్రామ అభివృద్ధి కోసం బిజేపీకి ఓటేయాలని కోరుతూన్నాము.

# మద్యం షాపులు స్థల మార్పిడి కొరకు ఎమ్మెల్యేకు గ్రామ యువకుల వినతి

కామారెడ్డి ,నవంబర్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న మద్యం షాపులపై గ్రామస్తులు అభ్యంతరం చేశారు. కాబట్టి దోమకొండ గ్రామం లోని మద్యం దుకాణాలు ప్రస్తుతం ఉన్న స్థలం వద్ద గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న మద్యం షాపులు స్థలం వద్ద ప్రజలకు ప్రయాణికులకు ఎలాంటి రక్షణ లేదు, గతంలో ఈ రెండు మద్యం షాపుల వద్ద జరిగిన సంఘటనలు అధికారులకు తెలిసి కూడా కూడలి వద్ద ఉన్న జనావాసాల మధ్యన గ్రామ ప్రజలు ప్రయాణించి చోట పర్మిషన్లు ఇవ్వడం జరిగింది. ఈ కూడలి వద్ద గ్రామ మహిళలు, కాలేజీ



విద్యార్థులు, స్కూల్ పిల్లలు ఆర్టీసీ బస్సులలో, ఆటోల లో, స్కూల్ బస్సులలో, ప్రయాణిస్తుంటారు. ఈ మద్యం షాపుల వలన వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ ప్రమాదాలకు గురిచేస్తు న్నాయి. కావున ఈమద్య షాపులను జనావాసాలు లేని చోట ప్రజలకు అంతరాయం కలిగించని చోట ఊరి చివరన ఏర్పాటు చేయించేలా చూడాలని కోరుతున్నాము. ఈ యొక్క విజ్ఞప్తి పత్రాన్ని దోమ కొండ అధికారులైన ఎమ్మార్వో,ఎక్సైజ్ సీఐ కామారెడ్డి ప్రజావాణి కలెక్టరేట్లో వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ అధికారులు సానుకూల స్పందన కనిపించక పోవడంతో.దోమకొండ యువత కామారెడ్డి శాసన సభ్యుల దృష్టికి తీసుకు తీసుకువచ్చారు. ఈ విజ్ఞప్తి పత్రాన్ని అందజేస్తూ విషయం పై కనీసం మీరైనా సానుకూలంగా దోమకొండ గ్రామంలో మద్యం షాప్ స్థలం మార్పు చేయాలని స్పందిస్తారని కోరుతూ ధన్యవాదాలు తెలుపుతునము. ఈ కార్యక్రమంలో వేణుమాధవ్, రాగుల నరేష్ గౌడ్, రాహుల్, ఎర్ర వెంకటేష్, రావుల శ్రావణ్ గౌడ్ పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో తీవ్రమైన చలికి వణుకుతున్న విద్యార్థులు పట్టించుకోని ప్రభుత్వం




**- పేద విద్యార్థులుగా పుట్టడమే మా పాపమా? ప్రభుత్వ నిర్లక్ష్యమా?**

**- ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్**

మిర్యాలగూడ ప్రతినిధి నవంబర్ 21:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిం చడం జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాల యంలో అధికారి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నానుదేశించి ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్ర రూపం దాల్చడంతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ వసతి గృహాలు మరియు ఎస్సీ,ఎస్టీ ,బీసీ మైనార్టీ ,గురుకుల పాఠశాలలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల విద్యార్థినిలు సరైన సొంత భవనాలు లేక హాస్టల్ విద్యార్థులు గురుకుల విద్యార్థులు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు ఉండే రూములకు తలుపులు లేక కిటికీలు రేక్కలు లేక వసతి పొందు తున్న విద్యార్థులు అనేకవస్థలు పడుతూ తీవ్రమైన చలికి వణికి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ ప్రభుత్వంతో మాట్లాడి ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉండే విద్యార్థుల కు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు చలికి తట్టుకునే




దుప్పట్లను రగ్గులు మరియు విద్యార్థులకు ఉన్ని స్వెటర్లు అందించే విధంగా ప్రభుత్వం స్పందించాలని అన్నారు. లేదంటే జిల్లా కలెక్టర్ స్పెషల్ గ్రాంట్తో గాని పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులను తీవ్రమైన చలి నుండి కాపాడాలని విద్యార్థుల తరపున కలెక్టర్కి విజ్ఞప్తి చేస్తున్నాం. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వసతి పోతుందే విద్యార్థులు 43 వేల మంది అందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వసతి గృహాల్లో, గురుకులాల్లో, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులు ఉదయం పూట చన్నీటిస్నానాలు చేయడం ద్వారా జలుబు దగ్గు జ్వరం బారానా విద్యార్థుల హాస్పిటల్ పాలవు తున్నారని, అన్ని వసతి గృహాలు మరియు గురుకులాలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల కువేడి నీటిని ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా పేద మధ్యతరగతి విద్యార్థులందరికీ గత ప్రభుత్వ మాదిరిగా రగ్గులను స్వెటర్లను అందించా లని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల గూడ డివిజన్ అధ్యక్షా కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్ కుర్ర సైదా నాయక్ వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట, సంపత్, అంజి, సిపాయి, రాజేష్, సాయి, హనుమంతు, నవీన్, సూర్య, సుబాని, బన్ని, తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరండి అధ్యాపకుల ప్రచారం!



సదాశివనగర్, నవంబర్ 21(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరాలని కోరుతూ కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపాల్ సింగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సదా శివనగర్, ధర్మారావుపేట్, పద్మాజీవాడి ప్రచారం నిర్వహించారు. పదవ తరగతి చదవుతున్న విద్యార్థుల పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడారు. తమ కళాశాలలో మౌలిక వసతులు ఉన్నాయని,అనుభవమైన అధ్యాపకులు ఉన్నారని వారు తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య, పాఠ్య పుస్తకాలను అందిస్తుందని తెలిపారు. కళాశాలలో తెలుగుతోపాటు ఇంగ్లీష్ మీడియం ఉన్నదని, ఎంపీసీ, బైపీసీ, సీఈసీ అడ్మిషన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటుకు వెళ్లి వేలాది రూపాయలు ఫీజులు చెల్లించి నష్టపోవద్దని, ప్రభుత్వ కళాశాలలోని నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు.

# బొమ్మేనా ప్రాజెక్ట్ మరమ్మతుల (పర్మినెంటు రిపేర్) కోసం నిధులు మంజూరు

**- 1 కోటి 55 లక్షలు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ**

**- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు రైతులు**

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 21

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల పరిధిలోని బొమ్మన ప్రాజెక్టు గతంలో వర్షల కారణంగా దెబ్బతినడంతో మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో 1కోటి 55 లక్షలు రూపాయలు మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బొమ్మెన ప్రాజెక్ట్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయడం పట్ల రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ముధోల్ విద్యార్థి ఎంపిక



ముధోల్: 21 నవంబర్ తెలంగాణ పత్రిక

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ముధోల్ సాంఘిక సంక్షేమ కళాశాల ఎంపీసీ విభాగంలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి రాజేశ్వర్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే ఉట్నూర్‌లో జోనల్ స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరచారన్నారు. ఈ నెల 23న యాదాద్రి జిల్లా భువనగిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.దీంతో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థి ఎంపిక కావడంతో పీఈటీలు శ్రీకాంత్, సంజు, ఉపాధ్యా యుడు రవి కుమార్‌లు అభినందించారు.

# విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు, సృజనాత్మకతను వెలికి తీయాలి ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 21 తెలంగాణ పత్రిక

విద్యార్థుల్లో దాగివున్న కొత్త ఆలోచనలు, సృజనాత్మకతను వెలికితీయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో రామచంద్రపురంలోని ఠాగూరు కాన్వెంట్ హై స్కూల్‌కు చెందిన 6వ తరగతి విద్యార్థి గణేష్ రూపొందించిన ఎమర్జింగ్ టెక్నాలజీ మోడల్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో విద్యార్థిని, ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ, “విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, ఇన్నోవేషన్స్ ద్వారా విషయాలను లోతుగా అధ్యయనం చేయాలి. ఇలా చేయడం వల్ల సబ్జెక్టుపై పూర్తి పట్టు పెరుగుతుంది. కొత్త ఆవిష్కరణల ద్వారా కొత్త విషయాలు కూడా తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలి,” అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, ప్రిన్సిపాల్ నాగ రమేష్, ఉపాధ్యాయులు శ్రవణ్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పై నిలిచిన మురికి నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలి

వాంకిడి, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌కు వెళ్లే రహదారిపై రోజూ నిల్వవుతున్న మురికి నీళ్లను తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల సహా సమీప గృహాలలో నుంచి వెలువడుతున్న స్నాన, గృహ వినియోగ నీళ్లు రహదారిపై చేరి దుర్వాసనతో పాటు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయని జనాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు మండల కేంద్రంలోని వందల మంది ప్రజలు తమ ద్విచక్ర వాహనాలతో మార్కెట్లో ఉన్న చేతి పంపు నీళ్లను తీసుకురావడానికి ఈ రోడ్డు మార్గంలోనే ప్రయాణిస్తున్నారు. రోడ్డు మొత్తం మురికి నీళ్లతోనే నిండి ఉండటంతో ద్విచక్ర వాహనాల మీద పైనుంచి నీళ్ల క్యాన్లు కూడా కింద పడ్డ సందర్భాలున్నాయి. మరియు మార్కెట్‌కు వెళ్లే వ్యాపారులు, గ్రామస్తులు ఈ సమస్య వల్ల ఎప్పటికప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితిని గమనించి వెంటనే సరైన నీటి పారుదల ఏర్పాట్లు చేయాలని గ్రామ పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మండల్ లెవెల్ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ బి విద్యార్థులు నిత్య జీవితంలో సైన్స్ అంశాలను పరిశీలించాలి , అన్వేషణలను కొనసాగించాలి బి ఎంఈఓ ప్రభాకర్



తెలంగాణ పత్రిక నవంబర్ 21 ధర్మారం

స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ ధర్మారంలో ధర్మారం మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ తేదీ 21/11/2025న నిర్వహించడం జరిగింది పలు పాఠశాల విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎంఈఓ ప్రభాకర్ గారు విద్యార్థులు నిరంతరం నిత్యజీవితంలో సైన్స్ విషయాలను పరిశీలిస్తూ ఏదైనా సమస్య వచ్చినప్పుడు దాన్ని పరిష్కరించే విధంగా కొత్త అన్వేషణలను చేయాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక ద్వారా ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో జెడ్పిహెచ్ఎస్ నంది మేడారం విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొంది జిల్లా స్థాయికి అర్హత పొందారు. టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మరియు విజేతలకు గౌరవ ఎంఈఓ గారు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మాధవి లత సైన్సు ఉపాధ్యాయులు ఎస్ కృష్ణ మోహన్, రాజు నాయక్, శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు వారి ఎదుగుదలకు ప్రతిభాపాటవ పరీక్షలు కీలకం

**- మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్**

సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక): నవంబర్ 21



స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ నందు జన విజ్ఞాన వేదిక సూర్యాపేటజిల్లా వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ హాజరైనార వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు వారి ఎదుగుదలకు ప్రతిభాపాటవ పరీక్షలు కూడా కీలకమేనని తెలిపారు. విద్యార్థులు ఈ వయసులోనే మంచి ఆలోచన దృక్పథాన్ని కలిగి ఉండాలని, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక సమాజం పట్ల చేస్తున్నటువంటి కృషిని అభినందించారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం విభాగంలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హుజూర్ నగర్, ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ అమరవరం ద్వితీయ బహుమతి బాలికోన్నత పాఠశాల హుజూర్ నగర్ ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతి గ్రీన్ వుడ్ పాఠశాల ద్వితీయ బహుమతి శ్రీ చైతన్య పాఠశాల రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ బహుమతి మైనారిటీ గురుకుల పాఠశాల ద్వితీయ బహుమతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు సాధించారు. మండల స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు మేమేంటోలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాడి నర్సిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జే ప్రసాద్, కే శేషగిరి, ఆర్ అన్వేష్, ఎస్‌వెంకటయ్య యాదగిరి, నర్సయ్య, అత్తి వెంకటేశ్వర్లు, నెహ్రూ నాయక్, రామకృష్ణ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శంభునికుంటను కబ్జాదారుల నుండి కాపాడాలి సిపిఎం

**- ప్రజలందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలి వాకింగ్ ట్రాక్, పార్కులు, ఫెన్సింగ్ అవసరం**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 21 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో ఉన్న శంభునికుంటను కబ్జాదారుల నుండి రక్షించి, ప్రజల వినియోగానికి అనుగుణంగా అభివృద్ధి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. రాజయ్య డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, లక్షల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలను కబ్జా చేసేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నప్పటికీ, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులు అవినీతికి లోనై వాటిని అడ్డుకోవడం లేదని రాజయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. గత




ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టే ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని ఆరోపించారు. శంభునికుంట పరిరక్షణపై సిపిఎం పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమస్యను హైడ్రా అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు, స్థానిక అధికారులకు ఇప్పటికే అనేకసార్లు తెలియజేసినప్పటికీ స్పందన లేకపోవడం ఆందోళన కరమని అన్నారు. సుమారు 1500 మంది ప్రజల సంతకాలను సేకరించి కలెక్టర్‌కు సమర్పించినప్పటికీ ప్రభావం చూపలేదని విమర్శించారు. శంభునికుంట చుట్టూ చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించి, వాకింగ్ ట్రాక్, పార్కులు, ఫెన్సింగ్ వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ప్రాంతీయ ప్రజలందరితో కలిసి భారీ స్థాయిలో ఆందోళనలు, పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని ప్రభుత్వంను హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, నాగేశ్వరరావు, పాండు రంగారెడ్డి, లలిత, శ్రీనివాస్ రెడ్డి, జార్జ్, సునీత, పద్మావతి, మల్లేశ్వరి, లావణ్య, వీరస్వామి, మణిరాజు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో శివకృష్ణకు పీహెచ్డీ

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 21 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శివకృష్ణ ముచ్చుకాయల డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'సెమీ-సాలిడ్, లిక్విడ్ డోసేజ్ ఫార్ములేషన్ల కోసం మల్టీవియారిట్ విధానాన్ని ఉపయోగించి గ్రీన్ క్రోమాటోగ్రాఫిక్ పద్ధతుల అభివృద్ధి' పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విష్ణు నందిమల్ల శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. బీటామెథాసోన్ డిప్రొపియోనేట్, కెటోకానజోల్, ఫ్లూసినోలోన్ అసిటోనైడ్, మైకోఫెనోలేట్ మోఫిటిల్ విశ్లేషణ కోసం డిజైన్ ద్వారా నాణ్యత సూత్రాల ఆధారంగా పర్యావరణ అనుకూలమైన, ఖచ్చితమైన, సమయానుకూలమైన క్రోమాటోగ్రాఫిక్ పద్ధతులను డాక్టర్ శివకృష్ణ అభివృద్ధి చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ పద్ధతులు అశుద్ధ ప్రొఫైలింగ్, స్థిరత్వ పరీక్ష, మిశ్రమ పరీక్ష విశ్లేషణలో మెరుగుదలను అందించడమే గాక, ప్రమాదకర ద్రావకాల తగ్గింపు, ఖర్చు, విశ్లేషణ సమయాన్ని అనుమతిస్తాయన్నారు. అన్ని పద్ధతులు యూఎస్ పీ, ఐసీహెచ్ మార్గదర్శకాల ప్రకారం ధృవీకరించబడడమే గాక, గ్రీన్ అనలిటికల్ మెట్రిక్ లను ఉపయోగించి అంచనా వేసి, వాటి పర్యావరణ స్థిరత్వాన్ని నిర్ధారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం ఎల్సీ-ఎంఎస్ ఉపయోగించి తెలియని ఒత్తిడి మలినాలను కూడా గుర్తించడమే గాక, అభివృద్ధి చెందిన పద్ధతుల దృఢత్వం, స్థిరత్వాన్ని సూచించే సామర్థ్యాన్ని



బలోపేతం చేశాయన్నారు. డాక్టర్ శివకృష్ణ సిద్ధాంత వ్యాసం పీహెచ్. డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీతారామపురం కాలనీలో భూ ఆక్రమణల పై ఉక్కుపాదం

**- పూర్తి స్థాయి సర్వే ద్వారా ఆక్రమణల గుర్తింపు..**
**- పార్కులు, ప్రార్థన స్థలాలు, అంతర్గత రహదారుల కబ్జాలపై ఎమ్మెల్యే జీఎంఆర్ తీవ్ర ఆగ్రహం..**
**- జిహెచ్ఎంసి, నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష..**
**- త్వరితగతిన ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు..**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 21 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని సీతారామపురం కాలనీలో చోటు చేసుకుంటున్న భూమి ఆక్రమణల పై పూర్తిస్థాయి సర్వే నిర్వహించి, కబ్జాదారుల పై ఉక్కుపాదం మోపుతామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి, రెవెన్యూ, నీటి



పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం పటాన్చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీతారామపురం కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా అంతర్గత రహదారులు, పార్కులు, ప్రార్థన స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని స్థానికులు ఫిర్యాదులు చేయడం జరిగిందని తెలిపారు. కాలనీని ఏర్పాటు చేసిన దెవలపర్లు ప్రభుత్వానికి రిజిస్టర్ చేయవలసిన రహదారులు, ప్రార్థన స్థలాలు, పార్కుల స్థలాలను సైతం బై నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. చివరకు కాలనీ సరిహద్దులలో గల చెరువులు, కాలువలను సైతం ఆక్రమించి ప్లాట్లు అభివృద్ధి చేస్తున్నారని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 1998వ సంవత్సరంలో మొదటి లేఔట్ తో ప్రారంభించి నేటి వరకు మూడు లేవుట్లుగా తయారు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తి అవకాశాలు ఉన్నందున పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. కబ్జాలకు కారకులైన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో రంగారావు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, నీటి పారుదల శాఖ డిఈ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ముదిరాజ్ సంఘానికి 62 లక్షల నిధులు మంజూరు

**- ముదిరాజ్ సంఘం ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 21 తెలంగాణ పత్రిక

ఉప్పల్ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ముదిరాజ్ సంఘం బ్యాలెన్స్ పనులకు కొరకు రూ. 62లక్షలు,నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల



మంజూరుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే ఉప్పల్ ముదిరాజ్ సంఘానికి సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి నరసింహ ముదిరాజ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్,ఈగ సంతోష్, మహంకాళి కృష్ణ, ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్ ,కంచె మీది శివయ్య,ఈగ దాసు,ఈగ శ్రీనివాస్ ,ఈగ బాబు ,మంద శేఖర్, బోరంపేట రాము, ఈగ రాజేష్, తలారి జహంగీర్, కుషాంగల సతీష్, పాల్గొన్నారు.

## వ్యర్థాల ద్వారా ఆదాయం చేకూర్చేలా మున్సిపల్ అధికారులు ప్రణాళికలు రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు**

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక): నవంబర్ 21

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లతో వ్యర్థాల నిర్వహణ పై ఆయన వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాల్టీలలో సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లలో గానీ, వ్యర్థాలను వేరు చేసే




కేంద్రాలలో గాని ఘన వ్యర్థ పదార్థాలలోని తడి, పొడి, ప్లాస్టిక్, రీ సైక్లింగ్ చేసే వాటిని వేరు చేసి మట్టిలో సహజంగా విచ్ఛిన్న మయ్యే పదార్థాల ద్వారా ఎరువులు తయారు చేసి ఆదాయం చేకూర్చుకోవాలని అలాగే అన్ని మున్సిపాలిటీలలో వ్యర్థాలను వేరు చేసే కేంద్రాలు కార్యకలాపాలు నిర్వహించేలా చూడాలని సూచించారు. పర్యావరణానికి హాని కల్గించే విష పదార్థాలు, పారిశ్రామిక వ్యర్థాలు లాంటి కాలుష్య నీరు చెరువులలో, కాలువలలో కలవకుండా సరైనా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫి రెన్స్‌కు మున్సిపల్ కమిషనర్లు హన్మంత రెడ్డి, రమాదేవి, శ్రీనివాస రెడ్డి, మున్వర్ అలీ,ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు, తదితరులు హాజరైనారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
శనివారం,
నవంబర్ 22 2025
కరీంనగర్



# హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహాన్‌కి ఘన సన్మానం

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక): నవంబర్ 21

హుజూర్ నగర్ కోర్టు సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జిగా పని చేసి పదోన్నతి పై సూర్యాపేట మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా పదవి బాధ్యతలు చేపట్టి ఈరోజు హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా కోర్టుకి ఇంచార్జ్ న్యాయమూర్తిగా వచ్చిన డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహాన్‌కి హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల బొకేల తో గజమాలతో ఘనంగా సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి డాక్టర్ ఎం రాధా కృష్ణ చౌహాన్ మాట్లాడుతూ జిల్లా పరిధి లో అదనపు జిల్లా న్యాయమూర్తిగా పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తన పరిధిలో కక్షీ దారులలందరికీ సత్వర న్యాయం అందించడం కోసం తన వంతు



కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అయెూషా షరీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సాముల. రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు,సీనియర్ న్యాయ వాదులు మాధవ రెడ్డి, నట్టే సత్యనారాయణ, ఎస్ రవికుమార్, చల్లా కృష్ణయ్య, కోనతం శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, కుక్కడపు సైదులు, అంబటి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల గోపాలకృష్ణ మూర్తి, ఏజిపిలు ,రేణుకాదేవి, సురేష్ నాయక్, పి పి బొబ్బా కోటిరెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణగారు, సుందర్ రాఘవ రావు, ఆర్.వి రమణా రెడ్డి, వట్టికూటి అంజయ్య, కుక్కడపు నరసింహారావు, కొట్టు సురేష్, పాలిటి శ్రీనివాస రావు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, మీసాల అంజయ్య, పి.చంద్రయ్యా, షేక్ లతీఫ్, కమతం నాగార్జున, ధూళిపాళ శ్రీనివాస రావు, వెంకటేష్ నాయక్, శ్రీను నాయక్, సైదా హుస్సేన్, పసుపులేటి వీరు,బుడిగే నరేష్, శివకుమార్ విశ్వనాథ్, సుంకరి క్రాంతి కుమార్, నాగ పాషా, గురుమూర్తి, వి యాదగిరి, మహేశ్ బాబు, సాయిరాం, రామా రావు, సతీష్, రమేష్ న్యాయవాదులు, మహిళా న్యాయ వాదులు ప్రదీప్తి , దీపికా, సంధ్యా , శృతి ,తదితర న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

– నేరేడుపల్లి, ప్రగతిసింగారం, వసంతాపూర్, కొప్పుల గ్రామాలల్లో వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయ శంకర్, భూపాలపల్లి,జిల్లా ప్రతినిది తెలంగాణ పత్రిక:( నవంబర్ 21)

శాయంపేట మండలం నేరేడుపల్లి, ప్రగతి సింగారం, వసంతాపూర్ మరియు కొప్పుల గ్రామాల ల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ. రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను



ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, పాల్గొన్నారు. ఎమ్మెల్యే ను కలిసిన పెద్దకోడెపాక గ్రామ రజక కులస్తులు శుక్రవారం ఉదయం పెద్దకోడెపాక గ్రామ మడేలయ్య రజక సంఘం నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను హన్మకొండ లోని వారి గృహంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామం లోని చాకలి రేవు కుడి చెరువు వద్ద కులదైవమైన మడేలయ్య ఆలయం నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని, శ్రీ మడేలయ్య, శ్రీ సీతల దేవత, శ్రీ ఈదమ్మ, శ్రీ వినాయకుడు, శ్రీ నంది మరియు శ్రీ శివలింగం విగ్రహాలను బహుకరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు.ం

# ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి

(తెలంగాణ పత్రిక నవంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

రైల్వే జీఎంకు ఎంపీ చేసిన విజ్ఞప్తితో నిర్మించిన రైల్వే శాఖ పంటచేలకు వెళ్లే దారి కష్టాన్ని తీర్చారంటూ.. పార్లమెంట్ సభ్యులు రామసహాయంకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక రైతులు ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ ( ఎల్ సీ నంబర్ 112) నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు.. 900 మీటర్ల మేరకు సీసీ రోడ్డును రైల్వే శాఖ పూర్తి చేసింది. నాగులవంచ, పాతర్లపాడు గ్రామాల రైతులు కాజీపేట– విజయవాడ మూడో రైల్వే లైన్ కోసం తమ వ్యవసాయ భూములు ఇచ్చారని, ఈ లైన్



తర్వాత వారి పంట పొలాలకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నారని ఎంపీ గతంలో రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. సిసి రోడ్డు నిర్మించాల్సిందిగా సూచించారు. దీంతో స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ రైల్వే శాఖ నిధులతో మూసేసిన రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్ఎస్పి మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి చేయించారు. ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి.. రోడ్డు సౌకర్యం కల్పించడం పట్ల స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడపా వెంకట రామ నరసయ్య, రైతులు, స్థానికులు నెల్లూరి రమేష్, వంకాయలపాటి వెంకటరమణ, ఎల్లంపల్లి నాగేశ్వర రావు, అమరబోయిన బసవయ్య, కొల్లా సైదులు, తోట వెంకటరావు, మోరంపూడి బాబు, వేటుకూరి నాగేశ్వరరావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎంపీ రఘురాం రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కట్లకుంటలో జాతీయ గీతాలపనకు ఎనిమిదో వసంతం

– కట్లకుంట దేశానికి ఆదర్శం.

మేడిపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 21

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో నిత్య జాతీయ గీతాలపన కార్యక్రమం ఎనిమిదో సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ప్రతిరోజూ ఉదయం గ్రామస్తులు కలిసి జాతీయ గీతం ఆలపించడం ద్వారా దేశభక్తి, క్రమశిక్షణ, సమైక్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న ఈ కార్యక్రమం ఇప్పుడు మొత్తం రాష్ట్రానికి స్ఫూర్తి మారుతోంది. ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ "కట్లకుంట గ్రామం ప్రతిరోజూ జాతీయ గీతాన్ని ఆలపించడం దేశానికి ఆదర్శం. ఇలాంటి కార్యక్రమం దేశవ్యాప్తంగా విస్తరించాలి. ప్రశాంత్



రెడ్డి ప్రారంభించిన ఈ ఉద్యమం ఎంతో గొప్పది. నన్ను ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు గ్రామస్తులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. నేను ఎక్కడ డ్యూటీలో ఉన్నా, ప్రతి సంవత్సరం ఈ జాతీయ గీతాలపన కార్యక్రమానికి తప్పకుండా వస్తాను" అని తెలిపారు. ACP ప్రశాంత్ రెడ్డి వారి స్ఫూర్తితో ఎనిమిదేళ్లుగా క్రమం తప్ప కుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జాతీయ గీతం పాడడం ద్వారా పిల్లల్లో దేశభక్తి పెంపొందు తోందని, గ్రామస్తుల్లో ఐక్యత బలపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం కట్లకుంటకే కాదు, తెలంగాణ రాష్ట్రానికి, దేశవ్యాప్తం గా గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంపై ప్రశంసలు కురిపిస్తూ, దీన్ని ఒక మహత్తర సామాజిక మార్పు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువత ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

# వికలాంగులకు సొంత నిధులతో ఉచిత ట్రై సైకిళ్ల పంపిణీ

– టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, నవంబర్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో శుక్రవారం వికలాంగులకు చంద్రన్న భరోసా ఉచిత ట్రై సైకిల్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఇస్రోజి వాడి గ్రామానికి చెందిన, కదారి లింగం, కామారెడ్డి హరిజనవాడకు చెందిన రాజు వీర్ సింగ్, 36 వార్డ్‌కి చెందిన కుమ్మరి సుమలత, వికలాంగులకు పంపిణీ చేయడం జరిగింది,గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో,మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ళ అంజయ్య, నిమ్మ విజయ్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు, ఊర్దొండ రవి, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,పిడుగు మమత సాయిబాబా, శంకర్ రావు,గడ్డమీది మహేష్, మామిల్ల రమేష్, సబ్బాని హరికృష్ణ, రంగ రమేష్, నవీన్,



యూత్ నాయకులు, ఇమ్రాన్, బల్ల శ్రీనివాస్, కిరణ్, నర్సుల మహేష్, మున్నా, శశి, గౌస్, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ గారు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– నవంబర్ 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, శుక్రవారం రోజున గూడూరు మండలం, దామం వంచ గ్రామం, చక్రు తండాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహాలకు లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి, మహబూబా బాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ పూజ కార్యక్రమాలు నిర్వహించి, గృహ ప్రవేశాలు చేయించారు. సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మరిన్ని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు పథకాన్ని విస్తరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలకొండ సత్యం పార్థివ దేహానికి నివాళులు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి నవంబర్ 21:(తెలంగాణ పత్రిక):–

అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన కలకొండ సత్యం (49) అనారోగ్యంతో నిన్న సాయంత్రం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న. మిర్యాలగూడ గౌరవ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అడవిదేవులపల్లి కి చేరుకొని సత్యం పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. వారి వెంట దుర్గంపూడి నారాయణ రెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, కొత్త మద్రెడ్డి, కుర్ర శ్రీను నాయక్, బండి వెంకటేశ్వర్లు, షేక్ బాబు, జాని పకిర నాయక్, కుర్ర భీమా నాయక్, బొమ్మర బోయిన గోపాలకృష్ణ, మస్తాన్, రామకోటి నాయక్, బాల నాయక్ తదితరులు ఉన్నారు.

# పాఠశాల ప్రహరీకి రూ.20 లక్షల నిధులు మంజూరు

ముధోల్: 21 నవంబర్ (తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల తెలుగు, ఉర్దూ మీడియం పాఠశాల ప్రహరీకి నిధులు మంజూరై నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి తెలిపారు. శుక్రవారం భైంసా పట్టణంలోని ముధోల్ నియోజక వర్గ ఇంచార్జి భోస్లే నారాయణరావు పటేల్ చేతుల మీదుగా ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 20లక్షల ప్రొసీడింగ్ కాపీని మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎస్.కే నజీమ్‌కు అందజేశారు.గత మూడు సంవత్సరాలు గా పాఠశాలకు ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులకు ఎదుర్కొన్నార న్నారు. ఈ విషయాన్ని ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి భోస్లే నారాయణరావు పటేల్ దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరయ్యాయన్నారు.ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, నారాయణరావు పటేల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విద్య అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.

# కళ్యాణ మండప నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

కామారెడ్డి ,నవంబర్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రాంగణం లో కళ్యాణ మండపం నిర్మాణానికి కామారెడ్డి శాసన సభ్యులు కాటేపల్లి వెంకటరమణా రెడ్డి శుక్రవారం భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలు అభివృద్ధి కావాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు తన సొంత నిధులతో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఆలయాల అభివృద్ధి తమ లక్షణంగా ముందుకు వెళ్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## టెలిఫోన్ డైరెక్టర్ ఇమామ్ బాయ్ ఆధ్వర్యంలో ఉమ్మినేని కృష్ణ జన్మదిన వేడుకలు వైభవంగా




(తెలంగాణ పత్రిక నవంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

టెలిఫోన్ డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ జన్మదిన వేడుకలు పొంగులేటి క్యాంప్ ఆఫీసులో టెలిఫోన్ డైరెక్టర్ ఇమామ్ బాయ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఒంటికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, అల్లిపురం నాగేశ్వరరావు, చల్లా రామకృష్ణారెడ్డి, చిన్నపంగు ఉపేందర్, చింతమల్ల గురుమూర్తి, కంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, కరాటే వేణు, ఎయిర్టెల్ నరసింహారావు, విప్లవ్ కుమార్, నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఉమ్మినేని కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేసి ఆయన ఆరోగ్యసుఖాలు, ఆయురారోగ్యాలు కోరుకున్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**– మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– నవంబర్ 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని కొండూరు గణనాథం, హెూంగార్డు రాజపేట సతీష్ లు ఇటీవలే మృతిచెందగా, వారిరువురి గృహాలకు వెళ్లి,వారిరువురి చిత్రపటాలకు నివాళులర్పించి న మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్. వారితోపాటు మహబూబాబాద్ జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి, మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్ములు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లా నాయకులు బుదుగే సతీష్, మండల నాయకులు ఓర్సు బిక్షపతి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండి. రసూల్, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్, రాసమల్ల రాములు, డాక్టర్ ఓర్సు రాజేందర్, నాగేల్లి వీరస్వామి, కాంతా చారి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వాములకు ప్రతినిత్యం అన్నదానం

**– అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు**



కామారెడ్డి, నవంబర్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

శుక్రవారం నుండి జనవరి 14 వరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలదారులకు ప్రతిరోజు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం పెట్టబోతున్నట్లు సమితి ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకుశుక్రవారం అయ్యప్ప స్వామి వారి మండల పూజా మహెూత్సవములు మొదటి రోజు స్వామివారి కార్యక్రమం మరియు 36వ మండల పూజ మహెూత్సవం మహా చండీయాగం నిత్య అన్నదానం కార్యక్రమం అయ్యప్ప స్వాములకు జరుపబడును ఇట్టి కార్యక్రమము స్వామి అయ్యప్ప సేవా సంఘం మరియు అయ్యప్ప సేవా సమితి వారు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో కైలా శ్రీనివాసరావు ఆలయ కమిటీ అధ్యక్షులు నస్కంటి శ్రీనివాస్ కార్యదర్శి గోనే శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం రమేష్ అన్న ప్రసాద్ సేవా సమితి అధ్యక్షులు విశ్వనాథుల రాజేందర్ కూర శ్రీనివాస్ పబ్బ వేణు పంపరు లక్ష్మణ్ మోర్తూరు శ్రీనివాస్ మొగిలిపల్లి భూమేష్ నీలరాజు యాద అంజయ్య నర్సింలు నక్క శ్రీనివాస్, వెంకటేష్ శ్రీనివాస్ అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు గిరి ప్రసాద్ సంస్మరణ సభ నేతలు, పాత్రికేయుల నివాళులు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 21 తెలంగాణ పత్రిక





పటాన్‌చెరువు నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో జర్నలిస్టు గిరి ప్రసాద్ సంస్మరణ సభ రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, గిరి ప్రసాద్ మిత్రులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ "గిరి ప్రసాద్‌తో నాకు దాదాపు 20 ఏళ్ల అనుబంధం ఉంది. తనకు ఎంత బాధ ఉన్నా ముఖంలో ఎప్పుడూ చూపించకుండా చిరునవ్వుతో పలకరించేవాడు. జర్నలిస్టు వృత్తిలో అలాంటి వారు చాలా అరుదు" అని తెలిపారు. గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ "జర్నలిస్టు పని కత్తి మీద సాము లాంటిది. ఎన్నో ఒత్తిడులు, బెదిరింపులు ఎదురైనా అందరి మనసులు గెలుచుకున్న గిరి గొప్ప మనస్తత్వం కలవాడు"అని గుర్తు చేసుకున్నారు. డీఎస్పీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ "సమాజానికి సేవ చేసే పోలీసుల వృత్తి, జర్నలిస్టుల వృత్తి ఒకటే. అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా వార్తల కోసం పరుగు తీస్తుంటారు. ఎప్పుడు తిన్నారో కూడా తెలియదు. అందుకే ప్రతి జర్నలిస్టు రోజుకు కనీసం ఒక గంట అయినా వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యం బాగుంటే కుటుంబం కూడా సంతోషంగా ఉంటుంది" అని సూచించారు. పలువురు జర్నలిస్టు నాయకులు గిరి ప్రసాద్‌తో తమ 20 ఏళ్ల అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. తక్కువ వయస్సులో హార్ట్ ఎటాక్ వల్ల మరణించడం తీవ్ర వేదన కలిగించిందని వారు పేర్కొన్నారు. 2008 నుంచి ఎమ్మెల్సీ, డీజీకేబుల్, మోజో టీవీ, హెచ్ఎంటీవీ వంటి వివిధ మీడియా సంస్థల్లో పనిచేసిన అనుభవాన్ని, అతని స్నేహశీలి స్వభావాన్ని, ఎవరితోనూ విభేదాలు పెట్టుకోని మానవతా దృక్పథాన్ని స్మరించుకున్నారు. జర్నలిస్టు గిరి మరణం నియోజకవర్గ పాత్రికేయ వర్గాలకు తీరని లోటు అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రెడ్డి, తొంట అంజయ్య, టెంపుల్ చైర్మన్ సుధాకర్ యాదవ్, శశిధర్ రెడ్డి, నరసింహారెడ్డి, మేరాజ్ ఖాన్, సీనియర్ పాత్రికేయులు సుధాకర్, ఖాన్, మెట్టు శ్రీధర్, బంధం కొమ్ము సాయి, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బి సి డి ఉపవర్గంలో ఉన్న ముదిరాజ్ కులాన్ని బిసి ఏ జాబితాలో చేర్చాలి

**– పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాహసిల్దార్ రాజేశ్వరరావుకు అందజేసిన ముదిరాజ్ నాయకులు....**

**– ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ..**

నర్సంపేట /దుగ్గొండి నవంబర్ 21 తెలంగాణ పత్రిక





ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవం సందర్భంగా, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాలతో, జిల్లా అధ్యక్షులు, పొన్నం మొగిలి ముదిరాజు ఆధ్వర్యంలో, దుగ్గొండి మండలంలో శనివారం రోజు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన 13 మత్స్య సహకార సొసైటీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ గిర్నిబావి నుండి దుగ్గొండి వరకు నిర్వహించారు. దుగ్గొండి మండలంలో పలు గ్రామాల నుంచి వందలాది మంది మత్స్యకారులు, ముదిరాజ్ కులస్థులు మత్స్యకార దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం నుంచి పలు గ్రామాల్లో బైక్ ర్యాలీలు, జెండా ఆవిష్కరణలు జరిగాయి. గిర్నిబావి వద్ద ఒక్కచోట చేరిన వందలాది వాహనాలపై నినాదాలతో భారీ ర్యాలీగా మండల కేంద్రానికి చేరుకున్నారు. ముదిరాజ్ మహాసభ జండాని ఎగరవేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో దాదాపు 26 లక్షల మంది ఉన్న ముదిరాజ్ సమాజం జనాభా బలానికి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ–డీ ఉపవర్గంలో ఉన్న ముదిరాజ్‌ను బీసీ–ఏ జాబితాలో చేర్చి రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించాలి. రుణమాఫీ, చేపల విత్తనాల సకాల సరఫరా, రిజర్వాయర్లలో స్థానిక సొసైటీలకు ప్రాధాన్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం వంటి ఆర్థిక హామీలను వెంటనే అమలు చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవుల్లో మాకు అధికంగా అవకాశాలు ఇవ్వాలి" పల్లెబోయిన అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ మాట్లాడాతు ఇటీవల కురిసిన వర్షాలకు ముదిరాజ్‌లు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తుపాను ప్రభావంతో నష్టపోయిన మత్స్యకారులకు తక్షణ ఆర్థిక సాయం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల జీవన ఉపాధి పునరుద్ధరణకు పునరావస చర్యలు చేపట్టాలన్నారు నష్టం పై జిల్లా అధికారుల నిష్పక్షపాత వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి మత్స్యకార కుటుంబాలకు ఆసరాగా నిల్వాలని కోరారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు శ్రీ పొన్నం మొగిలి ముదిరాజ్ మాట్లాడుతూ. ముదిరాజ్ కులస్థులు పార్టీలకతీతంగా జాతి ప్రయోజనాల కోసం ఐక్యంగా ముందుకు రావాలన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ అవకాశాల్లో పూర్తి స్థాయిలో నిర్లక్ష్యానికి గురవుతు న్నామన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో "మనమెంతో. మనకు అంతా" అనే నినాదాన్ని నిజం చేయడానికి నిరంతర పోరాటం సిద్ధంగా ఉండాలని శ్రీ పొన్నం మొగిలి ముదిరాజ్ పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుని తాహసిల్దార్ రాజేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు. 13 మత్స్య సహకార సొసైటీల అధ్యక్షులు, కార్యదర్శులు, వేలాది మంది మత్స్యకారులు ఈ ఐక్యతా ప్రదర్శనలో పాల్గొన్నారు. చెరువుల ఆక్రమణతో ముదిరాజులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. నిరుద్యోగులైన ముదిరాజ్ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజు ఎన్ఆర్ఐ రాష్ట్ర కన్వీనర్, జిల్లా నాయకులు శ్రీ పొన్నం మొగిలి ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు శ్రీ నీరటి సదానందం ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె రమేష్ ముదిరాజ్ మండల అధ్యక్షులు ముత్యాల స్వామి, మండల ఉపాధ్యక్షులు జిల్లా నాయకులు గిన్నె భాస్కర్, నేదురు రాజేందర్, వరంగంటి తిరుపతి, దండు చిరంజీవి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు, ఈర్ల నరేష్, గొర్రె రామకృష్ణ వరంగాంటి కుమార స్వామి, మంద బిక్షపతి, దండు నరసయ్య,మంద యువరాజు, కీసరి రాకేష్, ఈర్ల రమేష్,కోలువుల సాంబయ్య, తౌటి రవి, మరి వివిధ గ్రామాల నుండి కుల పెద్దలు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉస్మాన్ నగర్‌లో స్వల్ప ఉద్రిక్తత - కూల్చివేతల పై రాస్తారోకో, మున్సిపల్ కమిషనర్‌పై తీవ్ర విమర్శలు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 21 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఉస్మాన్ నగర్ ప్రాంతంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. లంచాలు తీసుకుంటూ బిల్డర్లకు సహకరిస్తూ, పేదవారి ఇళ్ల నిర్మాణాలను అన్యాయంగా కూల్చివేస్తున్నారనే ఆరోపణలతో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్‌పై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చివేతలు కోర్టు స్టే ఆర్డర్‌ను ఉల్లంఘించి నిర్వహించారని బాధితులు ఆరోపించారు. స్టే ఉన్నప్పటికీ అధికారులే నిర్లక్ష్యంగా చర్యలు తీసుకోవడం తీవ్ర అన్యాయమని వారు పేర్కొన్నారు. కూల్చివేతల ప్రాంతంలోనే రోడ్డు మీద రాడ్లు, ఇనుప వస్తువులు వేసి రాస్తారోకోకు దిగిన నిరసనకారులు ఏకపక్ష నిర్ణయాలతో పేదవారి పై దాడి జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కమిషనర్ స్వయంగా అక్కడికి రావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా "కమిషనర్ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారులతో చర్చలు జరిపి పరిస్థితిని శాంతింపజేశారు. అనంతరం తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట కూడా బాధితులు బైఠాయించి నిరసనను కొనసాగించారు.

## సిఐటీయూ మండల కమిటీ ఎన్నిక కన్వీనర్‌గా యాకన్న

డోర్నకల్ నవంబర్ 21(తెలంగాణ పత్రిక)



స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం సిఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం మండల అధ్యక్షులు జినుక వీరప్పయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ ఎన్నిక జరిపి కన్వీనర్‌గా బోయిని యాకన్న, కో–కన్వీనర్‌గా అంగన్వాడి టీచర్ వెంకట్ రత్నం, సబ్యులు గా రహీం పాషా, మన్నే జ్యోతి, మూల జ్యోతి, కోల వెంకన్న, గ్రామపంచాయతీ గణేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదుపరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గునిగంటి మోహన్, సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటా ఉపేందర్, సిఐటీయూ మరిపెడ మండల కార్యదర్శి దుండి వీరన్న, బిల్డింగ్ రంగం జిల్లా నాయకుడు కొండ ఉప్పలయ్య పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, బోర్డు లబ్ధుల పంపిణీ, భద్రతా చర్యలు, ప్రమాద బీమా వంటి అంశాలపై సంఘం మరింత శ్రమించాలని సూచించారు. కొత్త కమిటీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన కన్వీనర్ బోయిని యాకన్న మాట్లాడుతూ కార్మికుల కోసం తనవంతు కృషి చేస్తానని, సభ్యత్వ విస్తరణపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నామ రాజు, వెంకన్న, కోల రవి, శ్రీను, రాంబాబు, దశరద, యాకుబ్, రాములు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా పేరిట భారీ మోసం - ఖమ్మం 1 టౌన్ పోలీసులు నిందితుడిని అరెస్ట్

(తెలంగాణ పత్రిక నవంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ప్రజలను లక్షల రూపాయలు ఎగనమట్టం పెట్టాలని చేసిన ప్రయత్నం భగ్నం ఖమ్మం: ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని భారీ మోసం చేసేందుకు పన్నిన పన్నాగాన్ని ఖమ్మం 1టౌన్ పోలీసులు ఛేదించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ప్రత్యేక బృందంతో దాడులు నిర్వహించిన ఎస్ఐ మౌలానా నిందితుడు ఆలస్యం వినయ్ కుమార్ (24)ను అదుపులోకి తీసుకొని విచారణ జరిపారు. లక్కీ డ్రా పేరుతో ప్లాట్ ఇస్తామని చెప్పి ప్రజలను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నట్టు బయటపడింది. ప్లాట్ విలువను అధికంగా చూపించి ప్రజలను నమ్మించే ప్రయత్నం విచారణలో తెలిసిన వివరాల ప్రకారంనిందితుడు తన తల్లి ఆలస్యం నాగమణి పేరు మీద చింతల అనూష (నేరడ గ్రామం - చింతకాని మండలం) నుంచి 563.24 గజాల విస్తీర్ణంలో భూమి కొనుగోలు చేసినట్టు చూపించాడు. అసలు విలువ తక్కువగా ఉండగా, బ్యాంకు రుణం ద్వారా రో. 20 లక్షలకు కొనుగోలు చేసినట్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ D.No:4990/2024 ద్వారా పేర్కొన్నాడు. అయితే వాస్తవానికి అమ్మకందారులకు కేవలం రూ. 7,00,000 మాత్రమే నగదుగా చెల్లించినట్లు విచారణలో తేలింది. స్థలంలో ప్రస్తుతం నాలుగు గదుల రేకుల షెడ్ ఉండటం నిందితుడికి మోసం చేయడంలో మరింత ధైర్యం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. "2026 సంక్రాంతి మెగా బంపర్ ఆఫర్" పేరుతో భారీ మోసం 2024 అక్టోబర్ నెలలో "500 రూపాయలకే 563 గజాల ప్లాట్ (విలువ సుమారు 30 లక్షలు)" అన్న పేరుతో పెద్ద ఎత్తున లక్కీ డ్రా



స్కీంను నిందితుడు ప్రారంభించాడు. దీని కోసం 50 పుస్తకాలు, ప్రతి పుస్తకంలో 100 టోకెన్లు, మొత్తం 5000 టోకెన్లు ప్రింట్ చేయించాడు. ఒక్కో టోకెన్ 500 రూపాయలకూ, పుస్తకం ధర 1,00,000 రూపాయలకూ నిర్ణయించి మొత్తం ?25 లక్షలు సంపాదించాలని ప్రణాళిక వేసుకున్నాడు. స్కీం ప్రచారం కోసం 13 మంది యువకులను నియమించి, ఒక్కో టోకెన్ అమ్మినందుకు ?50 కమీషన్ విధించాడు. నిందితుడు తన దగ్గర నిండుగా నమ్మకంగా మాట్లాడి, లక్కీ డ్రా పూర్తిగా నిజాయితీగా జరుగుతుందని చెప్పి ప్రజలను ఆకర్షించాడు. ఇప్పటివరకు 533 మందిని మోసగించినట్లు విచారణలో తేలింది పోలీసుల దర్యాప్తులో తెలిసిన వివరాల ప్రకారం నిందితుడు అక్టోబర్ నుండి ఇప్పటి వరకు 533 టోకెన్లు విక్రయించి 2,66,500 వసూలు చేశాడు. ఇప్పటికీ మరిన్ని టోకెన్లు అమ్మే ప్రణాళికలో ఉండగా పోలీసుల దాడితో నిందితుడి స్కీం అక్కడికక్కడే అడ్డుకట్టబడింది. పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు 27 లక్కీ డ్రా పుస్తకాలు 533 టోకెన్ రసీదులు నిందితుడి మొబైల్ ఫోన్ మోసపూరిత డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కాపీలు నిందితుడిని రిమాండ్‌కు పంపించినట్లు ఖమ్మం 1టౌన్ పోలీసులు తెలిపారు. ఇంకా మోసానికి పాల్పడిన ఇతర వ్యక్తులపై విచారణ కొనసాగుతోంది. ప్రజలకు పోలీసులు జాగ్రత్తలు సూచనలు ఖమ్మం 1టౌన్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ లక్కీ డ్రాలు, తక్కువ ధరలకు భారీ ప్లాట్లు, బంపర్ ఆఫర్లు వంటి మాటలను నమ్మకూడదని, వ్యక్తిగతంగా పరిశీలించకుండానే డబ్బులు చెల్లించవద్దని, సందేహాస్పద కార్యక్రమాలు గమనించిన వెంటనే పోలీస్ డయల్ 100 లేదా సమీప స్టేషన్‌కు సమాచారమివ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. నిందితులు - మొత్తం 14 మంది A-1: ఆలస్యం వినయ్ కుమార్ ఏ వినయ్ - వి. వెంకటాయపాలెం, రఘునాధపాలెం A-2: వీరభద్రం - కైకొండాయిగూడెం A-3: నజీర్ పాషా - ముదిగొండ A-4: ు. సందీప్ - చర్చి కాంపౌండ్, ఖమ్మం A-5: సాయి తేజ - UPH కాలనీ, ఖానాపురం హవేలీ A-6: ఓరుగంటి రాము A-7: ఇండ్ల రాజా - తనికెళ్ళ, కొనిజర్ల మండలం A-8: కోటేశ్వరరావు - వెంకటాపురం, ముదిగొండ A-9: బత్తుల వీరబాబు - తుమ్మలపల్లి, కొనిజర్ల మండలం A-10: సైదాచారి - వైరా A-11: దేవా - మంగాపురం తండా, నేలకొండపల్లి A-12: శ్రీను - అల్లిపురం A-13: పంది. వెంకన్న A-14: వెంకటేష్ ఏ వెంకీ స్వామి - నాయుడుపేట, ఖమ్మం ముగింపు భారీ లక్కీ డ్రా పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నించిన నిందితుడిని అరెస్ట్ చేయడం ద్వారా పెద్ద నష్టం తప్పించగలిగామని పోలీసులు పేర్కొన్నారు. విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని చెప్పారు.

# విద్యార్థులు శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలి కోదాడ ఎంఈఓ ఎండి. సలీం షరీఫ్

కోదాడ : నవంబర్ 21 (తెలంగాణ పత్రిక)

పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో జనవిజ్ఞాన వేదిక సారధ్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమాన్ని కోదాడ ఎంఈఓ ఎండి.సలీం షరీఫ్ పరీక్ష పత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ. విద్యార్థులలో చైతన్యం శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో చెకుముఖి పోటీ పరీక్షల ద్వారా జన విజ్ఞాన వేదిక కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెవివి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, టీవీ విశ్లేషకులు డాక్టర్ అందేసత్యం పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో సాంకేతిక పరిజ్ఞాన అవగాహనతో భవిష్యత్తును తీర్చిదిద్దుకొని దేశాభివృద్ధి కి తోడ్పడాలని కోరినారు. కోదాడ, అనంతగిరి మండలాల నుండి పాల్గొనిన 37 టీమ్లలో వివిధ కేటగిరిలో జిల్లా స్థాయికి ఎంపికైన వారికి బహుమతులు ప్రధానోత్సవం చేసినారు. ప్రభుత్వ పాఠశాలల ఇంగ్లీష్ మీడియం విభాగంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధమ, ఉన్నత పాఠశాల





కొమరబండ ద్వితీయ, తెలుగు మీడియం విభాగంలో జెడ్పిహెచ్ఎస్ బాలాజీ నగర్ ప్రధమ, జడ్పీహెచ్ఎస్ అంబేద్కర్ కాలనీ ద్వితీయ, జెడ్పిహెచ్ఎస్ బాలురావు ఉన్నత పాఠశాల కోదాడ తృతీయ, ప్రైవేటు పాఠశాలల విభాగంలో తేజా విద్యా నిలయం ప్రధమ, జయ స్కూల్ ద్వితీయ, రెసిడెన్షియల్ స్కూలు విభాగంలో టీజీ ఎంఆర్ఎఫ్ బాలికలు కోదాడ ప్రధమ, ఆశ్రమ పాఠశాల బాలాజీ నగర్ ద్వితీయ, అనంతగిరి మండలం నుండి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఇంగ్లీష్ మీడియం జడ్పిహెచ్ఎస్ శాంతినగర్ ప్రధమ, జడ్.పి.హెచ్.ఎస్ గొండ్రియల ద్వితీయ, తెలుగు మీడియం విభాగం నుండి జడ్పీహెచ్ఎస్ పాలారం ప్రధమ, జడ్.పి.హెచ్.ఎస్ అనంతగిరి ద్వితీయ స్థానాలు పొందడం జరిగింది. నవంబర్ 28వ తేదీన సూర్యాపేట లో జిల్లా స్థాయి పోటీ పరీక్షకు హాజరు కావలసి ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర శాఖ సభ్యులు ఎస్ కె.జాఫర్, పూర్వ జిల్లా అధ్యక్షులు డిఎన్ .స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బడుగుల సైదులు, రాపర్తి రామ నరసయ్య, దండాల మధుసూదన్ రెడ్డి మండల కన్వీనర్ ఎం . జానకి రాములు , ఎస్ కె. ఖాజా మియా, మండల స్థాయి సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ రావాలని ముడుపు కట్టిన గడ్డం వంశీకృష్ణ

**- నేడు ముడుపును చెల్లించుకున్న ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**

గొల్లపల్లి నవంబర్ 21 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం, గ్రామంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ శు క్రవారం రాఘవపట్నంలోని శ్రీ హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి పురోహితుల ఆశీర్వదించారు. దేవాలయ సందర్శనకు గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, ఆది సంఖ్యలో హాజరై ఎంపీకి స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధి పనులు, గ్రామ అవసరాలు, ప్రజా సమస్యలపై స్థానికులు ఎంపీ తో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ "అభివృద్ధి తీసుకోవడమే నాలక్ష్యం. ప్రజల అభ్యర్థనలు ఎప్పుడూ ప్రాధాన్యంగా పరిగణిస్తాం" అని తెలిపారు. అలాగే మాట్లాడుతూ "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం



రావాలని ఈ ఆంజనేయ స్వామి కి అప్పట్లో ముడుపు (కంకణం) కట్టుకున్నాం. ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. ఈ రోజు ముడుపు చెల్లించుకున్నాం. దేవాలయ అభివృద్ధి కోసం నా ఎంపీ నిధుల నుండి నిధులు కేటాయిస్తాను" అని ప్రకటించారు. గ్రామ ప్రజలు ఎంపీ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వం సహకారంతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు అంతరం చిలువ్వకోడూర్ ప్రజా పరిషత్ పాఠశాలలు బాల బాలికలకు విశాఖ చారిటేబుల్ ట్రస్ట్ నుంచి 50




బెంచీలు అందజేశారు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రధాన ఉపాధ్యాయులు కోరగా త్వరలోనే అన్ని వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మమ్మద్ అబ్దుల్లా మాజీద్ ,ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ బాయ్ ,విశాఖ చారిటేబుల్ ట్రస్ట్ సభ్యులు సూర్య నారాయణ, అమ్మ ట్రస్ట్ చైర్మన్ గట్ల స్రవంతి, మండల విద్యాధికారి చెరుకు రాజన్న, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్కల్ బీరన్న దేవాలయ విగ్రహాలకు రూ.1,00,116 విరాళాన్ని అందజేసిన ఎన్నారై కర్ర హరిన్ రెడ్డి

వీణవంక ప్రతినిధి, నవంబర్ 21 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ బీరన్న దేవాలయంలో విగ్రహాల ప్రతిష్టాపన కోసం కురుమ కులస్తులు, అదే గ్రామానికి చెందిన కర్ర గోపాల్ రెడ్డి వారసుడు ఎన్నారై, కర్ర హరిన్ రెడ్డిని ఆర్థిక విరాళం కోరగా, వెంటనే స్పందించిన కర్ర హరిన్ రెడ్డి విగ్రహ ప్రతిష్టాపనకు 1,00,116 రూపాయలను ఆర్థిక విరాళాన్ని అందజేశారు. దైవ సంకల్పానికి అడగగానే బారీ ఆర్థిక విరాళాన్ని అందజేసినందుకు కురుమ కులస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల అధ్యక్షులు బుడిగె బీరయ్య, బుడిగె సదయ్య, పిక్కల సమ్మయ్య, చీరే రాములు, అమ్మ ప్రభాకర్, నరిగే సదయ్య కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డీఈవో ఎంఈఓ ఆధ్వర్యంలో నానో యూరియా పై అవగాహన ర్యాలీ

నిర్మల్ రూరల్ మండల్ రిపోర్టర్ నవంబర్ 21( తెలంగాణ పత్రిక)





నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలో డిఇఓ ఎంఈఓ ఆధ్వర్యంలో శు క్రవారం నానో యూరియా, డిఏపి పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పంటలకు ఎక్కువ మోతాదులో కెమికల్స్, ఫర్టిలైజర్ మందులను ఉపయోగించడం ద్వారా ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎక్కువ కెమికల్స్ ఉపయోగించకుండా నానో యూరియా ఉపయోగించడం వల్ల పంట దిగుబడి పెరగడమే కాకుండా, ప్రజలకు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉండదని ఈ సందర్భంగా పలువురు వక్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విడిచి పెద్దలు రైతులు జిపి సెక్రెటరీ గ్రామస్తులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేఖ పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై అశోక్



లోకేశ్వరం నవంబర్ 21 ( తెలంగాణ పత్రిక):

సమాజంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని లోకేశ్వరం ఎస్ఐ అశోక్ హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా శుక్రవారం మండల కేంద్రంలో గ్రామస్తులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయకులకు అభిమానులు ఉండడం సహజమేనని కానీ ఆ అభిమానం హద్దు మీరితేనే ప్రమాదం అన్నారు. అభిమానం మాటున చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కేసులో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. నాయకులు కూడా తమ అనుచరులను రెచ్చగొట్టే ప్రయత్నం చేయకుండా సామరస్యంగా ముందుకు వెళ్లేలా సూచించాలని కోరారు. రాజకీయాల్లో వివిధ పార్టీల మధ్య గెలుపోటములు సహజమేనని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కక్ష సాధింపులకు పాల్పడకుండా ఉండాలని ప్రజలకు సూచించారు. యువత గంజాయి,మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా తోటి వారికి ఆదర్శంగా నిలిచేవిధంగా తరచూ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వివిధ సందర్భాల్లో పోలీసులు కేసులు చేదించే క్రమంలో సీసీ కెమెరాల పాత్ర క్రియాశీలకంగా మారిందని దీనికోసం మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు దార్వాడి కపిల్, జైసాగర్ రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈగల రాములు గురుస్వామి 18వ మెట్టు మహాపడి పూజ

**- పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**- మినీఫంక్షన్ హాల్ ను అభివృద్ధి చేస్తాం**



ఇబ్రహీంపట్నం నవంబర్ 21 (తెలంగాణ పత్రిక)

మినీ ఫంక్షన్ హాల్ ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్లో బ్రహ్మశ్రీ బి.వి.రమణ గురుస్వామి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ ఈగల రాములు గురుస్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తి భావంతో కఠినమైన అయ్యప్పస్వామి మాల ధరించి దీక్షలు చేపట్టడం,అందులో భాగంగా ఈగల రాములు గురుస్వామి 18 వసారి మాల ధరించి మహా పడిపూజ ఇంత పెద్ద ఎత్తున చేపట్టడం నిజంగా సంతోషించ దగ్గ విషయమన్నారు. అదేవిధంగా అంబేద్కర్ నగర్‌లో అసంపూర్తిగా ఉన్న మినీ ఫంక్షన్ హాల్ను ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్,వైస్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు,బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శివ కుమార్,మాజీ కౌన్సిలర్లు భర్తకి జగన్,ఆకుల యాదగిరి పలువురు అయ్యప్ప గురు స్వాములు నాయకులు ప్రజాప్రతినిధిలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎన్నికైన ఎల్ఎండి హై స్కూల్ విద్యార్థిని

తెలంగాణ పత్రిక నవంబర్ 21 కరీంనగర్ ప్రతినిధి



జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి 17 సంవత్సరాల వయస్సు గల బాలికల మంచి ప్రతిభను కనబరిచి స్థానిక ఉన్నత పాఠశాల ఎల్ఎండి కాలనీలో పదవ తరగతి చదువుతున్న గంధం అంజలి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పిటి బన్సీలాల్ తెలిపారు ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు షమీం నాజ్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పరంకుశం శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం సిఆర్పిలు విద్యార్థిని విద్యార్థులు ఇరువురిని అభినందించారు అభినందించారు.

## పాఠశాలలో కలర్ ఫుల్ గా ఎల్లో డే




ముధోల్: 21 నవంబర్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో కలర్ ఫుల్ గా ఎల్లో డేను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి పసుపు రంగు బట్టలను ధరించి ఉల్లాసంగా ఉత్సాహంగా ఆట, పాటలు పాడుతూ సంతోషంగా ఎల్లో డే ను నిర్వహించారు. తరగతి గది లో బోర్డు పై ఎల్లో కలర్ లో వాచ్, పండ్లు, జంతువులు, నక్షత్రాలు, మోటరు వెహికల్ ఫోటోలను ప్రదర్శించారు. కాగితంతో ఎల్లో కలర్‌లో ఆట వస్తువుల ను తయారు చేసి ఆడుకున్నారు. దీంతో విద్యార్థుల్లో ఆలోచనలు భావాలు, చక్కని నైపుణ్య అభివృద్ధికి సహాయ పడతాయని పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు.

## సిరిసిల్లలో 23న జరిగే జాతీయ మానవ హక్కుల సమావేశంను విజయవంతం చేయండి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 21

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ సిరిసిల్లలో జాతీయ మానవ హక్కుల కమిటీ సర్వసభ్య సమావేశం నవంబర్ 23, సిరిసిల్ల ఆర్యవైశ్య భవనంలో ,జరిగే సమావేశానికి ప్రతి గ్రామం నుండి మేధావులు, విద్యావంతులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ హెచ్ ఆర్ సి, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య రావడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ఆర్ సి సభ్యులు తీగల మల్లికార్జున్, యెల్లె బాలకృష్ణ, మేరుగు నాగభూషణం, బియ్యంకార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్ల ఆండాలు

దేవరుప్పుల, నవంబర్ 21 (తెలంగాణ పత్రిక):



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్ల ఆండాలు కోరారు. శుక్రవారం మండలం లోని ధర్మ గడ్డ తండాలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులందరూ వడ్లను ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. తేమ శాతం లేకుండా కల్లాల వద్దనే ఆరబెట్టుకుంటే వెంటనే కాంటాలు పూర్తవుతాయన్నారు. రెండు మూడు రోజుల్లోనే తమ ఖాతాల్లో ప్రభుత్వ డబ్బు జమ అవుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించి వెంట వెంటనే కాంటాలు పూర్తయ్యేలా చూడాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల ఐకెపి ఎపిఎం గూడెల్లి సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి అనిల్, సీసీలు వసంత, సోమ నారాయణ వివో ఏ దేవేందర్, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

- నవంబర్ 26న మండల కేంద్రాల్లో ప్రదర్శనలు ధర్నాలను జయప్రదం చేయండి...
- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు...

నర్సంపేట/దుగ్గొండి నవంబర్ 21 తెలంగాణ పత్రిక



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న దేశ వ్యాప్తంగా జరుగు మండల కేంద్రంల ముందు ధర్నా కార్యక్రమలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు కోరారు గిర్నిబావిలో తెలంగాణ రైతు సంఘం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పుచ్చ కాయల కృష్ణారెడ్డి కుశరాజు చెల్వార్ మొగిలి అధ్యక్షతన జరిగిన కార్మిక కర్షకమండల సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు తన ఉపన్యాసం కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాల ను పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వము ప్రజలను మతం మత్తులో ముంచి ప్రజల ఆస్తులను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అంటకట్టుతున్నది దీంతో దేశంలో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయి దేశ సంపదలో నూటికి ఒక శాతంగా ఉన్న కోటీశ్వరుల చేతిలో 60 శాతం సంపద పోగు పడగా అట్టడుగున ఉన్న 50 శాతం ప్రజల చేతులలో నూటికి మూడు రూపాయలు మాత్రమే ఉన్నాయి ఈ విధంగా పెరుగుతున్న తీవ్రమైన అసమానతలతో ప్రజలు తీవ్రమైన ఇక్కట్లపాలవుతున్నారు విద్యా వైద్యం రంగాలను ప్రైవేటు వ్యక్తులలో పెట్టడం కేంద్ర ప్రభుత్వం ఈ రంగాలకు రోజురోజుకు నిధులు తగ్గించడంతో ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యాసంస్థలు దవాఖానాలు అసౌకర్యలతో కునారీలుతున్నాయి ఈ స్థితిలో ప్రజలకు సరైన సేవలు అందించలేకపోతున్న పరిస్థితి ఉంది దీనితో విద్యా వైద్య రంగాలలో ప్రైవేట్ రంగ సంస్థలు ప్రజల్ని తీవ్రంగా దోపిడీ చేస్తున్నాయి ఈ విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే మార్చుకొని ప్రజా అనుకూల విధానాలను అమలు చేయాలి కేంద్ర ప్రభుత్వము గత ఐదు సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు చట్టాలను విరమించుకుంటున్నానని రాతపూర్వకంగా రైతు సంఘం నాయకులకు హామీ ఇచ్చినప్పటికీ మాటమీద నిలబడకుండా పరోక్షంగా అదేవిధానాల ను అమలు చేస్తూ రైతాంగాన్ని దివాలా తీయిస్తు డాక్టర్ స్వామినాధన్ కమిషన్ సిఫారసుల కనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు చట్టం తేకుండా రైతాంగాన్ని దగా చేస్తున్నది కార్మికులకు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చింది ఈ లేబర్ కోడ్ లు అమలు చేసినట్టయితే కార్మికులు తీవ్రంగా ఇక్కట్ల పాలు అవుతారు కావున లేబర్ కోడులను విరమించు కొని కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి అసంఘటిత కార్మికులకు ప్రధానంగా భవననీర్మాణ కార్మికులకు తీసుకొచ్చిన బీమా రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్ట్ ఇవ్వడంతో కార్మికులను తీవ్రంగా దోపిడీ చేస్తున్నారు వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని క్రమక్రమంగా నీరుగారుస్తూ పనులపై అనేక ఆంక్షలు విధిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని నీరుకారుస్తున్నది ఈ విధానాలకు వ్యతిరేకంగా సమస్త రంగాలలో ఉన్న ప్రజానీకాన్ని సంఘటిత పరిచి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించవలసిన అవసరం ఉంది అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరుగు ప్రదర్శనలు ధర్నాలను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు ప్రజలను అధిక సంఖ్యలో సమీకరించాలని కోరారు సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు చాగంటి వెంకటయ్య రైతు సంఘం నాయకులు అక్క పెల్లి సుధాకర్ కొంగర నరసింహ స్వామి కోడెం రమేష్ సిఐటియు నాయకులు పుట్టపాక రాజు కొండ బత్తుల కృష్ణమూర్తి చిల్వేర్ నారాయణ యారా నాగరాజు కనకమల్లు పుచ్చకాల మహేందర్ రెడ్డి గొర్రె సంజీవరెడ్డి బీరం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్

తంగళ్ళపల్లి నవంబర్ 21 తెలంగాణ పత్రిక





తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ వార్షిక తనిఖీలు నిర్వహించారు. స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు, రికార్డులు, స్టేషన్ భౌగోళిక మ్యాప్‌ను పరిశీలించి క్రైమ్ హాట్స్‌పాట్స్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.తరువాత పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులను సమీక్షించి సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. శాంతి భద్రతల అంశాలు, నేరాల స్థితిగతులను లోతుగా విచారణ చేపట్టాలి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు చేరువైన పోలీసింగ్ అవసరమని, ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు త్వరిత న్యాయం అందించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై కఠిన నిఘా పెట్టాలని, అవసరమైతే కొత్త రౌడీషీట్లు ఓపెన్ చేయాలని ఆదేశించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని ఎస్పీ పేర్కొన్నారు. క్రిటికల్, నాన్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని సూచించారు. మత్తు పదార్థాల విక్రయం వినియోగంపై కఠిన చర్యలు కొనసాగించాలని, యువతలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ప్రతిరోజూ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్‌లు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి, ఎస్ఐ ఉపేందర్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రుద్రవరంలో ఘనంగా ప్రపంచ మత్స్యకార్మికుల దినోత్సవ వేడుకలు

- ప్రతి ఏటా మధ్య మానేరు జలాశయంలో కోటి చేప పిల్లలు విడుదల చేయాలిని విజ్ఞప్తి
- జులై, ఆగస్టు నెలలో కార్మికులకు ప్రభుత్వం జీవన భృతి కల్పించాలి
- వలలు, తెప్పెలు, ద్విచక్ర వాహనాలను ఉచితంగా పంపిణీ చేయాలి

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 21, తెలంగాణ పత్రిక



ప్రపంచ మత్స్యకార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ అర్బన్ మండలం, రుద్రవరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై, పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులు మాట్లాడుతూ, ముదిరాజ్ సమాజ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని అందరూ ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. మధ్యమనేరు జలాశయం పరిధిలోని మత్స్యకార్మికుల కుటుంబాల ఉపాధిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తక్షణమే ఏటా కోటి చేప పిల్లలను విడుదల చేయాలని సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మత్స్య కార్మికులకు ఏడాదిలో జూలై, ఆగస్టు నెలల్లో ఉపాధి లేక ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందని, ఈ కష్టకాలంలో వారికి అండగా ఉండేందుకు ప్రభుత్వం జీవన భృతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు.మత్స్యకార్మికులకు అవసరమైన వలలు, తిప్పెలను ఉచితంగా పంపిణీ చేయాలని, అంతే కాకుండా చేపలను విక్రయించేందుకు రవాణా సౌకర్యం మెరుగుపడటానికి ద్విచక్ర వాహనాలను పంపిణీ చేయాలని వారు సూచించారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రుద్రవరంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే చారిత్రక తెప్పల పోటీలను ఈసారి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, మత్స్య కార్మికుల సంప్రదాయ క్రీడను ప్రోత్సహించాలని ముదిరాజ్ సంఘం నాయకులు మరియు మత్స్య కార్మికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు తునికి శంకర్, ఉపాధ్యక్షులు తునికి ప్రవీణ్, జిల్లా కోరు కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ తునికి మల్లయ్య, మండల అధ్యక్షులు తునికి నరసయ్య, జిల్లా కార్యదర్శి తునికి నరేష్, సభ్యులు సాయిరాం, అజయ్, రాము, రాజు, శంకర్, కనుక రాజు, జనార్ధన్, శ్రీకాంత్, రాజనర్సు, గణేష్, సురేష్, కనకయ్య, నరసయ్య, తునికి స్వామి, సత్యం, మహేష్, పరశురాం,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై బిజెపి బిఆర్ఎస్ లకు చిత్తశుద్ధి లేదు కాంగ్రెస్ జిల్లా నేత సాయిలి. ప్రభాకర్

పరకాల/గీసుకొండ నవంబర్ 21 తెలంగాణ పత్రిక



బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు అమలు చేసే విషయంలో బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి ఏ మాత్రం లేదని జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి. ప్రభాకర్ ఆరోపించారు ప్రభాకర్ మాట్లాడుతూ యువ నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సందర్భంగా బడుగు బలహీన వర్గాలను కలిసినప్పుడు రాజకీయంగా ఆర్థికంగా అట్టడుగున ఉన్నట్లు గుర్తించారని తెలిపారు వారికి న్యాయం జరగాలంటే బీసీలకు జనాభా పరంగా రావలసిన 42 శాతం వాటా వచ్చినప్పుడే వారు అభివృద్ధి చెందుతారనే అభిప్రానికి వచ్చారని అన్నారు దీంతో బీసీలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ కేటాయించి అమలు చేయాలని సంకల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి రెడ్డి కులానికి చెందిన వారైనప్పటికీ కుల గణన చేపట్టి జనాభా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని నిశ్చయించారని ప్రభాకర్ అన్నారు ఢిల్లీలో ఎంపీలతో ఎమ్మెల్యేలతో ఎమ్మెల్సీలతో కలిసి ధర్నాలో కూర్చుని నిరాశన తెలిపారు అన్ని రాజకీయ పార్టీలతో శాసనసభలో శాసనమండలిలో చర్చ చేసి తీర్మానం చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి మాత్రం బీసీ రిజర్వేషన్లకు ఏమాత్రం సహకరించడం లేదని అన్నారు బీసీ రిజర్వేషన్లపై నోటితో రిజర్వేషన్లు కావాలే అంటూ నొసటితో రిజర్వేషన్లు అక్కరలేదన్నట్లు బిజెపి వివరిస్తుందన్నారు ఇప్పటికైనా బిజెపి టిఆర్ఎస్ తమ ద్వంద వైఖరిలను మార్చుకొని ఈసీ రిజర్వేషన్లకు సహకరించాలని కోరారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# రైతులు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంటను సాగు చేయడం కూలీల ఖర్చు పంటకాలం తగ్గుతుంది

పరకాల నవంబర్ 21 తెలంగాణ పత్రిక

పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం మమునూరు ఆధ్వర్యంలో కేంద్రీయ పత్తి పరిశోధనా స్థానం సహాయంతో జాతీయ ఆహార భద్రత పథకం భాగంగా అధిక సాంద్రత పత్తి సాగు పైన గీసుకొండ మండలంలోని అనంతారం గ్రామంలో క్షేత్ర దినోత్సవం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్. బిందు మాధురి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి పంటను సాగు చేయడం వలన కూలీల ఖర్చు పంట కాలం తగ్గుతుందని, ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు. యంత్రాలతో పత్తి తీయడం ఈ పద్ధతిలో సాధ్యం అవుతుంది కావున రైతులు ఈ అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు చేయాలని సూచించారు. తర్వాత వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ అధిక సాంద్రతలో ప్రత్తి సాగు చేయడం వలన గులాబీ రంగు పురుగు ఉధృతి



నుండి పంటను కాపాడుకో వచ్చని, దీని నివారణకు రైతులు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని తెలిపారు. అదేవిధంగా రాబోయే సంవత్సరం ఎక్కువమొత్తంలో ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేయాలి అని కోరారు. తర్వాత కె.వి.కె సేద్య విభాగ శాస్త్రవేత్త డా. సౌమ్య మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రస్తుత దశలో ప్రత్తి పంటలో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. అలాగే ఈ వద్ధతిలో పంట కాలం తక్కువగా ఉంటుందని కాబట్టి రైతులు ప్రత్తి పంటను తీసి వేసి ఇతర పంటను వేసుకోవడం వలన ఇతర ఆదాయం పొందవచ్చునని దీని వలన రైతు ఆదాయం పెరుగు తుందని, పంట మార్పిడి కూడా అవుతుందని, ఎకరానికి మొక్కలు సంఖ్య పెరుగుతుందని తెలిపారు. తర్వాత సస్య రక్షణ విభాగం డా. రాజు శాస్త్రవేత్త గులాబీ రంగు పురుగు నివారించే పద్ధతులు, లింగాకర్షక బుట్టల పాత్ర, అధిక సాంద్రతలో సాగు చేయడం వలన గులాబీ పురుగు ఉధృతి నుండి పంటను కాపాడుకోవచ్చని సూచించారు. శాస్త్రవేత్తల బృందం రైతులు అడిగన ప్రశ్నలకు శాస్త్రీయ సలహాలను సమాధానాలు అందించారు. రైతులు బి.నరసింహారావు, డి.వెంకటేశ్వర్లు ఈ పద్ధతిలో ప్రత్తి సాగుచేయడం వలన అధికంగా దిగుబడి వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు విత్తన సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ మురళి, సేల్స్ ఆఫీసర్ నాగరాజు, సురేష్, కె వి కె ఎస్ఎస్ ఫెలోషిప్ హర్ష రెడ్డి, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాయి చంద్, ఏఈఓ అఖిల వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# అంధకారంలో ఎస్సీ కాలనీ వాసులు వెలగని విద్యుత్ దీపాలు

నవంబర్ 21 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామం ఎస్సీ కాలనీలో గత 30 సంవత్సరాలుగా విద్యుత్ సౌకర్యం లేక అవస్థలు పడుతున్న ఎస్సీ కాలనీ వాసులు గత 40 సంవత్సరముల క్రితం అప్పుడు కొనిజర్ల మండలం ఖమ్మం నియోజకవర్గం పరిధిలో ఉన్నది అప్పటి ఖమ్మం దివంగత మాజీ ఎమ్మెల్యే మంచికంటి రాం కిషన్ రావు కాలంలో పేద ప్రజలకు బలహీన వర్గాల గృహ నిర్మాణ సముదాయం ఏర్పాటు చేసి ఎస్సీలకు శాశ్వత గృహ నిర్మాణం సముదాయంలో భాగంగా ఖమ్మం దివంగత మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాలనీ పడమర నుంచి తూర్పు వరకు స్మశాన వాటికకు రోడ్డు కేటాయించారు ఆ రోడ్డుకు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి వీధి దీపాలు అప్పట్లో వెలిగాయి ఇప్పుడు కమ్ముకున్న చీకట్లు వెలగని విద్యుత్తు లైట్లు ఆరహదారి మూసుకుపోయి రోడ్డు కనిపించకుండా చెట్లు మొలిసి ఆ ప్రాంతంలోని నివసిస్తున్న ఎస్సీ కాలనీ వాసులకు రోజు చీకటిలో అంటూ పక్కనే ఉన్న ముండ్ల పొదల నుండి విష సర్పాలు క్రిమి కీటకాలు ఇండ్లలోకి చేరి భయాందోళనలకు గురవు



తున్నారు. ఈ రోడ్డుకు అప్పట్లో స్తంభాలు వేసి ఉన్నాయి ఇప్పుడు కరెంటు తీగలు లేక ఆ స్తంభాలు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కింద పడిపోతాయో అని ఆ ప్రాంత వాసులు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి శాశ్వత విద్యుత్ నిర్మాణంతో నూతన స్తంభాలు కరెంటు వైర్లు వీధి లైట్లు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రోడ్డు శుభ్రం చేసి నడిచే విధంగాఎస్సీ స్మశాన వాటిక వరకు శాశ్వత సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామ రాజకీయ నాయకులు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే నిధులతో శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్సీ కాలనీవాసులు వేడుకుంటున్నారు.

**విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ ని వివరణ కోరగా**

పెద్దగోపతి సబ్ స్టేషన్ ఏఈ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో కరెంటు స్తంభాల గురించి మాకు సమాచారం లేదని ఒకవేళ వస్తే విద్యుత్తును పునరుద్ధరించడానికి మాకు ఎలాంటి ఇబ్బంది లేదని ఈ విద్యుత్ సమస్య చిన్నగోపతి గ్రామపంచాయతీ గ్రామ సభలో తీర్మానం చేసి సంబంధిత విద్యుత్తుకు కావలసిన ఎస్టిమేషన్ వేసి, గ్రామపంచాయతీ నిధుల నుండి కానీ, ఎమ్మెల్యే, ఎంపీల నిధుల నుండి కానీ జిల్లా పరిషత్ నిధులు నుండి కానీ గ్రామపంచాయతీ నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారం దిశగా చొరవ తీసుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుందని విద్యుత్ శాఖకు అవకాశం లేదని గ్రామపంచాయతీ నిధుల నుండి నిధులకు కేటాయిస్తే విద్యుత్తుకు కావలసినటువంటి విద్యుత్ సామాగ్రితో వెంటనే పనులు మొదలుపెట్టి విద్యుత్ పునరుద్ధించడానికి వీలవుతుందని పెద్దగోపతి విద్యుత్ ఏఈ తెలిపారు

## స్థానిక ఖమ్మం 1 టౌన్ నందు ఉన్న సమస్యల పై మునిసిపల్ కమీషనర్ ను కలిసిన 1 టౌన్ బీజేపీ నాయకులు

(తెలంగాణ పత్రిక నవంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరం లోని 1వ పట్టణం నందు ఉన్న ప్రధాన సమస్యలపైన భారతీయ జనతాపార్టీ 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన ఖమ్మం మున్సి పాలిటీ కార్యాలయంలో కమీషనర్ శ్రీ అభిషేక్ ఆగస్త్య ఐఏఎస్ అధికారిని కలిసి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. అనునిత్యం రద్దీ వాతావరణం వలన నగర విస్తరణలో భాగంగా ముఖ్యమైన ప్రదేశం అయిన ముస్తఫానగర్ గుర్రాల బొమ్మ సెంటర్ నందు రోడ్డు మార్గసూచికలు, (సైన్ బోర్డు) లు స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ లేకపోవటం వలన భారివాహనాల తిరుగు క్రమంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నవి . అంతేకాక స్థానిక 23, 24 డివిజన్ లకు అనుసంధానంగా ఉన్న ఏఎస్ఆర్



గవర్నమెంట్ జూనియర్ కళాశాల వద్ద కూడా స్పీడ్ బ్రేకీ లు లేకపోవుట కూడా పిల్లలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే 41వ డివిజన్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయం వద్ద కూడా కూడా స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేయాలని కోరారు . అంతేకాకుండా అల్లీపూర్ రోడ్డు నందు రోడ్డు వ్యవస్థ కూడా దయానియం గా ఉన్న పరిస్థితిని వారికి తెలుపటం జరిగింది. నగరం లోని 18,19,25,26 37, 39, 21,22,40,42 డివిజన్ లలోని పలు సమస్యలను వివరించగా కమిషనర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు విషయం తెలియ చేసి సమస్యలను త్వరిత గతిన ప్రరిష్కరించాలని తెలిపారు. సమస్యల పైన స్పందించిన మునిసిపల్ కమీషనర్ కి భారతీయ జనతా పార్టి 1 వ పట్టణం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్గుప్తా, జిల్లా నాయకులు బండ్ల రిగాన్ ప్రతాప్, పొట్టిమూతి జనార్దన్, మండల నాయకులు పాలేపు రాము, పొట్టి మూతి వాణి , వెగ్గలం జగదీష్ , కడుదుల ప్రభాకర్ , బాలి బిందు , నాయకులు సూర్యప్రకాష్, కృపాకర్ లు తదితరులు పాల్గొన్నారు .

# చీకట్లో మణుగూరు రోడ్లు. లైటింగ్ సమస్యలను పరిష్కరించాలి

**- అఖిలపక్ష పార్టీలు, సంఘాల డిమాండ్.**

మణుగూరు నవంబర్ 21,తెలంగాణ పత్రిక.

మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు సమస్యను, లైటింగ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో మణుగూరు తహసీల్దార్కి ఈ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా భద్రాచలం సబ్ కలెక్టర్ కి, జిల్లా కలెక్టర్ కి ఈ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని మెయిల్ ద్వారా పంపించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు మాట్లాడుతూ మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు యొక్క పరిస్థితిని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, సమస్య తీవ్రతను అర్థం చేసుకొని తక్షణమే మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు మరమత్తులు వెంటనే చేపట్టాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వ అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలో ఎమ్మెల్యే దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తామని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతామని అన్నారు. సమస్యల పట్ల ప్రభుత్వం గానీ, ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గానీ నిర్లక్ష్యం చేస్తే అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఇప్పటికై నా ఈ సమస్యలను



వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.మధుసూదన్ రెడ్డి, బత్తుల.వెంకటేశ్వర్లు, (సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్), దుగ్యాల. సుధాకర్, జక్కుల. రాజబాబు, తోట. రమేష్, జి.వెంకటేశ్వర్లు (సిపిఐ), వై. పూర్ణ చందర్ రావు, యార్లగడ్డ. రాజా, మద్దెల. భద్రయ్య, (టిడిపి), లింగంపల్లి. రమేష్, (బిజెపి), రవి (ఎన్ డి), బోయిల్ల. వెంకటేశ్వర్లు, కొండయ్య, చిట్యాల. రజిత (ఎమ్మార్పీఎస్), జె. సూర్యనారాయణ, తురక. మధు (బీసీ సంఘం), వేర్పుల. నరేష్ (మాల మహానాడు) తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కామారెడ్డి, నవంబర్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రానికి సంబంధించిన రెడ్డి సంఘం - 1 సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్మించిన కళ్యాణ మండపమును కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయాలు రెడ్డి సంఘం ప్రతి నిధులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న మాదిగ వనభోజన మహోత్సవమును విజయవంతం చేయండి

**- మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తున్న, మాదిగ మేధావులు, వేల్పుల భాస్కర్ మాదిగ**





కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 21 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, రామచంద్ర డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న మామిడి తోటలో ఈ నెల 24న జరుగు మాదిగ వనభోజనాలకు మాదిగలు అధిక సంఖ్యలో పాలుగొని, తండోప, తండలుగా బయలుదేరి విజయవంతం, చేయాలని కోరుతూ,సుజాతనగర్ అంబేద్కర్ నగర్,సీతంపేట, గరీబ్ పేట అంబేద్కర్ నగర్, రాఘవపురం, టేకులపల్లి, ముత్యాలంపాడు, రామరం అంబేద్కర్ నగర్, లలో మాదిగ పెద్దలను, మాదిక ఐక్యవేదిక నాయకులను, మాదిగ ప్రజా ప్రతినిధులను, మాదిగ మేధావులను,మాదిగ విద్యార్థులను, మాదిగ మహిళమణులను, ఆడపడుచులను, విద్యార్థి, విద్యార్థులను, యువకులను, మాదిగ శ్రేయోభిలాషులను కలుస్తూ, వారికి ఆహ్వాన పత్రికలు, కరపత్రాలను అందజేస్తూ మర్యాద పూర్వకంగాలి ఆహ్వానిస్తున్న, బొమ్మెర. శ్రీను,వేల్పుల భాస్కర్, చెదలవాడ సూరి, మోదుగు జోగారావు, కండే మహేష్, కుంపటి నాగరాజు,మురళి, తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ లేడీస్ హాస్టల్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 21 తెలంగాణ పత్రిక

డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని హై టెన్షన్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ లేడీస్ పీజీ హాస్టల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా నిర్వహకులు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి మైనార్టీ సెల్ ఇంఛార్జి బద్రుద్దీన్, కాప్రా చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అద్యక్షులు నవీన్ గౌడ్ మహేష్ గౌడ్ రహీం హాస్టల్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## మహిళ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు వాలి మృతదేహానికి నివాళులర్పించిన బి బ్లాక్ అధ్యక్షులు, రాయల శాంతయ్య



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 21 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని, రామవరం లో గల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వాలి అకాల మరణానికి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బి బ్లాక్ అధ్యక్షులు, రాయల శాంతయ్య, వారి పార్థివ దేహానికి పార్టీ కండువా కప్పి, నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, ఓ బి సి నాయకులు పల్లపు వెంకటేశ్వర్లు, ఫక్రుద్దీన్, జట్టి మోహన్, సత్యనారాయణ, రామచందర్, హరి సింగ్, సారంగపాణి,జానీ పాషా,చంద్రుగొండ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కృష్ణవేణి,మహిళా కాంగ్రెస్ నాయకురాలు చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందుగుల జి పి హై స్కూల్ నందు బాల్య వివాహాలు, శిశు అక్రమ దత్తత, డ్రగ్స్ పై అవగాహన సదస్సు



మాడ్గులపల్లి/నల్గొండ/నవంబర్ 21:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో దామరచర్ల ప్రాజెక్టు సెక్టార్ స్థానిక అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో మహిళా మరియు శిశుభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన పోషక బీ పథవ్ భీ, అలాగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు శిశు విక్రయము వల్ల రవాణా అక్రమ దత్తత మరియు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ్ బి పతాన్ బి అంటే చిన్న పిల్లల పోషణతో పాటు బాల్య సంరక్షణ మరియు విద్య కార్యక్రమం అని అన్నారు. డ్రగ్స్ వాడటం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచన కలిగి ఉండాలని సమాజాభివృద్ధి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పొన్కల్ ఏఈఓ



జన్నారం మండల ప్రతినిధి నవంబర్21(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలో పీఎసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పొన్కల్ ఏఈఓ త్రి సంధ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యంలో తేమశాతం తగ్గేలా రైతులు శద్ధ తీసుకోవాలని కోరారు. అక్కడి ధాన్యాన్ని తనిఖీ చేసి రైతులకు సూచనలు చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ధాన్యం పై రాత్రి వేళ కవర్లు కప్పి ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలి

జన్నారం మండల ప్రతినిధి నవంబర్21(తెలంగాణ పత్రిక)



పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామ కార్యదర్శి లావణ్య అన్నారు. శుక్రవారం గ్రామంలోని పలు కాలనీల లో పంచాయతీ సిబ్బందితో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు, వ్యాపారుల నుండి ఆమె వివిధ పన్నులను వసూలు చేశారు. ప్రజలు చెల్లించే పన్నులను వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు మొద్దు నిద్ర వీడాలి

- కమిషనర్ అభివృద్ధి అంటే ఇదేనా.
- ప్రజా సమస్యలు గాలికి వదిలేసినట్టేనా రవికుమార్ యాదవ్.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 21.






గత కొన్ని సంవత్సరాలుగా మంజీర పైప్ లైన్ రోడ్ పనులు అసంపూర్తిగా జరుగుతూనే ఉన్నాయి ఎన్నేళ్లకు పూర్తవుతుందో తెలియక ప్రజలు, వాహన దారులకు తప్పని ఇబ్బందులు,కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన చందానగర్ రైల్వేస్టేషన్ వద్ద గల కూరగాయల మార్కెట్ శిథిలావస్థకు చేరుకుంది, పట్టించుకునే నాథుడే కరువయ్యారు,అధికారులు మొద్దునిద్ర వీడి తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని అలాగే కూరగాయల మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి.బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గత కొన్ని సంవత్సరాలుగా మంజీర పైప్ లైన్ రోడ్ పనులు అసంపూర్తిగా నడుస్తూ ,ఎప్పుడూ పూర్తవుతాయో తెలియక ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు పడుతున్నారని, అలాగే కోట్ల రూపాయలతో కట్టిన కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుందనీ, అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించు కోవట్లేదని చుట్టూ ప్రక్కల కాలనీ ల ప్రజలు తెలియజేయగా హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఇతర బీజేపీ నాయకులు , కార్యకర్తలతో కలిసి బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని అధికారులు మొద్దునిద్ర వీడి తక్షణమే తగిన చర్యలు తీసుకుని రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి, కూరగాయల మార్కెట్‌ను ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని కోరారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మంజీర పైప్ లైన్ రోడ్ పనులు అసంపూర్తిగా నడుస్తూనే ఉన్నాయని, జిహెచ్ఎంసి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వలన రోడ్డు పనలో జాప్యం జరిగి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు విస్తరణ చేయడానికి నిధులు మంజూరైనా రోడ్డు పనులు వేగంగా ఎందుకు జరుగుతున్నాయో అధికారులు తెలియ పరచాలని డిమాండ్ చేశారు, గతంలో కూడా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ రోడ్డు పనుల విస్తరణ కోసం మేము పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి చందానగర్ డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రం అందించామనీ ,అయినా కూడా అభివృద్ధి పనులలో కమిషనర్, సంబంధిత అధికారులు అలసత్వం వహించడం వలనే నత్తనడకన సాగుతున్నాయన్నారు, హఫీజ్ పేట్ డివిజన్ సమస్యల పై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు, కోట్ల రూపాయల వ్యహంతో నిర్మించిన కూరగాయల షెడ్లను లబ్ధిదారులకు కేటాయించకపోగా అక్కడ అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నారని గతంలో కుడా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని,అధికారులకు, ప్రజా ప్రతి నిధులకు ప్రజాధనం అన్న ప్రజా సమస్యలన్న లెక్కలేకుండా పోయిందని అన్నారు, శేరిలింగంపల్లి నియోజక వర్గంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యల తీర్చడంలో విఫలమై, పార్టీలు మారడంలో సఫలీకృతు డైతున్నాడని ప్రజలు మా ఎమ్మెల్యే ఎక్కడా అని ప్రశ్నించే రోజులొచ్చాయని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుకుంటున్నానని,ఇప్పటికైనా అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను, డ్రైనేజ్, పారిశుధ్యం , అభివృద్ధి మౌలిక వసతులపై దృష్టి సారించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమణయ్య ,సత్యనారాయణ రాజు, కోటేశ్వరరావు,దేవాల్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్, పవన్, రాజు, రంగారెడ్డి, బాబు రెడ్డి, పద్మ ,సరోజ, శ్రీనివాస్, రాజు యాదవ్, మొదలగు వారు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు సజావుగా ప్రశాంతంగా జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ

- జిల్లా కలెక్టర్, జితీస్ వి పాటేల్ ఐఏఎస్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 21 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, విధులను అంకితభావంతో కలిసి పనులు చేసి విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలి పారు. గురువారం నాడు సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులకు నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ దేవస్థానం, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తెప్పోత్సవము, ఉత్తర ద్వారా దర్శనం బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా నామమాత్రపు ధరలతో సౌకర్యాలు కల్పించే విధంగా లాడ్జి, హోటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్‌కు సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ము గూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా, నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం కరకట్ట,తెప్పోత్సవం వైకుంఠ ద్వార దర్శనం దగ్గర టాయిలెట్లు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం భక్తుల కోసం ఏర్పాటుచేసిన టాయిలెట్లు సరిపడా ఉండేలా చూసుకోవాలని, అవసరమైతే ఐటిసి వారి సహకారంతో టెంపరరీ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఏకాదశి కార్యక్రమాల తో పాటు భక్తులు దర్శనీయ స్థలాలకు వెళ్లే విధంగా అలాగే ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు బుజ్జి గొప్ప, బెండలపాడు, రథం గుట్ట, పగిడేరు ప్రాంతాలను దర్శించే విధంగా ఏర్పాటు చేయాలని, మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా ఎస్ హెచ్ జి మహిళలు మరియు ఆదివాసి గిరిజన మహిళలతో గోదావరి కరకట్టలపై స్టాల్స్ ఏర్పాటు చేసి సాంప్రదాయకమైన గిరిజన వంటకాలు ప్రదర్శించేలా చూడాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ తరపున తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనం అయిపోయే వరకు భద్రాచలం తో మొదలుకొని ఏకపాక వరకు బార్ షాపులన్నీ బంద్ చేయాలని, ఐటీసీ వారి సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయం చేసుకొని గోదావరి బ్రిడ్జి పై సీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఈ సంవత్సరం భక్తులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా చూసి జూట్ బ్యాగులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది భద్రాచలం పట్టణంలో డస్ట్ బిన్ లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సంవత్సరం గోదావరిలో బోటింగ్ పాయింట్ లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచి గజఈతగాళ్లను సిద్ధం చేసి పర్యాటకులు నామమాత్రం రుసుముతో గోదావరిలో విహరించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులకు సరిపడా ప్రసాదం కౌంటర్లు లడ్డు కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, యాత్రికులు చిన్న పిల్లలు తప్పిపోయిన సమాచారం అందించడానికి ప్రధానమైన కూడళ్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలోజిల్లా ఐటీడీఏ పీవోబి.రాహుల్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, దేవస్థానం ఈఓ దామోదర్ రావు,కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్పీ పాల్వంచ సతీష్ మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయము భద్రాచలం నుండి జారీ చేయడమైనది.

## హుస్నాబాద్ చేపల మార్కెట్లో ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

హుస్నాబాద్ నవంబర్ . తెలంగాణ పత్రిక.22



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ చేపల మార్కెట్ లో ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జనవేని శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . చేపల విక్రయదారులను సన్మానించి మిఠాయిలు తినిపించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కోసం 1954 నవంబర్ 21వ తేదీన కొంతమంది మేధావులు మగ, ఆడ చేప పిల్లలను ఒక తొట్టిలో వేయడం జరిగిందన్నారు. వాటి సంపర్కంతో అనేక చేప పిల్లలు పుట్టడంతో ఆరోజు నుండి నవంబర్ 21వ తేదీన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు ఎడల రమేష్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు కేశవేని రమేష్ ముదిరాజ్. హుస్నాబాద్ టౌన్ అధ్యక్షులు రాగుల శ్రీనివాస్ ముదిరాజ్. అక్కన్నపేట మండల అధ్యక్షులు కాశ బోయిన రవి ముదిరాజ్. మత్స్య శాఖ అధ్యక్షులు పోన్నం మల్లయ్య ముదిరాజ్. పినకాశి రమేష్ ముదిరాజ్. చింతల బాలరాజు ముదిరాజ్. మాచర్ల చందర్ ముదిరాజ్. ఐలయ్య ముదిరాజ్. మీర్జాపూర్ మత్స్య శాఖ అధ్యక్షులు సంపత్ ముదిరాజ్. ముదిరాజ్ ముఖ్య నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

# సున్నం చెరువులో హైడ్రా అరాచకాలను తరిమికొట్టాలి

**- హిందూ దేవాలయాల జోలికొస్తే సహించేది లేదు రవి కుమార్ యాదవ్**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 20.






మాదాపూర్ సున్నం చెరువులోనీ హనుమాన్ ఆలయాన్ని తొలగించేందుకు హైడ్రా అధికారుల ప్రయత్నాలు నిరసన వ్యక్తం చేస్తూ స్వామి వారిని దర్శించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గత 20 సంవత్సరాలుగా మాధాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువు వద్ద ఉన్న పురాతన హనుమాన్ దేవాలయాన్ని హైడ్రా అధికారులు తొలిగించాలని చూడగ బీజేపి ఆధ్వర్యంలో వి.హెచ్.పి, భజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్దఎత్తున చేరుకుని అడ్డుకోవడం జరిగింది, ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు మరియు తదనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్ తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఈ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్నారు, హైడ్రా అధికారులు తొలిగించాలని చూడటం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు, పెద్దలకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయం చేస్తూన్న హైడ్రా అధికారులు తీరు సరైనది కాదని,నిన్న మొన్నటి వరకు సామాన్య ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి, ఇప్పుడు హిందూ దేవాలయాల జోలికి వస్తున్నారనీ మండి పడ్డారు, పైన దేవుడు, ఇక్కడి ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని,మిమ్మల్ని మీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తొలగించే రోజు దగ్గర లోనే ఉందని హెచ్చరించారు, కొన్ని నెలల క్రితం నానక్ రామ్ గూడ లోని కాళి మాత అమ్మవారి ఆలయాన్ని ఇలాగే తొలగించాలని నోటీసులు ఇస్తే అడ్డుకున్నాం , ఇప్పుడు సున్నం చెరువు హనుమాన్ టెంపుల్ జోలికి వచ్చారని,రోడ్ మధ్యలో ఉన్న దర్గాలు, ముస్లిం స్మశాన వాటికలను, పక్కనే ఉన్న దర్గా జోలికి వెళ్ళే దమ్ము లేని మీకు హిందువులు ఎంతో పవిత్రంగా పూజలు చేసే దేవుళ్ళ అంటే చులకనా అని అన్నారు, హిందూ దేవాలయాల జోలికి వస్తే సహించేది లేదనీ ప్రతి దగ్గర అడ్డుకుని తీరుతామని, విగ్రహాలు, దేవాలయాలు తొలగించేందుకు హైడ్రా అధికారులు చూపుతున్న అత్యుత్సాహం, కబ్జాలు, ఆక్రమణల మీద దృష్టి పెడితే అందరూ హర్షిస్తారన్నారు, ఇంకోక్కసారి ఇలా జరిగితే హిందువులందరూ ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,మహేందర్ యాదవ్, శివ కుమార్ యాదవ్, లింగస్వామి,నరేష్, రాము యాదవ్,సుమన్, శీను నాయక్, స్రవంతి, బజరంగ్ దల్,విశ్వహిందూ పరిషత్ వారు పాల్గొన్నారు.

# సంస్కృత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ, నవంబర్,21, తెలంగాణ పత్రిక.





వేములవాడ లోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిబడిన సంస్కృత పాఠశాలను ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వసతులు, భోజనం మరియు ఫలహారాల నాణ్యత, ఉపయోగిస్తున్న సామాగ్రి తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం, నాణ్యమైన భోజనం మరియు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అల్పాహారం పై ఆది ఆగ్రహంలి విద్యార్థులకు తయారు చేసిన కిచిడీని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఉమేష్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ జయకుమారి, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు

**- సామాన్యుల జేబులకు మంట**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 21



స్థానిక మార్కెట్లల్లో కూరగాయల ధరలు భారీగా పెరిగి సామాన్యులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ఏ కూరగాయ అడిగినా కిలోకు రూ.100 పైగా చెప్పడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇటీవల వాతావరణ మార్పులు, అతివృష్టి కారణంగా కూరగాయలు సహా ఉద్యాన పంటలకు గణనీయమైన నష్టం కలగడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్కెట్లో బీరకాయ, కాకరకాయ, గోబీ, పూల్ బీ, టమాటా, వంకాయ, చిక్కుడు, క్యారెట్ వంటి ముఖ్య కూరగాయలు అన్ని రూ.100 దాటడంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అల్లం, పచ్చిమిర్చి ధరలు మరింత పెరిగి సామాన్యుల బడ్జెట్కు చేరని స్థాయిలో ఉన్నాయి. పచ్చిమిర్చి ధరలు ప్రత్యేకించి కుటుంబాలపై అదనపు భారంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గడం, ఆదాయం పరిమితమవడంతో ప్రజలు తమ రోజువారీ ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బందులు పడుతున్నారు. మాంసం, గుడ్ల ధరలు కూడా పెరగడంతో సాధారణ కుటుంబాలు కనీసం కూరగాయలు, పప్పులతో అయినా భోజనం పెట్టుకోవడానికే కష్టాలు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితుల్లో “మేమేం తిని బతకాలి...?” అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణలోకి రావడానికి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రజా ప్రభుత్వం అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కూరగాయల ధరలను సామాన్యుల ఆదాయానికి అందుబాటులో ఉంచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నాగారం గ్రామంలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

హుస్నాబాద్ నవంబర్. తెలంగాణ పత్రిక. 22



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ సందర్భంగా ఈ రోజున హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ గౌరవాధ్యక్షులు పెంద్యాల ఐలయ్య , అక్కన పేట అధ్యక్షుడు గంగాధర్ రాజయ్య, హుస్నాబాద్ అధ్యక్షుడు పొన్నం మల్లయ్య, రేగొండ అధ్యక్షులు ఎడల వనేష్, పోతారం ఎస్ అధ్యక్షులు సున్నపు రమేష్, పొట్లపల్లి ఉపాధ్యక్షులు మౌటం రాజయ్య గౌరవ అధ్యక్షులు మేడబోయిన చంద్రమౌళి,హుస్నాబాద్ కార్యదర్శి రాగుల శ్రీనివాస్, నాగారం ఉపాధ్యక్షులు పెసరు రాజయ్య, ముదిరాజ్ మహాసభ యువ నాయకులు భాష వేణి వెంకటేష్, అరిగె వెంకటయ్య, అరిగె రాజయ్య ,రెడ్డి రాములు, రెడ్డి మల్లయ్య, ఎర్రబెల్లిపోచయ్య, పెసర సదానందం, కాశవేణి మల్లవ్వ, రెడ్డి రామవ్వలు పాల్గొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పెంద్యాల ఐలయ్య మాట్లాడుతూ ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ కు మార్చాలని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్యకారునికి వృద్యాప్య పెన్షన్ ఇవ్వాలని కోరారు. పూర్తిస్థాయిలో చేపపిల్లలు పంపిణి చేయాలని కోరారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన మత్స్యకారుల జీవితాలు మాత్రం మారడం లేదన్నారు. కార్పొరేషన్ కు 1000 కోట్లు కేటాయించాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా సభ్యత్వాలు ఇవ్వాలన్నారు. బీసీల కు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. చెరువు, కుంటల పై ముత్రాసి, తెనుగు, బెస్త, ముదిరాజ్, గంగపుత్ర, గూండ్ల కులాలకు మాత్రమే హక్కు కల్పించాలి

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

లక్ష్మణ చందా నవంబర్ 21.తెలంగాణ పత్రిక.

నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండల కేంద్రంలోని నర్సాపూర్ డబ్ల్యు గ్రామంలో శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గంగపుత్ర సంఘం భవనం ఎదుట జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు పి మహిపాల్ మాట్లాడుతూ, మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముచ్చుకార పనిని చేపట్టి సముద్రాలు నదులు జలాశయాలు అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న మత్స్యకారుల సమాజం గుర్తింపు గౌరవం న్యాయమైన అవకాశాల కోసం సాగిస్తున్న పోరాటం మరింత బలపడాలి సామాజిక ఆర్థిక విద్య రాజకీయ రంగంలో ఎన్నో సమస్యలను పడుతున్నామని దీనిని ప్రభుత్వం దృష్టికి పెద్ద ఎత్తున తీసుకెళ్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పుట్టి నరసయ్య పుట్టి శంకర్ దేశబోయిన రాజేశ్వర్ పడిగెల రమేష్ జూవి రాజేశ్వర్ చెప్పరాసి ముత్యం చెప్పరా గంగన్న జామ చెట్ల గంగన్న పడిగెల నడిపి పోసులు కంచి రాజేశ్వర్ బర్ల గంగాధర్ పడిగల పెద్ద పోశెట్టి బండి పోశెట్టి బర్ల నర్సయ్య బక్కోళ్ల రాజు దేశబోయిన అనిల్ కుల సభ్యులు పాల్గొన్నారు





## విద్యార్థులు చదువుతో పాటు వివిధ కుల వృత్తుల పై అవగాహన పెంచుకోవాలి



జన్నారం మండల ప్రతినిధి నవంబర్21(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలోని ధర్మారం, కలమడుగు, మురిమడుగు, కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని ఏబీవీపీ నాయకులు నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర నాయకులు పందిరి మనీష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వివిధ కులవృత్తులపై అవగాహన పెంచుకోవాలన్నారు. మత్స్యకారులకు గుర్తింపును అందించడం కోసం, మత్స్య పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్యకరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యతను తెలియపరచడానికి మత్స్యకార సంఘాలు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో సుందిల్ల స్వరాజ్, ఎరుగట్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**- అభినందించిన ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య**




నర్సంపేట /దుగ్గొండి నవంబర్ 21 తెలంగాణ పత్రిక

జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల దుగ్గొండి మండలంలో నిర్వహించబడిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2025 టాలెంట్ టెస్ట్‌లో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులు పాల్గొని మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. వారి చేతిలో మీద అందుకోవడం జరిగింది ఇన్ ఇందులో భాగంగా ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులైన బి యశ్వంత్ పదవ తరగతి, బీ రుత్విక్ 9వ తరగతి పిచిన్ను ఎనిమిదవ తరగతి విద్యార్థులను దుగ్గొండి మండల స్థానిక ఎస్సై రణధీర్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రధానం జరిగింది. జిల్లా స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులను మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య ఏటీపీ సతీష్ వార్డెన్ సమత సిబ్బంది అభినందించడం జరిగింది.

## రజక సంఘం భవన నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్‌నగర్ నవంబర్ 21 తెలంగాణ పత్రిక )



హయత్‌నగర్ డివిజన్ వార్డ్ ఆఫీస్ సమీపంలో సుమారు రూ.30లక్షల ఖర్చుతో నిర్మాణం జరుగుతున్న రజక సంఘం భవనం స్లాబ్ పనులను శుక్రవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, డి ఈ దామోదర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రజక సమాజం కోసం నిర్మిస్తున్న ఈ భవనం త్వరితగతిన పూర్తి కావాలని చర్యలు తీసుకుంటున్నామని, నాణ్యతను ప్రాధాన్యతగా తీసుకుని పనులు జరుగుతు న్నాయి అని భవనం పూర్తయిన వెంటనే సమాజానికి అందుబాటులోకి తీసు కువస్తాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈ హేము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు, అంగన్వాడి పిల్లలకు నోటు బుక్స్, పెన్, పెన్సిళ్ళు పంపిణీ

**- హిమ్మత్ నగర్ ఎంపీ యుపి ఎస్ హెచ్ ఎం సత్యం..**

వీణవంక ప్రతినిధి, నవంబర్ 21 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు గోనె సత్యం- మేఘన దంపతుల 14వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు, అంగన్వాడి 1, అంగన్వాడి 2 విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేయడం జరిగింది .ప్రధానోపాధ్యాయుడు సత్యంకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వేణు, అంగన్వాడీ టీచర్ స్వరూప, ఆయమ్మలు రాధమ్మ, సమ్మక్కలు, విద్యార్థుని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## చెరుకు మద్దతు ధర(టన్నుకు 500 రూపాయల బోనస్) గురించి సిడిసి చైర్మన్ కి వినతి పత్రం అందించిన రైతులు



జహీరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 21(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణంలోని సిడిసి కార్యాలయంలో చెరుకు రైతులు వారికి కావాల్సిన గిట్టుబాటు ధర మరియు అన్ని పంటల కు ప్రభుత్వం అందిస్తున్న 500 రూపాయల బోనస్‌ను చెరుకు పంటకు కుడా(టన్నుకు 500 రూపాయలు) అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చెయ్యాలని స్థానిక జహీరాబాద్ సిడిసి కార్యాలయంలో జహీరాబాద్ చెరుకు రైతులు సిడిసి చైర్మన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్ గారికి వినతిపత్రం అందజేశారు దీనికి స్పందించిన సిడిసి చైర్మన్ ముబీన్ మాట్లాడుతూ జిల్లా మంత్రి వర్యులు మరియు సంభంధిత శాఖ మంత్రి వర్యులు,సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, రైతులు శ్రీకాంత్ రెడ్డి, బిల్లిపురం మాధవ రెడ్డి,కొండల్ రెడ్డి,నర్సింహులు,గోవర్ధన్ రెడ్డి, భీమయ్య, మొహిజోద్దిన్ మరియు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఒడితల ప్రణవ్

– ప్రజా ఆదరణ పొందిన ఏకైక వ్యక్తియే ప్రణవ్–డా " మౌటం కుమారస్వామి



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( నవంబర్ 21)

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం పున్నం చందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లగా అందుకు స్పందించిన ప్రణవ్ మృతిని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా" మౌటం కుమారస్వామి చేతుల మీదిగా మృతుని కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా డా"మౌటం కుమారస్వామి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ మృతుల కుటుంబాలకు నిరుపేద కుటుంబాలకుసాయం చేస్తూ అండగ నిలబడుతున్నాడని ప్రజల ఆదరణ పొందిన ఏకైక వ్యక్తి అని ఒడితల ప్రణవ్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులుమౌటం రమేష్, కార్యదర్శి మౌటం నిరంజన్, మాజీ కార్యదర్శి మౌటం శ్రీనివాస్, డైరెక్టర్లు మౌటం లచ్చయ్య, జంగిలి అరుణ్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు.

– భారీ మెజారిటీతో గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు రాగం.



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 21.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇటీవలే భారీ మెజారీటితో ఎమ్మెల్యేగా గెలిచిన వి నవీన్ యాదవ్ ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హైదరాబాద్ యూసుఫ్ గూడా నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టిందన్నారు. నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపులో ఎంతో కష్టపడి పని చేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు సైతం కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, మారబోయిన సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి చింతల రమేష్ ముదిరాజ్

చిట్యాల, నవంబర్ 21( తెలంగాణ పత్రిక):



ఆర్థిక సామాజిక రాజకీయంగా ఎంతో వెనుకబడిన ముదిరాజ్ మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్ ముదిరాజ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ కార్యక్రమాన్ని మచ్చ సొసైటీ అధ్యక్షులు సంకెళ్ల చంద్రయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ముదిరాజ్ జెండాను చంద్రయ్య ఆవిష్కరించారు. అనంతరం రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులకు అనాదిగా అన్యాయమే జరుగుతుందన్నారు. ఉచిత చేప పిల్లలకు బదులుగా నగదునే సొసైటీలకు సకాలంలో అందించాలని రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనే ఎక్కువ మంది కలిగిన ముదిరాజులకు బిసి ఏ గ్రూపు కలగానే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముదిరాజులకు అందడం లేదన్నారు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసి 1000కోట్ల నిధులు కేటాయించవలసి ఉండగా కేవలం 50 కోట్లు మాత్రమే కేటాయించడంతో ఎలాంటి సమస్య తీరదం లేదన్నారు. ముదిరాజులంతా చేపలు పట్టి జీవించే వృత్తిలోనే కొనసాగుతున్నందున నిర్దిష్టమైన పథకాలను ప్రవేశపెట్టి ముదిరాజులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి మత్స్యకారుడికి పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రమేష్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుకసదయ్య, మండల నాయకులు గుండా రవీందర్, గుండా స్వామి, సాదా శ్రీనివాస్, గుండా సురేష్, పిట్టల నాగరాజు, అనిల్, గుండా ఓదెలు, గుండా సంతోష్, అల్లం సదయ్య, సారంగపాణి, జెట్టి రాజయ్య, అశోక్, గోల్కొండ శ్రీనివాస్, మొగిలి, రాజు, గుండ మల్లయ్య, జెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ విగ్రహ ప్రతిష్టాపన ఊరేగింపు ఉత్సవం ఘనంగా ప్రారంభం

బోధన్ పట్టణం తెలంగాణ దినపత్రిక : నవంబర్ 21





బోధన్ పట్టణంలో పెద్ద పోచమ్మ అమ్మవారి ఆలయం. పునర్నిర్మాణం పూర్తయిన సందర్భంగా గ్రామ పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమం 16వార్డు స్థానిక పురుషులు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో మంగళహారతుల తో, సన్నాయి డమరుకం నాదాల తో పూర్ణ కలశాలు చేత. శుక్రవారం రోజున మహాలక్ష్మి మందిరం నుండి ఆలయం వరకు అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల గుండా అధిక సంఖ్యల భక్తుల మధ్య ఊరేగింపు ఘనంగా కొనసాగించారు. ఘనంగా ఊరేగించారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన యాగశాల లో వేద పండితులు విశేష ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం వద్ద శనివారం హోమం, ఆదివారం విగ్రహ ప్రతిష్టాపన, శిఖర స్థాపన అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమాలు నిర్వహించబడును అని తెలుపుతూ దేవి విగ్రహ ప్రతిష్ట వేడుకలో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ అధ్యక్షులు కోరినారు. ఆదివారం రోజున ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రముఖులు.దేవి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహణలో విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్ (బుజ్జి), కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు మారుతి మందిరం ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు గుండెడి శంకర్, సంగ్రామ్, పోశెట్టి, బాలకృష్ణ, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ లేని స్థలాల్లో వైన్స్ దుకాణాలకు పర్మిషన్ ఇవ్వద్దు

– మున్సిపల్ కమిషనర్, హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ కి వినతి పత్రం

– భారతీయ కి సామ్సంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి

హుస్నాబాద్ నవంబర్. తెలంగాణ పత్రిక.22



హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో 2025 మరియు 2027 వరకు ప్రభుత్వము వైన్స్ టెండర్లు వేయడం జరిగింది వైన్స్ టెండర్లు వచ్చినటువంటి టెండర్ యజమానులు పార్కింగ్ స్థలం లేకుండా కూడా వైన్స్ దుకాణాలు ప్రారంభించడంతో రోడ్ల పైననే వాహనాలు పార్కింగ్ చేసే అటువంటి పరిస్థితి ఏర్పడింది దాని ద్వారా ప్రజలకు మరియు వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతూ ప్రమాదాలకు గురికావడం జరుగుతుంది అలాగే రోడ్ల పైన పార్కింగ్ చేయడం వల్ల పోలీస్ శాఖ వాహనదారులపై చర్యలు తీసుకోవడంతో వాహనదారులు కూడా పూర్తిగా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది అలాగే హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో నాగారం రోడ్డు అక్కడ పేట రోడ్డు నేషనల్ హైవే సిద్దిపేట్ రోడ్ మరియు హన్మకొండ రోడ్ల యందు పార్కింగ్ స్థలం లేక పోవడం వల్ల రోడ్లపైనే వాహనాలు నిలవడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు వాహన పార్కింగ్ వల్ల పెద్ద వాహనాలు రావడం మరియు వాహనదారులకు ప్రమాదాలు ఏర్పడడం అలాగే ప్రజలకు గాని వాహనదారుల గాని తీవ్ర ఇబ్బందులు కలుగుతూ గంటలకు ట్రాఫిక్ జామ్ కావడం జరుగుతుంది అలాగే రోడ్లపై నిలిచిన వాహనాలపై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవడం జరుగుతుంది ముఖ్యంగా హుస్నాబాద్ మున్సిపల్ శాఖ అధికారులు కిరాయి ఇచ్చేటువంటి రూములకు పార్కింగ్ స్థలం ఉంటేనే ఇవ్వవలసిన పోయి కేవలం ఆదాయము తప్పితే ప్రజల ఇబ్బందిని పట్టించుకోవడం లేదు దీని ద్వారా గతంలో ఇష్టానుసారంగా పర్మిషన్ ఇవ్వడం వల్ల ట్రాఫిక్ జామై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవ్వడం జరిగింది కాబట్టి 2025 మరియు 2027 వరకు ప్రభుత్వం వేసినటువంటి వైన్స్ టెండర్లు తీసుకున్న యజమానులు కు పార్కింగ్ స్థలము ఉంటేనే వైన్స్ దుకాణాలకు పర్మిషన్లు ఇవ్వాలని ఈరోజు మున్సిపల్ కమిషనర్ మరియు ఎక్సైజ్ సీఐ కి భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ వేణుగోపాల్ రెడ్డి మరియు ప్రజలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయం పై సోమవారం ప్రజావాణి యందు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నట్లు మరియు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది.

## ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 21(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా సిద్దం ఉజ్వల్ రెడ్డి నివాసంలో శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 13 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్(సీఎంర్ఫ్) చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డా సిద్దం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధుల కు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకు వచ్చిందని వివరించారు.ఈ సహాయ నిధి చెక్కుల మంజూరుకై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి డా. సిద్దం.ఉజ్వల్ రెడ్డి చెక్కులు పొందిన లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని, మాజీ వైస్ యం.పి.పి. రాములు, సిడిసి డైరెక్టర్లు మల్లారెడ్డి, బాణోత్ చందర్, మాజీ సోసైటి మల్లికార్జున్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధనసిరి శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,రంగా అరుణ్ కుమార్, జహీర్ అరబ్బీ, మాజీ యం.పి.టి.సిలు మాజీ సర్పంచ్‌లు ఖాసింపూర్ రాజు, జగన్మోహన్, తూంకుట రాజు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ.నాగిరెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ నథానెయల్,జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ,జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్,యన్.యస్.యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ రాజు నాయక్,మల్లికార్జున్,జుబేర్ పటేల్, నర్సింహా యాదవ్ నిజాం ముస్తఫా సిద్దా రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లబ్దిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ ట్రై సిటీ ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ మారథాన్ అందరూ విజయవంతం చేయాలి

- చరిత్ర కలిగిన మహా నగరమైన వరంగల్ తొలిసారి మారథాన్ నిర్వహిస్తున్నాం.
- నవంబర్ 23 వ తేదీన జరగనున్న ఆఫ్ మారథాన్ కి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.
- మీడియా సమావేశంలో విష్ణు రెడ్డి ,మారథాన్ సభ్యులు..

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 21





తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంగా పేరొందిన వరంగల్ మహా నగరంలో ఈ నెల 23 వ తేదీన కాళోజీ కళాక్షేత్రం నుంచి నిర్వహించే హాఫ్ మారథాన్ విజయవంతం చేయాలని ఈ రోజు హనుమకొండ హరిత కాకతీయ నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన శ్రీ విష్ణు వర్ధన్ రెడ్డి మరియు మారథాన్ సభ్యులు. క్రెడాయ్ వరంగల్ వారి సౌజన్యంతో తెలంగాణ రన్నర్స్, వరంగల్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే హాఫ్ మారథాన్ కార్యక్రమం గతంలో ఎప్పుడు జరగలేదని చరిత్రగా విశిష్ట వారసత్వ సంపద కలిగిన మహా నగరంలో ఈ మారథాన్ ద్వారా మరింత ప్రాచుర్యం పొందవచ్చని అన్నారు. మొత్తం మూడు విభాగాలుగా మారథాన్ నిర్వహిసున్నామని 1. 5కిలోమీటర్లు, 2. 10కిలో మీటర్లు 3. 21.100 కిలోమీటర్లుగా విభజించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ మారథాన్ లో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, మునిసిపల్ కమిషనర్, NPDCL చైర్మన్ ఇతర ఉన్నత స్థాయి అధికారులు పాల్గొంటున్నారని తెలిపారు. గతంలో రాష్ట్రంలో కామారెడ్డి, సిద్దిపేట, కరీంనగర జిల్లాలలో నిర్వహించిన క్రమంలో మన నగరంలో మొదటిసారి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో ఈ మారథాన్ కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ మరాఠీని వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. మారథాన్ లో పాల్గొనే వారికి చీప్ ఏర్పాటు చేసిన దాని ద్వారా వారి రన్ టైమ్ గుర్తించడం జరుగుతుందన్నారు. మంచి వాతారణంలో ఈ మారథాన్ నిర్వహించేలా అన్నివిధాలా సౌకర్యాలు ఏర్పాటు చేశామని వెల్లండించారు. మారథాన్ నిర్వహణలో ఇప్పటికే జిల్లా అధికార యంత్రంగా మొత్తం సహకరి స్తున్నారని వెల్లండించారు. ఇప్పటి వరకు 2600 మంది సభ్యులు ఈ మారథాన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. కాళోజీ కళాక్షేత్రం నుంచి ఫారెస్ట్ ఆఫీస్, ఫాతిమా జంక్షన్, వడ్డేపల్లి, కాకతీయ యూనివర్సిటీ మీదుగా మళ్లీ కాళోజీ వరకు ఉంటుందని తెలిపారు. మారథాన్ లో పాల్గొని వారికి ప్రతి చోట ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి మంచినీరు,వైద్య సదుపాయాలు, మొబైల్ టాయిలెట్స్ మరియు NSS, NcC వాలింటర్లను. కల్పించడం జరిగిందన్నారు. ఈ మారథాన్ ద్వారా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే రన్నర్స్ వలన మన నగర కీర్తి మరింత బలోపేతం అవుతుందని,ఉదయం 5 గంటలకు 21.10 కిలోమీటర్ల రన్,6 గంటలకు 10 కిలోమీటర్ల రన్ ,7 గంటలకు 5 కిలోమీటర్ల రన్ ప్రారంభం అయ్యి జరిగిన 9గంటల వరకు ముగుస్తున్నదని. తదనంత్రం కాళోజీ కళాక్షేత్రం పక్కన ఉన్న హయగ్రీవాచారి మైదానంలో బహు మతుల ప్రదానం, ముఖ్య అతిథులుగా ప్రసంగాలు ఉంటాయని వేల్లందించారు. మారథాన్ నిర్వహణకు చాలా వరకు స్వచ్ఛందంగానే ముందుగు వచ్చి భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మీడియా సమావేశ అనంతరం మారథాన్ పోస్టర్ మరియు టీ షర్ట్ ఆవిష్కరించారు. ఈ మీడియా సమావేశంలో మారథాన్ రన్నర్స్ జగన్ మోహన్ రెడ్డి,డాక్టర్ సుధాకర్ ,ఉదయ్ రెడ్డి, రవి, చరణ్, సరస్వతి మరియు తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన ఉప్పల్ పుర ప్రముఖులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 21తెలంగాణ పత్రిక



ఉప్పల్ ఇన్నర్ రింగు రోడ్డులో హబ్సిగూడ నుండి నాగోల్ వరకు, ఉప్పల్ మెయిన్ రోడ్డు ప్రక్క నుండి రోడ్డు బ్రిడ్జి నిర్మాణం గురించి స్థల యజమానుల నుండి భూసేకరణకై మున్సిపల్ అధికారులు ఇచ్చిన నోటీసుపై ఆక్షేపణ తెలియజేయుటకై సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వరంగల్ నుండి హైదరాబాద్ వరకు వెళ్ళే రోడ్డు సికింద్రాబాద్ నుండి ఎల్.బి.నగర్ వరకు గల రోడ్డులో 200 ఫీట్ల వెడెల్పుతో ఉప్పల్ చౌరస్తా వద్ద సర్కిల్గా (క్రాస్ రోడ్డు) ఉంది మెట్రో రైలు నిర్మాణ దశలో వరంగల్ నుంచి వచ్చే ట్రాఫిక్ హైదరాబాద్కు స్వేచ్ఛగా వెళ్ళే సదుపాయము గురించి ఆలోచించకుండా మెట్రో రైలు నిర్మాణం గావించినందువల్ల నేరుగా వెళ్ళకుండా రోడ్డుకు ఎడమ వైపు నుంచి యుటర్న్ చేసుకొని హైదరాబాద్ వైపు వెళ్ళడము జరుగుతున్నందున ఉప్పల్ క్రాస్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. దీని వలన కనీసం ఉప్పల్ టౌను ప్రజానీకానికి కూడా తమ తమ నివాసాలకు నేరుగా వెళ్ళలేనటువంటి పరిస్థితి. ఉప్పల్ క్రాస్ రోడ్డు కూడలి యందు ఏర్పడుతున్న జామును దృష్టిలో పెట్టుకొని నారపల్లి నుంచి మొదలుకొని ఉప్పల్ క్రికెట్ స్టేడియం వరకు నిర్మిస్తున్న ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి, రైలు బ్రిడ్జి పై నుంచి రోడ్డు నిర్మాణము చేపట్టడం జరుగుతుంది. పై నిర్మాణము వలన వరంగల్ రోడ్డు నుంచి వచ్చే ట్రాఫిక్ నేరుగా ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి ద్వారా హైదరాబాద్ వైపు సాఫీగా ప్రయాణించుటకు వీలు కలుగుతుంది. ఇటు సికింద్రాబాద్ నుంచి ఎల్.బి.నగర్ వైపుకు వెళ్ళుటకు వచ్చే ట్రాఫిక్ ఎల్.బి.నగర్ వెళ్ళుటకు ఏ విధమైన జామ్ కాకుండా వెళ్ళుటకు సౌలభ్యము కలుగగలదు. అలాంటి పరిస్థితుల్లో ఇన్నర్ రింగు రోడ్డును ఇరుప్రక్కల ఆనుకొని వున్న వారి నుంచి స్థల సేకరణ చేసే అవసరము ఏర్పడదు.తప్పనిసరి పరిస్థితుల్లో ఎల్.బి.నగర్ మాదిరిగా అందర్ పాస్ నిర్మాణమును గావించినా కూడా ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ప్రయాణము సాఫీగా జరుగగలదు అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ పుర ప్రముఖులు మేకల శివ రెడ్డి దుబ్బ నర్సింహా రెడ్డి సల్ల వీరారెడ్డి మేకల వెంకట రమణ రెడ్డి చర్ల రాంరెడ్డి, రాములు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండా ఆవిష్కరణ

ఓదెల నవంబర్ 21 (తెలంగాణ పత్రిక)



ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండాను ఆవిష్కరించిన మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఇరవేన రాజు ముదిరాజ్ ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ మత్స్య దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం నవంబరు 21న ప్రపంచవ్యాప్తంగా మత్స్యకారులకు గుర్తింపును అందించడంకోసం, మత్స్య పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్య కరమైన చెరువు నీటి పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యతను తెలియపరచడానికి మత్స్యకార సంఘాలు ఈ దినోత్సవం జరుపుకోవడం జరుగు తుందని దీని చరిత్ర గనుక చూసుకున్నట్లయితే 1997లో న్యూఢిల్లీ వేదికగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మత్స్యకారులు, వ్యాపారస్తులు సమవేశమై దీనిపై సుదీర్ఘంగా చర్చించారని 1998లో నిర్వహించిన ప్రపంచ మత్స్య సదస్సులో పాల్గొన్న అన్ని దేశాల ప్రతినిధుల సమక్షంలో ప్రతి సంవత్సం నవంబరు 21ని ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆ సదస్సు వేదికగా అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ పిలుపునిచ్చాడు. అని అన్నారు దాంతో ప్రపంచ దేశాలన్నీ ఆమోదించి, నవంబరు 21న ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అదేవిధంగా మన సంఘం ఆధ్వర్యం లో మత్స్యకార దినోత్సవం జరుపుకోవడం జెండాను ఆవిష్కరించడం ఎంతోఆనందంగా ఉందని ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడి. ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏ ఎలా చేర్చాలని. అదేవిధంగా ఓవర్ ఫిషింగ్ యాంత్రికరణ వంటి సమస్యలను. పరిష్కరించి మత్స్య సంపదలను కాపాడుకునే విధంగా అందరం కృషి చేయాలని అదేవిధంగా చెరువు నీటి పర్యావరణాన్ని కాపాడుకొని మత్స్య కారుల అభివృద్ధికి తోడ్పడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇరవేన రాజు ముదిరాజ్ ఉపాధ్యక్షులు కందుల రాజు ముదిరాజ్. సెక్రటరీ ఈరవేణ పైడి ముదిరాజ్. మాజీ సర్పంచ్ రమేష్ ముదిరాజ్ తో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు భారీ ఎత్తున పాల్గొని సంబరాలు నిర్వహించుకున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చెయ్యాలి

- పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్

జైపూర్, నవంబర్ 21,తెలంగాణ పత్రిక:




జైపూర్ కేంద్రంలో పిడి ఎస్ యూ చెన్నూర్ ఏరియా మహాసభ నిర్వహించి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.సికిందర్ అన్నారు. శుక్రవారం రోజున సభను ప్రారంభించగా ముఖ్య అతిథిగా పిడిఎస్ యూ జిల్లా ఇంచార్జి డి. బ్రహ్మానందం, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్ హాజరయ్యారు.ఈ మహాసభల సందర్భంగా సికిందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉదయం గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి సాయంత్రంవరకి కళాశాలలో ఉన్నప్పటికీ విద్యార్థుల కు మధ్యాహ్న భోజనం లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పెడతానని కమిటీలు వేసినప్పటికీ కమిటీలకే, మాటలకే పరిమితమైంది తప్ప ఎక్కడ అమలు గాని పరిస్థితి ఉంది. ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చేముందు విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషి స్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యా సంస్థలను విద్యార్థుల మోసం చేసిందందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా నాయకులు మనోహర్, అంజి, రాహుల్, అవినాష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ కోసం అవగాహన




భీమారం, నవంబర్ 21, తెలంగాణ పత్రిక:

మంచిర్యాల రేంజ్ పరిధి లోని భీమారం మండల కేంద్రములో శుక్రవారం రోజున అటవీశాఖ అధికారులు మరియు డాగ్ స్క్వాడ్ బృందం ఆధ్వర్యంలో అడవులు మరియు వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అటవీ అధికారులు మాట్లాడుతూ.. అడవుల్లో ఎవరైనా అక్రమంగా చెట్లు నరికినా, వన్య ప్రాణులకు ఉచ్చులు అమర్చిన లేదా విద్యుత్ వైర్ల ద్వారా వన్య ప్రాణులకు హాని కలిగించినా లేదా వన్య ప్రాణుల మాంసం విక్రయించడం లేదా కొనుగోలు చేసినా డాగ్ స్క్వాడ్ సాయంతో నేరస్తుల్ని సులభంగా, గుర్తిస్తామని మరియు అటవీ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి.సుధాకర్, సెక్షన్ అధికారులు రామక్రిష్ణా సర్కార్, సతీష్, రాజవ్వ మరియు బీట్ అధికారులు శివకుమార్, శ్రీకాంత్, బాణేష్, అంజిత్, అనిత తదితరులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు పైనే మురికి నీరు ప్రమాదకరంగా మారిన సిసి రోడ్డు

- నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామపంచాయతీ అధికారులు





వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) నవంబర్ 22

ములుగు జిల్లా వెంకటాపురం మండలం,మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా బీసీ మల్లిగూడెం వెళ్లే సిసి రోడ్డు నిత్యం మురికి నీళ్లతో. నిండుకొని వాహనదారులకి కాలినడకన వెళ్లే వారికి అత్యంత ప్రమాదకరంగా మారిన సిసి రోడ్డు, ఈ రోడ్డుపై మురికి నీళ్ల నిల్వ , ఉండడం వల్ల రోడ్డు ఇరువైపులా నివసిస్తున్న కుటుంబాలకు రకరకాల వ్యాధులు బారిన పడుతున్నారు. ఇట్టి విషయం పై ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం.రమేష్ మాదిగ, మాట్లాడుతూ, కాంగ్రెస్పార్టీ ప్రతిష్టాత్మకం గా గ్రామ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేస్తున్నప్ప టికీ ఈ రోడ్డు పై నిత్యం మురికి నీళ్లు నిలువ ఉండే ఈ రోడ్డును మండల అధికారికి, మరియు గ్రామపంచాయతీ సెక్రెటరీకి ఈ రోడ్డు కోసం ఎన్ని సార్లు. చెప్పిన ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు, ఇది ప్రజల సమస్య కాదా పలుమార్లు మేజర్ గ్రామపంచాయతీ సెక్రెటరీకి, దరఖాస్తు చేసినప్పటికీ ఈ రోడ్డుపై స్పందన లేదు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఈ రోడ్డు విరువైపులా డ్రైనేజీ వేపించే చొరవ తీసుకోవాలని లేనిచో, ఎమ్మార్పీఎస్ అధ్యక్షతలో, వెంకటాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ముట్టడిం చడం జరుగుతుందని హెచ్చరించారు వెంకటాపురం మండల, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ డిమాండ్ చేశారు.

# వందేమాతర గీతం ప్రచురించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా



మందమర్రి టౌన్ నవంబర్ 21 (తెలంగాణ పత్రిక)

మందమర్రి మండలంలోని ఆదిల్పేట్ చౌరస్తాలో సామూహిక వందేమాతరం గీతా లా పనా చేయడం ఏర్పాటు జరిగింది, ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ స్వాతంత్ర్య సంగ్రామంలో వందేమాతర నినాదం ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చిందని, బ్రిటిష్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించిందని అన్నారు. ప్రతి ఒక్కరూ వందేమాతర గీతాన్ని గుండెల్లో నింపుకుని దేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు, ఈ సామూహిక వందేమాతరం గీతాలపన కార్యక్రమంలో గ్రామ ప్రజలు,విద్యార్థులు, ఉపాధ్యా యులు, యువకులు భారతీయ జనతా పార్టీ నాయకులు డీ వి దీక్షితులు, దేవర్నేని సంజీవరావు,గిరినేటి జనార్ధన్, వంజరీ వెంకటేష్, పెంచాల రంజిత్, దుర్గం మల్లేష్, బోర్లకుంట లక్ష్మణ్, ఎనుగందుల రాజయ్య, ధారవేణి రవి, కాపురపు వినయ్, రాచర్ల మహేందర్,కొమురోజు రాము, సుంకరి ప్రవీణ్ ,ఏనుగందుల సత్యం, సాయి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## బోధన్ పెద్ద పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో 16వ. వార్డులో ఘనంగా నిర్వహించారు.

నవంబర్ 21 తెలంగాణ పత్రిక



నిజామాబాద్ జిల్లా బోతన్ మండలంలోని 16వ వార్డులో పెద్ద పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మూడు రోజుల మూడు రోజుల కార్యక్రమం. జరుప బడును. ప్రత్యేక పూజలు మరియు బోనాలు తీయడం అమ్మవారిని అలంకరి ంచడం బోధన్ మండలంలోని మహాలక్ష్మి మందిర్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఊరేగింపు తీయడం జరిగింది. అమ్మవారి పాటలు పాడుకుంటూ 16. వార్డు లో. ఉన్న మహిళలందరూ. వేల్లీ అక్కడ ఉన్న ప్రజలందరికీ తీర్థప్రసాదాలు ఇస్తూ కమిటీ సభ్యులందరూ పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. వి డి సి చైర్మన్ గంగాధర్పట్వారి. బీర్కూర్ శంకర్. ప్రధాన కార్యదర్శి.బుజ్జి. విడిసి కోశాధికారి గమరపేట శ్రీను. విడిసి ఉపాధ్యక్షులు సూరలింగం విడిసి అధ్యక్షులు ముదిగురు విడిసి వీరపురం చిన్న పోశెట్టి వి డి సి కార్యదర్శి సాయిలు. మరియు బోధన్ సిఐ వెంకటనారాయణ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెంబట్ల గ్రామంలో బాల్య వివాహల పై అవగాహన సదస్సు




సారంగాపూర్ మండలం ( తెలంగాణ పత్రిక) నవంబర్ 21

జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాజెక్టు పరిదిలోని సారంగాపూర్ మండలంలో గల పెంబట్ల గ్రామంలో బాల్యవివాహలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలకు బాల్య వివాహల వల్ల కలిగే శారీరక, మానసిక, సామజిక నష్టాలు గురించి వివరించారు అలాగే చట్ట పరంగా పడే శిక్షల గురించి వివరించారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098,పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 100,మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181,జాతీయ అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్ 112,అత్యవసర వైద్య హెల్ప్ లైన్ నెంబర్ 108,ఆపదలో ఉన్న అమ్మాయి హెల్ప్ లైన్ నెంబర్ 8712670783,సైబర్ నేరాలు హెల్ప్ లైన్ నెంబర్ 1930,దివ్యంగుల హెల్ప్ లైన్ నెంబర్ 155326,వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567ఏర్పాటు చేసిందని వీటిపై అవగాహన కల్పించారు. బాల్య వివాహలను అరికట్టే విదంగా సభలో పాల్గొన్న వారందరు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, కిశోర బాలికలు, గ్రామ పెద్దలు మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధి,గ్రామ కార్యదర్శి తిరుపతి ఏ ఎన్ ఎమ్ అరుణ అంగన్వాడీ టీచర్స్ నర్సమ్మ, మీనా, ఆశ వర్కర్స్ సుజాత, లక్ష్మి పాల్గొన్నారు తర్వాత గ్రామ స్థాయి లెవల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.

## భద్రంగా గమ్యాన్ని చేర్చే ఆర్టీసీ డ్రైవర్లకు భద్రత ఎక్కడ?

**- బరుర్ బసవరాజ్ ఆర్టీసీ డ్రైవర్**

తెలంగాణ పత్రిక రైకోడ్ మండల్: నవంబర్21 న్యూస్



ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యా ప్రాంతాలకు తీసుకుని వెళ్లే ఆర్టీసీ డ్రైవర్ల పై కొన్ని ప్రాంతాలలో దాడులకు పాల్పడడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులైన ఆర్టీసీ కార్మికుల పై దాడి చేయడం చట్టరీత్యా నేరం తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణికు లను సురక్షితంగా తీసుకొని వెళ్లే ఆర్టీసీ కార్మికుల పై దాడులను ఖండిస్తూ బరుర్ బసవరాజ్ ఆర్టీసీ డ్రైవర్ తన ఆవేదాన్ని తెలంగాణ దినపత్రిక ద్వారా ప్రభుత్వంకు తెలియపరచడం జరిగింది.

## మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ , లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబందు రామాయంపేట ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

భిక్కనూరు, నవంబర్ 21 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం పెద్దమల్లా రెడ్డి గ్రామం లో మెడిసిటి హాస్పిటల్ మేడ్చల్, లయన్స్ క్లబ్ స్నేహ బందు రామాయణపేట వారి ఆధ్వర్యం లో శుక్రవారంఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిం చారు, ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము,బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరి తిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 320 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది,ఆపరేషన్, పరీక్షలు అవసరము ఉన్న వాళ్ళ 61మందిని రిపర్ రాయడం జరిగింది.వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు,పరీక్షలు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు ఉష, వర్షిత రెడ్డి, అభ్యుదయ్ .మార్కెటింగ్ మేనేజర్ కుమార స్వామి,నాగార్జున బాలకృష్ణ, శంకర్ ,రూపకళ , గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై మండి పడ్డా భూక్య జంపన్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు

ఏటూరునాగారం(ములుగు) నవంబర్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్



బీఆర్ఎస్ పార్టీ మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వేంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి భూక్య జంపన్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు. దళితులు అంటే మీకు ఎందుకు ఇంత వివక్షత మా బీఆర్ఎస్ పార్టీ తాటికొండ రాజయ్య ని, ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ ని విమర్చించి స్థాయి నీది కాదు అన్ని అన్నారు.వ్యవసాయ మార్కెట్లో పత్తి, వరి కొనుగోలు జరగడం లేదు కనీసం మద్దతు ధర కూడా ఇవ్వడం లేదు,రైతులకు కనీసం బోనసు డబ్బులు ఇవ్వడం లేదు, ఇప్పటివరకు యూరియా కూడా సరిగా ఇవ్వలేదు,ఎన్ని మెట్రిక్ టన్నులు తెపించినహో వే బిల్లు చూపించాలి, విద్యార్థులకు విషపు ఆహారం పెడుతున్నారు, ఏ వర్గానికి చెందిన ప్రజలు కాంగ్రెస్ పాలన లో సంతోషంగా లేరు, పరిపాలన చేయడం వదిలేసి తొడలు కొట్టడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏంటి అన్ని భూక్య జంపన్న మండిపడ్డారు. క్షమాపణ చెప్పకుంటే మీ ఇల్లునీ కూడా ముటడిస్తాము అన్ని హెచ్చరిస్తున్న భూక్య జంపన్న గారు. మీ ప్రభుత్వంలో దళితులకు అన్యాయం చేశారు అదే మా బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారు దళిత బంధు తెచ్చిండు, మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు ఏమి చేశారు, ఎక్కడ చూసి వివక్షత ఉంది అన్ని భూక్య జంపన్న అన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వెంటనే అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి క్షమాపణ చెప్పాలని లేనియాడాల నిరసన ఉద్రిక్తం చేస్తామని భూక్య జంపన్న అన్నారు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరని ఈ పార్ములా కేసులో ఇర్కించాలి అన్ని ఆధారాలు లేని ఆరోపణలు చేయడం ఏంటి, మీరు ఇచ్చిన హామీల పై ప్రజల తరుపున పోరాడుతుంటే ప్రజల దృష్టి మళ్ళించడానికి తప్ప మరి వేరే ఏమి లేదని భూక్య జంపన్న గారు అన్నారు. కేటీఆర్ ని ఆధారాలు లేని ఆరోపణలతో, కేసులో ఎర్కించాలని చుస్తే మాత్రం రాష్ట్ర మొత్తం ఆందోళన చేస్తాము అన్ని అన్నారు.

# మతోన్మాదుల ఆరాచాకాల పై పోరాడేది కమ్యూనిస్టులే

**- మేడిపల్లి మండలం వరంగల్ హైవే పైకి చేరుకున్న సిపిఐ బస్సుజాత**

**- ఘన స్వాగతం పలికిన నేతలు విఎస్. బోస్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 21 తెలంగాణ పత్రిక

మేడిపల్లి మండలం వరంగల్ ప్రధాన రహదారిపై సిపిఐ పార్టీ బస్ జాతాకి మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల సమితి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమానికి మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్ బోస్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొనడం జరిగినది. దేశంలో రానున్న రోజులలో మతోన్మాదుల మెడలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఉమా మహేష్ అన్నారు.డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరగనున్న సీపీఐ శతవసంతాల ముగింపు బహిరంగ సభ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బాసర నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు జాతా మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలానికి ప్రవేశించింది. బోడుప్పల్ నుండి పిర్జాదిగూడ వరంగల్ హైవే వరకు సీపీఐ మేడిపల్లి మండల నాయకత్వం భారీ ఎత్తున జాతా బృందానికి స్వాగతం పలికి, అనంతరం వరంగల్ హైవే పై ప్రసంగించారు జాతాకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, వలి ఉల్లా ఖాద్రి, ఉప్పలయ్య,నరేంద్ర ప్రసాద్ లకు పార్టీ నాయకులు పూలమాలలు ఎర్రని కండువాలు వేసి



స్వాగతం పలకడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ మాట్లాడుతూ ఇటీవల దేశంలో అనేక రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించడంలో చతికిల పడిందని అన్నారు మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టులు పురోగ మిస్తున్నారని అన్నారు భారత దేశంలో మావోయి స్టులు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం అన్న తమ పంథాను వీడి ప్రజాస్వామ్య ఉద్యమాలలో కమ్యూనిస్టులతో కలిసి రావాలని అన్నారు దేశంలో చీలిపోయిన కమ్యూనిస్టులు సైతం ఏకం కావాలని పిలుపునిచ్చారు దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు పెరిగి పోతున్నాయని రూపాయి పతనంతో మరింత ఆర్థిక మాంద్యం ఏర్పడిందని అన్నారు ఈ క్రమంలో ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని దేశంలో మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా నిలిచారని అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ అనేక సంఘాలను నిర్మాణం చేసిందని విద్యార్థి యువజన మహిళా కార్మిక కర్షక మేధావి వర్గాలతో వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ప్రజా సంఘాలకు దిశానిర్దేశం చేసిందన్నారు. మావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తున్నది. బూటకపు ఎన్కౌంటర్ లు, బిజెపికి చేస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా ప్రజా స్వామిక వాదులు,రోడ్ల మీదికి రావాలని అన్నారు అశేష త్యాగాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ మరింత త్యాగాలకు సిద్ధపడుతూ భవిష్యత్తులో బిజెపి చేస్తున్న దుర్మార్గ రాజకీయాలను తిప్పి కొట్టడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది అదే విధంగా జాతాకు నాయకత్వం వహిస్తున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ 100 వసంతాల సీపీఐ అశేష త్యాగాలు చేసిందని, అధికార కాంక్ష ఉదేశ్యంతో కాకుండా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాతో ప్రజల మన్ననలు పొందిన ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ అని అన్నారు. కానీ నేడు స్వార్థ ప్రయోజనాల కోసమే రాజాకీయాలు చేస్తున్నారని ప్రజలు గమనించాలని అందుకే ప్రజల కోసం నిరంతరం ఉద్యమించే సీపీఐను ఆదరిం చాలని వారు అన్నారు. అదేవిధంగా విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల పాలకుల నిర్లక్ష్య పూరిత విధానాలు మారాలని చదువు పూర్తి చేసిన వెంటనే ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వున్నదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి సాయిలు గౌడ్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ధర్మేంద్ర సత్య ప్రసాద్ సిహెచ్ దశరథ్ సీపీఐ మేడిపల్లి నాయకులు సిహెచ్ మాధవి దండు రమేష్ కే ప్రమీల కే మహాలక్ష్మి భూతం అయిలయ్య ఎండి అన్వర్ ఆండాలు ఇస్తారి సోమరాజు రమాతార నర్సమ్మ భారతి లక్ష్మమ్మ మన్నెమ్మ పాటు సుమారు100 మంది పాల్గొన్నారు.

# కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూత సాయం

నవంబర్ 21 తెలంగాణ పత్రిక

ములుగు జిల్లా వాజేడు మండలంలోని కడేకల్ గ్రామంలో కాఫేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామ ప్రాంతంలో వరద బాధితులకు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ నిత్యవసర సరుకులు పంపిణీ 139 కుటుంబాలకు 10కేజీ బియ్యం.కేజీ పంచాదార నూనె కేజీ దుప్పట్లు పప్పు చింతపండు మసాలా పసుపు శనగలు కారం బరకం 3000 రూపాయల విలువ చేసే సామాగ్రిలు ఇవ్వడం జరిగింది కుటుంబాలకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పేరూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష ప్రసాద్ డాన్ బోస్కో రీజనల్ కోఆర్డినేటర్ ప్రణయ్ కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ లూర్ధు రాజు హాజరు అయినారు. కాఫేడ్ చేసే సేవలను పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న కాఫేడ్ స్వచ్ఛంద సంస్థను





ఇక ఎన్నో సేవలు అందించాలని కోరడం జరిగింది ఈ సమావేశాన్ని మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో ప్రజలు వరద సమయం లోఅనేక ఇబ్బందులు పడుతున్నారు. కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్ధు రాజు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని గ్రామంలోనీ ఆచారం సాంప్రదాయం మరించి పోతున్నారు మన ఆచారాలను కాపాడుకోవాలని తెలియజేసినారు ప్రారంభించినారు ఏజెన్సీ ఏరియా లో ప్రాంతంలో ఉపయోగపడే వివిధ పథకాలు అభివృద్ధి పనులను చేయడం జరుగుతుంది అని కొనియాడినారు అలాగే బడి మానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా చెయ్యాలని గ్రామస్తు లకు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వెంకటా పురం మండల కోఆర్డినేటర్ గొంది కామేష్ గొంది హనుమంత్. వెంకటాపురం వాజేడు మండల యానిమేటర్స్ ప్రశాంత్ నరేష్ భాస్కర్ ఇందిరా సుజల పద్మ భాస్కర్ రమాదేవి, స్వరూప , ప్రసాద్ కడేకల్ గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

# మొక్కజొన్న రైతులు సంబంధిత కంపెనీ ఆర్గనైజర్లతో అగ్రిమెంట్ చేయించుకోండి.

**- జిల్లా వ్యవసాయ అధికారి వి.సురేష్ కుమార్.**

వెంకటాపురం (తెలంగాణ పత్రిక,) నవంబర్ 22



మొక్కజొన్న విత్తనోత్పత్తి గురించి సంబంధిత కంపెనీ ప్రతినిధులు, ఆర్గనైజర్లతో ములుగు జిల్లా.వెంకటాపురం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి .వి.సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్గనైజర్లు తప్పనిసరిగా రైతులతో అగ్రిమెంట్లు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్నకి సంబంధించిన ఎరువులు పురుగుమందులు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ కి అమ్మ రాదని సూచించారు. అగ్రిమెంట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు జె. అవినాష్ వర్మ మాట్లాడుతూ ఆర్గనైజర్లు సంబంధిత పంట పొలాల జిపిఎస్ చేసే సమయంలో రైతుల వద్ద నుండి అంగీకారం, సంతకం తీసుకోవాలని సూచించారు. ఆర్గనైజర్ల నుండి కొనుగోలు చేసి ఎరువులు పురుగు మందులకు బిల్లులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న విత్తనోత్పత్తికి సంబంధించి కంపెనీవారీగా ఏ ఊరిలో ఎంతమంది రైతులు ఎన్ని ఎకరాల్లో విత్తన ఉత్పత్తి చేస్తున్నారు సంబంధిత వివరాలు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్గనైజర్లు నరసింహమూర్తి, ప్రసాద్ ,నాగరాజు రాంబాబు మరియు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

- జెండా ఆవిష్కరణ చేసిన గార ఆనంద్

మంగపేట,నవంబర్21(తెలంగాణ పత్రిక)

మండలంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం వేడుకలు బొర్రాయి సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ మత్స్యకార రాష్ట్ర ఉపాధ్యక్షులు గార ఆనంద్ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం అయన మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా చేపలను పట్టుకొని అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న ఓడా బలిజ బెస్త ముదిరాజ్ మరి కొన్ని కులాల కుటుంబాలు ఈరోజు వీధినా పడ్డాయి తెలంగాణ ప్రభుత్వం తరతరాలుగా చేపల వృత్తినె నమ్ముకొని బ్రతికే మాకు చెరువుల మీద చేపలు పెట్టుకునే హక్కులను కాలరాస్తున్నారు చెరువుల ను నమ్ముకొని బ్రతుకుతున్న ఓడా బలిజ బెస్త ముదిరాజ్ కులస్తులను కాదని ఒక కులానికి చేపలు పట్టారాని వారికి ప్రభుత్వం చేపలు పట్టడం నేర్పి వాళ్ళ వృత్తి కానె కాదు మాకు దక్కవలసిన హక్కులను వారికీ అప్పాజెప్పడం మరి అన్యాయం ఇది ఎక్కడి న్యాయం



మేము ఈ గడ్డపైన పుట్టాము ఇక్కడే బ్రతుకుత ఉన్నాము చెరువుల పైన చేపలు పట్టుకునే హక్కులను మమ్ముల్ని కాదని వారికీ హక్కుల్ని కల్పించడం ప్రభుత్వం సొసైటీలు ఇవ్వడం సబ్సిడీలు ఇవ్వడం విడ్డురం ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని మాకు దక్కవలసిన పొందవలసిన హక్కులను వేరే కులం వాళ్ళు కాలరాస్తుంటే చుస్తూ ఊరుకొం మా భూములు మా చెరువులు మా చేపలు పట్టుకునే మాకు హక్కులు మాకు దక్కెవరకు పోరాటం ఆగదు శుక్రవారం మండల కేంద్రంలో మొట్ట మొదటి సారి ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్బంగా జెండా ఆవిష్కరణ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను మా మత్స్యకారుల ఉద్యమానికి బీసీ సంఘాలు మద్దతు తెలపడం మాకు చాలా సంతోషం మా మత్స్యకార ఉద్యమాన్ని ఇంకా బలోపేతం చేస్తూ చెరువుల మీద ఓడ బలిజ బెస్త ముదిరాజ్ బిడ్డలకు హక్కులను పొందే వరకు పోరాటం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం అధ్యక్షులు కోడెల నరేష్ కార్యదర్శి ఎగ్గడి అర్జున్ తాళ్లూరి మధుకర్ మహేష్ నూతి వెంకటేశ్వర్లు బెస్త (గంగ పుత్ర) సంఘం జిల్లా అధ్యక్షులు మాటూరి ఏడుకొండలు ఓడ బలిజ మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు తిరుపతి కళల రాంబాబు అన్నారపు శివయ్య బీసీ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాజుల ఈశ్వరయ్య పబ్బోజు సత్యనారాయణచారి పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మాలల రణభేరి బహిరంగ సభ విజయవంతం చేయాలి

హుస్నాబాద్ నవంబర్, తెలంగాణ పత్రిక 22

హలో మాల చలో హైదరాబాద్ సరూర్నగర్ వేదికగా తేదీ 23 /11/2025 ఆదివారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు బహిరంగ సభ ప్రారంభమవుతుంది. దీనికి గాను హుస్నాబాద్ బాలమహ నాడు ఆధ్వర్యంలో ఈరోజు పోస్టర్ ఆవిష్కరణ అంబేద్కర్ చౌరస్తాలో చేసినాము. ప్రతి ఒక్క మాల బాంధవులందరూ బయలుదేరి పెట్టి సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం. ఈ సందర్భంగా మాట్లాడుతూ KK సుప్రీం కోర్ట్ సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన ఎంపరికల్ డేటా లేకుండా కులాల వారీగా చేసిన ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, రోస్టర్ పాయింట్ల కేటాయింపును



పునః సమీక్షించి జీవో 99 ను సవరించి మాలలతో పాటు గ్రూప్ 3 లోఉన్న మరో 25 కులాలకు న్యాయం చేయాలని, చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా కనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని వెంటనే పెంచాలని, పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్స్ను వెంటనే విడుదల చేయాలని, మాల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులను కేటాయించాలని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత విడుదల చేసి నిధులను ఖర్చు చేయనీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ బోజు రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు యాస శ్రీనివాస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు నోముల బాలయ్య హుస్నాబాద్ నియోజకవర్గ లీగల్ సెల్ అడ్వైజర్ చావుల రాజమౌళి , సావుల శ్రీనివాస్ , జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరే శరత్ , లీగల్ సెల్ రిపోర్టర్ బోడుమల్ల సంపత్ బత్తుల రాజయ్య వెన్న రాజయ్య, మాశం కొమురయ్య, గిరిమల్ల ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

- పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

లక్షెట్టిపేట, నవంబర్ 21, తెలంగాణ పత్రిక:

తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వెంకటేశ్వర కాటన్ మిల్లు లో సి సి ఐ ద్వారా చేపట్టిన పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్,అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎకరానికి 14 నుండి 16 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వ నిబంధనలలో పేర్కొన్న 7 క్వింటాళ్ల అంశాన్ని సడలించి రైతులు ముందుగా నమోదు చేసుకున్న ప్రకారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సి.ఎం.డి. తో మాట్లాడి ఎల్ 1, ఎల్2, ఎల్3 అంశాలకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కేటాయించిన 10 కొనుగోలు కేంద్రాలలో 6 కేంద్రాలు ప్రారంభించబడి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతిరోజు 4 నుండి 5 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతు





ందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా అవాస్తవ ప్రచారాన్ని మానుకొని రైతు సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా 7 క్వింటాళ్ల అంశాన్ని పరిశీలించి రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చెన్నూర్, లక్షెట్టిపేట, బెల్లంపల్లి ప్రాంతాలలో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, జైపూర్ ప్రాంతంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతులకు లబ్ధి చేకూరేలా పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని, కౌలు రైతులు తమ పట్టాదారుల సమన్వయంతో వ్యవసాయ విస్తరణా ధికారుల వద్ద వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ధృవపత్రాలు జారీ చేసే సమయంలో అధికారులు జాగ్రత్త వహించాలని, వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే టి ఆర్ జారీచేసి పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఎంపీ అనుచరుడు దమ్మ సునీల్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. అంతకుముందు హన్మంతు పల్లి, చందారం కు బస్ సౌకర్యం కల్పించడం లేదని వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకుడు మల్లేష్ కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూల కిషన్ గౌడ్,మల్లేష్, దొంత నర్సయ్య,మినుముల శాంతి కుమార్, నారాయణ, కొనుగోలు కేంద్రం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వెట్ పై నుంచి కిందపడి వ్యక్తి మృతి



తెలంగాణ పత్రిక చారకొండ:

కల్వర్టు పై కూర్చోని అదుపు తప్పి కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ పి. వీరబాబు తెలిపిన కథనం ప్రకారం నల్గొండ జిల్లా డిండి మండలం బొల్లనపల్లి గ్రామానికి చెందిన పేట వీరబాబు (60) 28 ఏళ్ల క్రితం బ్రతుకు చెరువు కోసం కుటుంబసభ్యులతో కలిసి హైదరాబాద్ లోని మన్నెగుడలో నివాసం ఉంటున్నాడు. ఈనెల 18న బొల్లనపల్లికి వెళ్లి వస్తానని భార్య మల్లమ్మకు చెప్పాడు. రెండు రోజుల పాటు బొల్లనపల్లిలోని ఇంటి వద్దనే ఉన్నాడు. గురువారం మండలంలోని సిరసనగండ్లలో తన అక్క ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్యలో శాంతిగుడెం గ్రామంలోని రోడ్డు పక్కన ఉన్న కల్వెట్ పై కూర్చోని అదుపు తప్పి కిందపడి మృతి చెందాడు. ఉదయం గమనించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ పి. వీరబాబు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, వివరాలు తెలుసుకుని అతని కుటుంబ సభ్యులకు సమచారం ఇచ్చారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి. వీరబాబు తెలిపారు.

# హాస్టల్ విద్యార్థులకు "గిఫ్ట్ ఎ స్మైల్"

- కేటీఆర్ ఆదేశాలతో దుప్పట్ల పంపిణీ



సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 21, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలో చలి తీవ్రత పెరగడంతో ప్రభుత్వ హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాజీమంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆదేశాలతో గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా శుక్రవారం దుప్పట్లను పంపిణీ చేశారు. చలి తీవ్రతతో ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యుడు కేటిఆర్ రామారావు గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా దుప్పట్ల పంపిణీ చేపట్టారు.సుందరయ్య నగర్ షెడ్యూల్ కులాల వసతి గృహంలో విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్, 22వ వార్డు కౌన్సిలర్ కల్లూరి మధు, టీఆర్ఎస్ కార్మిక విభాగ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, నాయకులు బత్తుల రమేష్, అరికెల వినయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్ లో చదివే విద్యార్థులకు కేటీఆర్ బ్లాంకెట్ల వితరణ

- నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు చేతుల మీదుగా అందజేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 21

బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ప్రభుత్వ హాస్టల్ ఉండి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున మండల కేంద్రంలో గల ప్రభుత్వ హాస్టల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు బ్లాంకెట్‌లు అందించాలనే ఆలోచన తో శుక్రవారం రోజున నాప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు బ్లాంకెట్లు అందుకున్న విద్యార్థులు కేటీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు మాజీ ఎంపీటీసీలు ఎగదండి స్వామి గోగు లింగం యాదవ్ నాయకులు లింగన్న గారి దయాకర్ రావు సింగారపు నాగరాజు గౌడ్ రెడ్డిమల్ల రాజనర్సు చెవుల మల్లేశం కొలనూరి వేణు గ్యార దేవరాజు పిట్ల బాబు నాగరపు దేవేందర్ పాపగారి శ్రీనివాస్ గౌడ్ రత్నాకర్ దండవేని మీను కొత్తపల్లి శ్రీనివాస్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించిన ట్రాక్టర్స్ యజమానులు





వేములవాడ, నవంబర్,21, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన శ్రీ రాజరాజేశ్వర ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మహాలింగేశ్వర గార్డెన్స్ లో ఘనంగా సన్మానించారు.. అనంతరం వేములవాడ పట్టణానికి చెందిన బిజెపి నాయకులు వేములవాడ ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు సరిపెల్లి కార్తీక్, లిక్కిడి జితేందర్ ఆధ్వర్యంలో వారి మిత్రబృందం 50 మంది ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాగ వారికి విప్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..

## జిల్లా సైన్స్ ఫెయిర్‌లో మొదటి బహుమతులు సాధించిన ప్రతిభ స్కూల్ విద్యార్థులు



జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 21(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణంలోని ప్రతిభ మోడల్ హైస్కూల్‌కు విద్యార్థులు రెండు విభాగాల్లో జిల్లాస్థాయిలో మొదటి బహుమతులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ తెలిపారు. నారాయణఖేడ్ లో ఈనెల 18వ తేదీ నుండి 20 తేది వరకు మూడు రోజుల పాటు జరిగిన జిల్లా సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ మాడల్ హై స్కూల్ కు చెందిన 9వ తరగతి విద్యార్థినిలు నీదా పర్వీన్ సోఫియా మహేక్ లు వ్యర్థాల నుండి విద్యుత్ తయారీ విభాగంలో మొదటి బహుమతి గ్రీన్ ఎనర్జీ విభాగంలలో జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించారు ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రకళ విద్యార్థినులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను తల్లిదండ్రులను శాలువా పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ చంద్రకళ కీర్తి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శ కత్వంలో తమ ప్రతిభ, కృషి, పట్టుదలతో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించ తమ పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారని కొనియాడారు. విద్యార్థులలో దాగి ఉన్న తమ ప్రతిభను నిరూపించేందుకు ఇలాంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గైడ్ ఉపాధ్యాయులు ఇందిరా రాణి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్ద కంజర్లలో అన్యాక్రాంత భూముల పై సమగ్ర విచారణకు డిమాండ్

- భూములను ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని గ్రామస్తులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సిపిఎం ఏరియా కార్యదర్శి బి. నాగేశ్వరరావు



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 21 తెలంగాణ పత్రిక

ఇంద్రేశం మున్సిపాలిటీ పెద్ద కంజర్ల గ్రామంలో విస్తృతంగా జరుగుతున్న భూకబ్జాలను అరికట్టాలని, అన్యాయంగా ఆక్రమించిన భూములపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంద్రేశం మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, పెద్ద కంజర్ల గ్రామంలోని 120, 121, 125 సర్వే నెంబర్లలో దాదాపు 240 ఎకరాల భూములను 2022లో పరిశ్రమలు, ట్రక్‌టెర్మినల్స్ నిర్మాణం పేరుతో ప్రభుత్వం సేకరించిందని గుర్తుచేశారు. అప్పట్లో ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో గ్రామస్తులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పుడు ఆ హామీని తుంగలో తొక్కుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. గ్రామంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాయంగా ఆక్రమింప బడుతున్నా, జిల్లా రెవెన్యూ శాఖ చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అరబిందో తత్వ, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, ఫామ్ హౌస్ యాజమాన్యాలు చెరువు శిఖం భూములను ఆక్రమించి యాదేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారని విమర్శించారు. సర్వే నెంబరు 121లో లక్షల గజాల ప్రభుత్వ భూమి ఎలా రిజిస్ట్రేషన్ అవుతుందో రెవెన్యూ అధికారులు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదవాళ్లు ఒక గజం స్థలాన్ని ఆక్రమించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని, అయితే 20%-%30 ఎకరాలు అక్రమంగా ఆక్రమించి రిజిస్ట్రేషన్ చేస్తున్న రియల్ ఎస్టేట్ వర్గాలపై అధికార యంత్రాంగం ఎందుకు నిష్క్రియగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు కూడా చేతులు కలిపి పెద్ద కంజర్లలో భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామంలో కుటుంబాలు పెరిగిపోయాయని, ఇళ్ల స్థలాలపై డిమాండ్ మరింత పెరిగిందని పేర్కొన్నారు. అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. పెద్ద కంజర్ల భూభాగోతంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. నిర్ణీత సమయంలో స్పందించకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని జిల్లా అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు. ధర్నాలో మాజీ ఎంపీటీసీ జంగయ్య, ముత్యాలు, నాగభూషణం, గ్రామ మహిళలు సహా పలువురు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో ఉప్పల్ నియోజకవర్గం

- రూ.9.20 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణాలకు నిధులు మంజూరు
- సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం
- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 21 తెలంగాణ పత్రిక





ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం రంగాలలో దూసుకుపోతుందన్నారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం కాప్రా డివిజన్‌లో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణానికి రూ.9.20 కోట్ల నిధులను మంజూరు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి కాప్రా తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం చేపట్టిన పాలాభిషేకం కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు మాట ఇచ్చారంటే మడిమ తిప్పని మహానేత మన సీఎం రేవంత్‌రెడ్డి అని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు కాప్రాకు రేవంత్ రెడ్డి వచ్చిన సమయంలో కాప్రా సర్కిల్‌లో స్పోర్ట్స్ స్టేడియాలను నిర్మిస్తామని మాట ఇచ్చారన్నారు ఆ మాట ప్రకారం కాప్రా డివిజన్‌లోని వల్వార్ నగర్‌లో రూ.3.20 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియం, గెలీలియో నగర్‌లో రూ.6 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణానికి నిధులను మంజూరు చేయించిన మహానేత మన సీఎం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాప్రా చర్లపల్లి కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి బొంతు శ్రీదేవీ మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి సీత రామ్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రాజేందర్ కొత్త అంజి రెడ్డి రాఘవ రెడ్డి పత్తి కుమార్ కాప్రా డివిజన్ అధ్యక్షులు కోబరి నాగశేషుఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ ఏఎంసి డైరెక్టర్ పూర్ణ యాదవ్ గడ్డం యాదగిరి పెద్ది శ్రీను తోటకూర శ్రీకాంత్ ఎక్బుల్ పుట్ట బాబురావు మల్లారెడ్డి రాకేష్ యాదవ్ నాగరాజు యాదవ్ సాయి యాదవ్ శ్రీహరి ముర్తజా ప్రదీప్ సంతోష్ సతీష్ యాదవ్ రిజ్వాన్, షాబుద్దిన్ రిజ్వాన్ ఖాన్ ప్రశాంత్ గౌడ్ సురేందర్ రెడ్డి జగదీష్అశోక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార రిజర్వేషన్లు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం
- పాల్గొన్న ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు దండవేణి శ్రీధర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 21:



ప్రభుత్వం మత్స్యకారుల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జన్నారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దండవేణి శ్రీధర్ పిలుపునిచ్చారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జన్నారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దండవేణి శ్రీధర్ మాట్లాడుతూ మత్స్యకార వృత్తి పై ఆధారపడిన కార్మికులు ఆధునిక పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు. కుల వృత్తిని గౌరవిస్తూనే, విద్యా, ఉద్యోగ రంగాల్లోనూ రాణించడానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. మత్స్యకారుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం గౌరవాధ్యక్షుడు దండవేణి చంద్రమౌళి, మండల సలహాదారు ఐల వేణి నరసయ్య, ముఖ్య నాయకులు ముదేళ్ల అరుణ్, గుర్రపు లక్ష్మణ్, సింగసాని రమేష్, దండవేరి నారాయణ, అట్టెం రవి, గణేష్, రవి తదితర ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు చికిత్స

- అందించిన ఎమ్మెల్యే మురళి నాయక్ ఔదార్యం
- వెంగంపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం
- మట్టేవాడ గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన
- మచర్ల గ్రామంలో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, శుక్రవారం రోజున గూడూరు మండల కేంద్రం పరిధిలోని వెంగంపేట కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం వెళుతుండగా, గూడూరు నుండి నర్సంపేట ప్రధాన రహదారి పై బైక్ పై వెళుతున్న నంతేబాధ్ హుస్సేన్ ను అదే దారిలో వెళుతున్న బోలేర వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో రోడ్డు పై పడి ఉన్న హుస్సేన్ ను, ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ తన వాహనాన్ని ఆపి, గాయపడ్డ క్షతగాత్రునికి చికిత్స అందించారు. ఎమ్మెల్యే అనంతరం తీవ్ర గాయాలపాలైన వ్యక్తిని తన ఎస్కార్ట్ వాహనం లో ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం వెంగంపేటలోని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గూడూరు మండల కేంద్రం పరిధిలోని మచ్చర్ల గ్రామంలో మండలానికి సంబంధించిన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. తదానంతరం మట్టేవాడలో 33 /11 కెవి విద్యుత్ కరెంటు సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. పట్టేవాడ గ్రామం పరిధిలో 33 బై 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటవడం ఒక చారిత్రక సంఘటన. ఈ సబ్ స్టేషన్ ప్రారంభం కావడంతో గూడూరు మండల పరిషత్ గ్రామాలకు స్థిరమైన నిరంతరాయ విద్యుత్తు సరఫరా లభిస్తుంది. గృహ ఉపయోగం వ్యవసాయం చిన్నపాటి పరిశ్రమలు దీనివలన లావబడతాయని, విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది శాశ్వత పరిష్కారం కానుందని, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా, మండల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, యూత్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

వేములవాడ, నవంబర్ ,21, తెలంగాణ పత్రిక.



శుక్రవారం రోజున జెడ్పిహెచ్ఎస్ తిప్పాపూర్‌లో వేములవాడ రూరల్ మరియు వేములవాడ అర్బన్ మండలాలు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ క్యూస్షన్ పేపర్స్ ను గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ బన్నాజీ మరియు హన్మాజీపేట హై స్కూల్ హెచ్ఎం శ్రీకాంత్ రావు మరియు తిప్పాపూర్ హై స్కూల్ హెచ్ఎం రాజారత్నం ఆవిష్కరించారు అనంతరం ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా హై స్కూల్ హెడ్మాస్టర్ రాజారత్నం అధ్యక్షత వహించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయిలో పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో దాదాపు 6 లక్షల మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో దాదాపు 140 స్కూళ్లలో 5000 దాదాపు మంది స్టూడెంట్స్ పాల్గొన్నారు ముఖ్యంగా విద్యార్థులలో పాఠశాల స్థాయి నుంచి తాత్విక ఆలోచనలు సృజనాత్మకతను శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందించడానికి ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగ పడుతుంది విద్యార్థులను ప్రశ్నించేతత్వాన్ని పెంపొందింపచేస్తుంది చెకుముకి అనగా ఆదిమానవుడు నిప్పు కనుక్కునే సందర్భంలో రెండు రాళ్ళను రాపిడికి కురిచేసినప్పుడు చెకుముకి శబ్దంతో నిప్పు కనుగొనడం జరిగింది కాబట్టి చెకుముకి టాలెంట్ టెస్ట్ అనే పేరు పెట్టడం జరిగింది ముఖ్యంగా పాఠశాల స్థాయి నవంబర్ 7నాడు సివి రామన్ జయంతి పురస్కరించుకొని పాఠశాల స్థాయి చెక్క ముక్క టాలెంట్ టెస్ట్ ను ప్రారంభించడం జరిగిందని మండల స్థాయి నవంబర్ 21సివి రామన్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాలు చేయడం జరిగిందని, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని మూఢనమ్మకాలు విడనాడాలని తెలియజేశారు. హెడ్మాస్టర్ రాజారత్నం మాట్లాడుతూ సైన్స్ వల్ల మానవాళికి ఉపయోగపడే అనేక ఆవిష్కరణలు జరుగు తున్నాయి విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో. వేములవాడ అర్బన్ మండలం విజేతలు.గవర్నమెంట్ తెలుగు మీడియం విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ వేములవాడ విద్యార్థులు. గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో గౌట్ హైస్కూల్ వేములవాడ. రెసిడెన్షియల్ విభాగంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ వేములవాడ విద్యార్థులు ప్రథమ స్థానము పొందారు.వేములవాడ రూరల్ విభాగంలో గెలుపొందిన విజేతలు.గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జెడ్పిహెచ్ఎస్ హనుమాన్ పేట విద్యార్థులు .రెసిడెన్షియల్ విభాగంలో కేజీబీవీ మర్రిపల్లి విద్యార్థులు ప్రథమ స్థానం పొందారు వీరు జిల్లా స్థాయిలో నవంబర్ 28న జరగబోయే జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు సంపత్ రమేష్, చెకుముకి టాలెంట్ టెస్ట్ కన్వీనర్స్ బొజ్జ కృష్ణ, భాస్కర్ , మెడపట్ల కిషన్ మరియు టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య, మెమొంటోల దాత మానవాడ శంకర్, రవీందర్ ,భానుతేజ, మాధవిలత, సంజీవరెడ్డి, శరత్ సాయి తదితరులు పాల్గొన్నారు.